28-5Pg1exHMNWJQEBPRCK.qxd:28-5Pg1exHMNWJQEBPRCK.qxd 1/1/02 6:21 AM Page 1


ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విశాఖపట్నం fb.com/vaartha

Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

28-5-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 118 పేజీలు: 12 వెల: 6.50


1న ఇండియా కూటమి ప్రత్యేక సమావేశం

బెయిలు మరో వారం పొడిగించాలన్న కేజ్రీవాల్

5లో

# కౌంటింగ్‌కు భారీ ఏర్పాట్లు

## ఇసి నిబంధనల మేరకే లెక్కింపు

## సాధారణ ఓట్లు, పోస్టల్ బ్యాలట్లు లెక్కింపుపై పార్టీల ఏజెంట్లకు అవగాహన

**- సిఇఒ ఎంకె మీనా**



**విజయవాడ,మే27,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్నికల కమిషన్ నిబంధనలకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తుందని ఎపి సిఇఒ ముఖేష్‌కుమార్ మీనా స్పష్టం చేసారు.ఈ విషయంలో ఎటువంటి అపోహలకు ఆస్కారం లేదన్నారు.సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ సంబంధించి సాధారణ ఓట్లు లెక్కింపు విషయంలో ఆయా రాజకీయ పార్టీల లెక్కింపు ప్రతినిధులకు అవగాహన కల్పిస్తామన్నారు.పోస్టల్ బ్యాలెట్లు విషయంలో ఎవ్వరు ఎటువంటి అనుమానానికి తావు ఇవ్వాల్సిన అవసరంలేదన్నారు.బ్యాలెట్ పత్రం ధృవీకరణకు సంబంధించి అటెస్టింగ్ ఆఫీసర్ సంతకం, పేరు, హోదా ఉంటే దానిని ఆమోదించాలని కౌంటింగ్ అధికారులకు ఆదేశాలు ఇచ్చామన్నారు.ఈ విషయంలో కౌంటింగ్ అధికారులకు,ఆయా రాజకీయపార్టీ లెక్కింపు ప్రతినిధులకు అవగాహన కల్పిస్తామన్నారు.

డిక్లరేషన్ ఫారంపై అటెస్టింగ్ అధికారి స్టాంప్(సీల్) లేదన్న ఏకైక కారణంతో పోస్టల్ బ్యాలెట్లును తిరస్కరించేది లేదని స్పష్టం చేసారు..సోమవారం కేంద్ర ఎన్నికల కమిషనర్ రాజీవ్‌కుమార్ దేశంలోని అన్ని రాష్ట్రాల,కేంద్రపాలిత ప్రాంతాల సిఇఒలతో వర్చువల్‌గా మాట్లాడారు.కొన్ని గైడ్ లైన్ ఇచ్చారు. అనంతరం పోస్టల్ బ్యాలెట్ విషయంలో అనుసరించాల్సిన నిబంధనలను స్పష్టం చేస్తూ అన్ని జిల్లాల కలెక్టర్లు,ఎన్నికల అధికారులకు సిఇఒ ముఖేష్‌కుమార్‌మీనా తన కార్యాలయం నుంచి వర్చువల్ సమావేశం ద్వారా కేంద్రం ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను వివరించారు.

ఈ పోస్టల్ బ్యాలెట్,సాధారణ ఓట్ల లెక్కింపు విషయంలో మీనా వారికి పలు అంశాలను వివరించారు.పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్ల వద్ద ఎన్నికల సంఘం ఏర్పాటు చేసిన అటెస్టింగ్ అధికారులు కొంత మంది సీల్ వేయకుండా కేవలం సంతకాలు మాత్రమే చేసారన్నారు.ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకుని తమ ఓట్లును తిరస్కరించకుండా ఆమోదించేలా చర్యలు తీసుకోవాలంటూ ఎన్నికల సంఘానికి పలు విజ్ఞాపనలు వచ్చాయన్నారు. అంతేకాకుండా ఆయా మాధ్యమాల్లో పోస్టల్ బ్యాలెట్లు చెల్లుదలపై >>2



# పిన్నెల్లి ముందస్తు బెయిలుపై హైకోర్టు తీర్పు రిజర్వు

**విజయవాడ,మే27,ప్రభాతవార్తప్రతినిధి:** మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్‌పై ఎపి హైకోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. ఇవిఎం ధ్వంసం కేసులో తనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలని కోరుతూ పిన్నెల్లి ఉన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేసారు.ఇప్పటికే ఆయనను వచ్చే నెల 6వ తేది వరకు అరెస్ట్ చేయవద్దని హైకోర్టు ఇసిని ఆదేశించింది. పిన్నెల్లిపై కేసులో ఆయనపై ఆపాదించిన నేర సెక్షన్లును అనుసరించి నోటీసులు

## ఇవిఎం ధ్వంసం కేసు

ఇవ్వాలనే దిశలో న్యాయస్థానం వ్యాఖ్యానించింది. ఈ క్రమంలో పిన్నెల్లి ఇవిఎం ధ్వంసం నేపథ్యంలో తనపై ఉన్న మూడు కేసుల్లో హత్యాయత్నం అభియోగాలున్న కేసుపరిధిలో యాంటిసి పేటరీ బెయిల్‌ను కోరుతూ హైకోర్టును ఆశ్రయించారు. సార్వత్రిక ఎన్నికల పోలింగ్ రోజున పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం >>2

# లోన్‌యాప్ వేధింపులు: ఇంజినీరింగ్ విద్యార్థి బలి

**విజయవాడ,మే27,ప్రభాతవార్తప్రతినిధి:** లోన్‌యాప్ నిర్వాహకుల శృతి మించిన వేధింపులు భరించలేక విజయవాడకు చెందిన మురికింటి వంశీ(22) ఆత్మహత్య చేసుకుని మరణించాడు మురికింటి వంశీ బిటెక్ ఆఖరి సంవత్సరం చదువుతున్నాడు,ఇంట్లో తెలియకుండా లోన్ యాప్‌లో రూ.10వేలు రుణం తీసుకున్నాడు, అనుకున్నట్లే వాయిదా విధానంలో వాటిని చెల్లిస్తున్నాడు,అయితే వంశీ రూ.లక్ష కట్టాలంటూ యాప్ నిర్వాహకులు వేధించారు.ఈ విషయాన్ని ఇంట్లో చెబితే తల్లిదండ్రులు ఆగ్రహిస్తారని భయపడ్డారు. లోక్‌యాప్ వాళ్ల అతన్ని ఇదే సమయంలో అతని మిత్రులు, బంధువల దగ్గర అల్లరి చేస్తామని వార్నింగ్ ఇచ్చారు. దాంతో వంశీ ఈ నెల 25న ఇంటి నుంచి వెళ్లిపోయాడు.,తాను ఫలానా కారణంతో చనిపోతున్నట్లు సెల్‌లో కుటుంబ సభ్యులకు మేసెజ్ పెట్టాడు,దాంతో వారు కంగారు పడి అతని కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

ఈ సందర్భంలో కృష్ణానదికి ఎగువ గట్టున తాడేపల్లి వద్ద అతని మొబైల్, చెప్పులు, బైక్ కన్పించాయి. దాంతో నదిలో వెంటనే గాలింపు చర్యలు చేపట్టగా, నేడు అతని మృతదేహాన్ని గుర్తించారు. తాడేపల్లి పోలీసులు వంశీ శవాన్ని బయటకు తీసి,పోస్టుమార్టమ్‌కు పంపించారు.వంశీ తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. విద్యా >>2



# మాజీ మంత్రి యెర్నేని సీతాదేవి కన్నుమూత

**విజయవాడ,మే27,ప్రభాతవార్తప్రతినిధి:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎన్టీఆర్ కేబినెట్‌లో ప్రాథమిక విద్యా, పౌరగ్రంథాలయ శాఖ మాజీ మంత్రి, విజయ డెయిరీ సంచాలకురాలు >>2

# రక్తమోడిన రోడ్లు



ప్రమాదంలో నుజ్జునుజ్జయిన కారు

## రాష్ట్ర వ్యాప్తంగా 12 మంది దుర్మరణం

**ప్రభాతవార్త / న్యూస్ నెట్‌వర్క్**

రాష్ట్రంలో రహదారులు ప్రమాదాలతో రక్తసిక్తమయ్యాయి. ప్రధానంగా మూడు ప్రాంతాల్లో జరిగిన ప్రమాదాల్లో ఏకంగా 10 మంది మృతి చెందారు. కాకినాడలో జరిగిన ప్రమాదంలో జడ్జి మృతి చెందారు. తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం ఎం.కొంగరవారిపల్లిలో పూతలపట్టు - నాయుడుపేట రహదారిపై కారు అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. ఈ ఘటనలో నలుగురు అక్కడికక్కడే మృతి చెందగా మరో ఇద్దరికి తీవ్రగాయాలు అయ్యాయి. నెల్లూరు జిల్లా ఇందుకూరుపేట మండలం నరసాపురానికి చెందిన కుటుంబ సభ్యులతో పాటు కారు డ్రైవర్ కూడా మృతి చెందాడు. అదేవిధంగా కృష్ణాజిల్లా బాపులపాడు మండలంలో చెన్నయ్ - కోల్‌కత్తా జాతీయ రహదారి అతివేగంతో వచ్చిన కారు డివైడర్‌ను ఢీకొనడంతో కారులో ప్రయాణిస్తున్న నలుగురు అక్కడికక్కడే మృతి చెందారు. కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం రామవరం గ్రామంలో కారును ప్రైవేటు ట్రావెల్స్ >>2




28-5pg2exHMNWJQE.qxd:28-5pg2exHMNWJQE.qxd 1/1/02 6:22 AM Page 1





నెహ్రూ వర్ధంతి సందర్భంగా సోమవారం ఢిల్లీలోని శాంతివనంలో ఆయన సమాధివద్ద నివాళులర్పిస్తున్న మల్లికార్జున్ ఖర్గే, సోనియా గాంధీ

## తొలి ప్రధాని నెహ్రూకు ఖర్గే, సోనియా నివాళులు

**న్యూఢిల్లీ, మే 27:** భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ పార్లమెంటరీ చైర్‌పర్సన్ సోనియాగాంధీ నివాళులు అర్పించారు. సోమవారం ఉదయాన్నే ఢిల్లీలోని నెహ్రూ స్మారకమైన శాంతివన్‌కు వెళ్లి ఆయన సమాధిపై పుష్పగుచ్ఛాలు ఉంచి అంజలి ఘటించారు. ఖర్గే, సోనియాగాంధీ ఒకేసారి శాంతివన్‌కు వెళ్లి నివాళులు అర్పించారు. అదేవిధంగా మల్లికార్జున్‌ఖర్గే, పార్టీ కీలక నేత రాహుల్‌గాంధీ తమతమ అధికారిక ఎక్స్ ఖాతాల ద్వారా కూడా పండిట్ నెహ్రూకు నివాళులు తెలియజేశారు.

నెహ్రూ ప్రస్తావన లేకుండా ఆధునిక భారత దేశ చరిత్ర పూర్తికాదని అన్నారు. ఆధునిక భారత దేశ నిర్మాణానికి నెహ్రూ ఒక ఆర్కిటెక్ట్‌లా పనిచేశారని కొనియాడారు.




సోమవారం కర్ణాటకలోని బెళగావిలో జరిగిన కెఎల్ఇ అకాడెమీ స్నాతకోత్సవంలో పాల్గొన్న ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్

# కౌంటింగ్‌కు భారీ ఏర్పాట్లు

>> సత్యదూరమైన అంశాలు ప్రసారం చేస్తున్నారన్నారు. ఈ అంశాలన్ని పరిగణనలోకి తీసుకుంటున్నామన్నారు. ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకుని మీనా జూలై 19, 2023లో కేంద్ర ఎన్నికల సంఘం జారీ చేసిన ఆదేశాలను ఉటంకిస్తూ తాజా ఉత్తర్వులను జారీ చేసినట్లు తెలిపారు. డిక్లరేషన్ ఫారం మీద అటెస్టింగ్ ఆఫీసరు, సంతకం, పేరు, హోదా తప్పనిసరిగా ఉండాలన్నారు. ఇవి ఉండి స్టాంప్‌లేకపోయినా వాటిని పరిగణనలోకి తీసుకోవచ్చు. ఒక వేళ ధృవీకరణ అధికారి సంతకం మీద అనుమానం వస్తే ఫెసిలిటేషన్ సెంటర్ వద్ద రిటర్నింగ్ ఆఫీసర్లు ఏర్పాటు చేసిన అటెస్టింగ్ ఆఫీసర్లు వివరాలతో సరిపోల్చి నిర్ణయం తీసుకోవాలి, అదే విధంగా, పోస్టల్ బ్యాలెట్ పేపరు వెనుక రిటర్నింగ్ అధికారిగాని, ఫెసిలిటేషన్ సెంటర్ ఇచ్‌చార్జి సంతకం తప్పని సరి అన్నారు. బ్యాలెట్ పేపరు వెనుక సంతకం విషయంలో ఏమైనా సందేహాలొస్తే సీరియల్ నెంబరు ప్రకారం కౌంటర్ పాయింట్ పరిశీలించి అది నిజమైన బ్యాలెట్ అవునా? కాదా ! అని నిర్ధారించుకోవాలన్నారు. ఒక వేళ సందేహం ఉంటే తిరస్కరించాలన్నారు. ఓటరు కవర్-బి మీద సంతకం లేదన్న కారణంతో కుడా ఓటును తిరస్కరించకూడదన్నారు., డిక్లరేషన్ ఫాం-13 ఏ ప్రకారం ఓటరును గుర్తించవచ్చు అన్నారు. ఇవికాక, బ్యాలెట్ పేపరు ఉండే ఇన్నర్ కవర్ ఫాం-13బిని తెరకుండానే ఈ సమయాల్లో ఓటును తిరస్కరించవచ్చునన్నారు. కవర్- బిని తెరవగానే, ఓటరు డిక్లరేషన్ ఫారం లేకపోతే, డిక్లరేషన్ ఫారంపై గెజిటెడ్ లేదా అటెస్టింగ్ ఆఫీసరు సంతకం లేకపోయినా, ఫారం-13ఏ, ఫారం-13బిలో బ్యాలెట్ సీరియల్ నెంబర్లు వేర్వేరుగా ఉంటే బ్యాలెట్ తెరవకుండానే తిరస్కరించొచ్చు. ఈ విధానం అంతా పూర్తయ్యే బ్యాలెట్ పేపరు తెరిచిన తరువాత ఈ దిగువ పేర్కొన్న సందర్భాల్లో కుడా ఓటును తిరస్కరించవచ్చు., ఎవ్వరికి ఓటు వేయకపోతే, ఒకరికంటే ఎక్కువ మందికి ఓటు వేసినా, అనుమానస్పద బ్యాలెట్ పేపరుగా గుర్తించినా, బ్యాలెట్ పేపరు చిరిగిపోయినా, ఆ విషయం నిజమైతే బ్యాలెట్ అని నిర్ధారించడానికి అవకాశం లేని సమయంలో, రిటర్నింగ్ ఆఫీసరు ఇచ్చిన కవర్-బీ లేకపోతే, ఓటరు గుర్తించే విధంగా ఏమైనా గుర్తులు, చేతి రాతలున్న సందర్భాల్లో తిరస్కరిస్తారు. ఓట్లు లెక్కింపు కార్యక్రమాన్ని విజయవంతం చేయడంతో త్వరితగతిన ఫలితాలు విడుదల చేసే దశలో కేంద్ర ఎన్నికల కమీషనర్ రాజీవ్ కుమార్ వర్చువల్‌గా కీలకాదేశాలు జారీ చేసినట్లు వివరించారు. ఎలక్ట్రానిక్ ట్రాన్సు ఫర్ పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు మేనేజ్మెంట్ సిస్టమ్(ఇటీపిబిఎంఎస్)ను చక్కగా నిర్వహించే దిశలో కేంద్ర ఎన్నికల కమీషనర్ ఆదేశాలు ఇచ్చారన్నారు.

# కన్నుమూత

>> డాక్టర్ యెర్నేని సీతాదేవి సోమవారం మరణించారు. ఆమె స్వస్థలం ఉమ్మడి కృష్ణాజిల్లా కైకలూరు మండలం కోడూరు. తెలుగుదేశం పార్టీ ఆరంభం నుంచి ఆ పార్టీలో ఆమె చురుగ్గా వ్యవహరించారు. అనంతర కాలంలో ఎన్టీఆర్ మంత్రివర్గంలో విద్యాశాఖ మంత్రిగా వ్యవహరించారు. 2009లో డిలిమిటెషన్‌లో రద్దయిన ముదినేపల్లి నియోజకవర్గం నుంచి ఆమే వరుసగా రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా విజయం సాధించారు. టిడిపి మహిళా నాయకుల్లో తనకంటూ ఆమె గుర్తింపు పొందారు. కృష్ణా జిల్లా రాజకీయాల్లో ఆమె అత్యంత కీలకంగా వ్యవహరించారు. ఎన్టీఆర్ మంత్రివర్గంలో విద్యామంత్రిగా పాఠశాల విద్యాస్థాయిలో మంచి సంస్కరణలను ఆమె తీసుకుని వచ్చారు. ఈ శాఖా మంత్రిగా సీతాదేవి అప్పట్లో జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారు. రైతు సమస్యలపై సీతాదేవి పలు సందర్భాల్లో కార్యచరణ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. 1994 అనంతర రాజకీయ పరిణామాల్లో ఆమె క్రియాశీలక రాజకీయాలకు దూరంగా ఉంటూ వచ్చారు. తెలుగుదేశం పార్టీ నాయకత్వంతోనే ఆ కాలంలో ఆమె విభేదించిన సందర్భాలున్నాయి. ఆమె సోమవారం ఉదయం హైదారాబాద్‌లో కన్ను మూసారు. ఛాతిలో నొప్పి రావడంత ఆమె వైద్యం అందేలోపు చివరి శ్వాస వదిలారు.

ఆమె మృతికి విపక్షనేత నారాచంద్రబాబు నాయుడు, సిఎం వైఎస్ జగన్, భారత మాజీ ఉపరాష్ట్రపతి ఎంవెంకయ్యానాయుడు, మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు తదితరులు వేర్వేరు ప్రకటనల్లో సామాజిక మాధ్యమాల ద్వారా విచారం వ్యక్తం చేసారు.

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:27/05/24

DAY - SINGAM SERIES Dr No:241
1st Prize Rs.100000/- 748352
2nd Prize Rs.7000/- 49821
3rd Prize Rs.3500/-
02411 13856 24452 31155 41587
61756 68908 74604 77142 86811
4th Prize Rs.200/-
0322 3449 3605 4051 4194 5388 6168
6293 6797 8548
5th Prize Rs.100/-
0048 0226 0654 2816 3722 3991 6578
8886 8933 9348
6th Prize Rs.50/-
0060 2005 3377 5208 6677 7753 9123
0084 2106 3519 5274 6820 8153 9313
0117 2356 3558 5308 6842 8257 9410
0155 2518 3595 5379 6863 8421 9516
0170 2531 3963 5385 6952 8440 9739
0258 2558 3980 5425 7083 8540 9794
0355 2752 4246 5581 7140 8736 9865
0434 2801 4385 5669 7277 8793 9914
0678 2881 4495 6192 7383 8803 9926
0947 2886 4504 6225 7462 8815 9932
1013 3079 4559 6232 7503 8824
1138 3093 4714 6244 7517 8843
1560 3112 4740 6272 7545 8858
1564 3194 4918 6303 7556 8927
1614 3315 5120 6583 7708 9009

DAY - KUIL SERIES Dr No:241
1st Prize Rs.100000/- 454659
2nd Prize Rs.7000/- 01545
3rd Prize Rs.3500/-
08675 09185 25847 43903 60103
72146 82402 94121 96228 99133
4th Prize Rs.200/-
1177 2122 4332 5004 5909 6106 6648
6738 7998 8562
5th Prize Rs.100/-
1824 2307 3555 3777 5143 5611 7107
7696 9559 9879
6th Prize Rs.50/-
0051 1478 2954 4833 6529 7806 9128
0185 1562 2977 5052 6643 8045 9156
0412 1567 3033 5134 6809 8199 9267
0474 1597 3049 5181 6986 8304 9280
0835 1688 3387 5240 7038 8330 9335
0871 1792 3393 5431 7041 8337 9380
0872 1997 3534 5502 7063 8387 9545
0924 2089 3553 5553 7130 8411 9714
0927 2127 3859 5625 7251 8435 9867
0975 2491 3925 5641 7400 8457 9912
1075 2594 3999 5823 7436 8503
1245 2654 4066 5925 7494 8530
1368 2715 4468 6237 7549 8565
1414 2771 4534 6348 7726 8794
1450 2812 4766 6408 7754 8843

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:27/05/24

DAY - ROSA SERIES Dr No:241
1st Prize Rs.100000/- 288128
2nd Prize Rs.7000/- 68643
3rd Prize Rs.3500/-
02725 04265 06888 07854 38894
39925 60568 72780 77566 79445
4th Prize Rs.200/-
0197 1158 1188 2598 3050 7243 7402
8194 8605 9646
5th Prize Rs.100/-
2383 3526 3977 4728 7414 7474 8026
8541 8925 8951
6th Prize Rs.50/-
0072 1334 2274 3970 5809 7399 8819
0080 1554 2369 4089 6024 7444 8828
0115 1610 2402 4246 6071 7568 9023
0354 1655 2428 4304 6140 7607 9047
0356 1662 2477 4455 6292 7679 9246
0357 1686 2659 4552 6310 7684 9335
0564 1689 2919 4620 6366 7724 9446
0662 1932 3123 4799 6382 7887 9557
0846 1975 3390 4834 6705 7926 9744
0924 2025 3504 4912 6719 7958 9799
0986 2127 3617 5022 6972 8002
1130 2183 3639 5190 6988 8021
1156 2196 3731 5201 7006 8275
1292 2236 3871 5578 7022 8400
1307 2273 3932 5637 7200 8741

DAY - DEAR SERIES Dr No:241
1st Prize Rs.100000/- 571343
2nd Prize Rs.7000/- 96595
3rd Prize Rs.3500/-
04177 04842 17000 19168 20322
36194 43648 49256 73755 91018
4th Prize Rs.200/-
0584 0620 0884 2546 2789 4329 4502
5664 7848 9333
5th Prize Rs.100/-
0496 1806 1967 2675 2874 6969 7731
9217 9321 9372
6th Prize Rs.50/-
0389 2080 3868 4984 7004 8417 9296
0393 2198 4014 5095 7054 8453 9334
0581 2231 4029 5106 7330 8498 9410
0740 2344 4036 5368 7338 8595 9471
0768 2438 4078 5524 7398 8621 9514
0809 2687 4197 5585 7560 8882 9535
0902 2931 4295 5629 7628 8961 9816
0976 2943 4367 5839 7655 9140 9823
1006 2955 4532 6042 7660 9142 9885
1335 3010 4588 6071 7687 9191 9915
1375 3054 4602 6078 7805 9203
1434 3297 4615 6324 7838 9222
1943 3375 4652 6638 7860 9224
2010 3395 4658 6795 7879 9249
2075 3402 4770 6879 7945 9273

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:27/05/24

DAY - THANGAM SERIES Dr No:241
1st Prize Rs.100000/- 218602
2nd Prize Rs.7000/- 88455
3rd Prize Rs.3500/-
01000 11637 26232 34705 36596
37160 39047 48399 64879 96469
4th Prize Rs.200/-
0491 1092 1177 1426 3670 4064 7508
8176 8452 9902
5th Prize Rs.100/-
0139 0539 2491 2906 3223 4053 4296
4360 7471 9370
6th Prize Rs.50/-
0150 1668 3621 4769 6290 7740 9375
0154 1891 3683 4777 6433 7829 9377
0337 1903 3771 4822 6434 7873 9378
0353 1910 3857 4909 6447 7877 9426
0544 2035 3876 5152 6478 7888 9495
0600 2046 4121 5168 6612 7943 9612
0679 2049 4158 5232 6620 8235 9754
0738 2351 4314 5323 6648 8424 9760
0861 2592 4392 5545 6721 8590 9843
1237 2781 4408 5676 6761 8632 9954
1494 2843 4419 5750 7133 8676
1532 3030 4457 5979 7619 8765
1594 3140 4490 6076 7645 8970
1609 3152 4640 6151 7678 9049
1638 3572 4673 6191 7730 9346

DAY - VAIRAM SERIES Dr No:100
1st Prize Rs.50000/- 469683
2nd Prize Rs.7000/- 68240
3rd Prize Rs.3500/-
09449 10052 29459 38528 39184
40208 54444 71601 75381 97891
4th Prize Rs.200/-
1293 1799 2346 4814 4842 5051 6081
6397 6981 7133
5th Prize Rs.100/-
1166 1463 2155 2156 2160 2565 4463
7454 7705 7830
6th Prize Rs.50/-
0032 1825 3555 5555 7300 8417 9528
0216 1918 3620 5896 7360 8538 9534
0423 1999 3652 6231 7380 8575 9594
0522 2137 3723 6329 7396 8710 9636
0550 2145 3877 6335 7484 8728 9650
0623 2269 3971 6362 7521 8785 9734
0700 2287 4146 6434 7562 8888 9735
0727 2378 4206 6474 7623 9109 9766
0901 2440 4303 6515 7909 9129 9853
0978 2750 4397 6691 7990 9151 9971
1069 2800 4720 6919 8152 9229
1330 2862 4725 6951 8167 9318
1457 2893 4803 7063 8221 9382
1472 3074 5098 7209 8339 9474
1488 3155 5277 7265 8353 9495

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:27/05/24

DAY - NALLANERAM SERIES Dr No:241
1st Prize Rs.50000/- 862786
2nd Prize Rs.7000/- 21215
3rd Prize Rs.3500/-
12949 14668 24185 31920 58605
70271 71036 90879 94349 97182
4th Prize Rs.200/-
0447 0739 1673 2407 3576 3771 3850
6223 8980 9524
5th Prize Rs.100/-
0389 1468 1655 2561 3096 3439 6739
8935 9005 9824
6th Prize Rs.50/-
0050 1674 3053 4648 6852 7990 9430
0058 1710 3261 4876 6913 8056 9476
0226 1732 3264 4915 6920 8106 9554
0232 1802 3388 5025 7187 8222 9744
0281 1888 3552 5208 7192 8434 9761
0569 1970 3663 5591 7228 8448 9845
0601 2262 3786 5642 7277 8653 9878
0700 2302 3846 5644 7329 8765 9894
0815 2410 4147 6048 7340 8964 9900
0867 2490 4243 6078 7661 8978 9924
1113 2515 4333 6331 7677 9090
1276 2636 4369 6482 7736 9166
1557 2703 4436 6667 7833 9178
1579 2727 4459 6756 7930 9223
1603 2880 4559 6813 7987 9417

DAY - MANI SERIES Dr No:100
1st Prize Rs.50000/- 347729
2nd Prize Rs.7000/- 51497
3rd Prize Rs.3500/-
03388 08337 46997 74705 81325
82450 84472 86026 91379 91391
4th Prize Rs.200/-
1174 1215 2432 2629 3145 3268 3800
6343 7169 7986
5th Prize Rs.100/-
0033 1567 1677 4373 4945 5371 6768
7981 9371 9452
6th Prize Rs.50/-
0178 1329 2975 4630 6755 7914 9288
0416 1359 2989 4686 6789 8101 9298
0471 1432 2996 4752 6885 8120 9327
0624 1615 3094 4906 6887 8222 9385
0707 1695 3150 4950 6898 8309 9386
0785 1877 3356 5109 7118 8322 9388
0804 2075 3434 5196 7155 8473 9417
0830 2112 3672 5250 7163 8509 9727
0836 2337 3688 5411 7211 8589 9753
0898 2547 3698 5584 7242 8660 9926
0910 2570 3851 6000 7427 8860
0926 2601 3954 6061 7581 8878
0938 2625 4086 6336 7644 9111
1173 2645 4272 6337 7698 9171
1181 2789 4499 6638 7909 9172

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:27/05/24

DAY - KUMARAN SERIES Dr No:241
1st Prize Rs.50000/- 178136
2nd Prize Rs.7000/- 56468
3rd Prize Rs.3500/-
07052 15521 21105 26249 38276
41639 69989 76231 85661 89429
4th Prize Rs.200/-
0701 1442 4644 4714 4992 6684 6978
7802 8330 8527
5th Prize Rs.100/-
2285 3576 3861 4137 4429 5269 5652
7327 8353 8658
6th Prize Rs.50/-
0038 2758 4408 5956 7189 8112 9435
0089 2830 4494 6132 7348 8371 9441
0476 2919 4770 6148 7500 8444 9475
0567 3011 4959 6187 7535 8461 9493
0723 3198 4966 6284 7598 8552 9518
0909 3206 4998 6327 7658 8852 9567
0947 3250 5234 6625 7723 8885 9590
1288 3321 5317 6696 7735 8900 9661
1344 3346 5371 6726 7748 8907 9852
1598 3913 5573 6745 7846 9120 9996
1882 4127 5579 6822 7858 9222
2057 4255 5620 6848 7910 9326
2133 4266 5733 7065 7918 9329
2452 4396 5867 7100 7939 9352
2552 4405 5869 7169 8058 9391

DAY - VISHNU SERIES Dr No:241
1st Prize Rs.50000/- 684120
2nd Prize Rs.7000/- 62519
3rd Prize Rs.3500/-
01739 08768 13586 23585 25365
26501 28821 31415 54963 57682
4th Prize Rs.200/-
0854 3283 3902 4158 5323 5780 6623
7045 8033 9952
5th Prize Rs.100/-
0845 2802 3673 4557 5342 7279 7973
8128 8290 9134
6th Prize Rs.50/-
0054 1791 3543 5366 6867 7727 9267
0060 1793 3556 5391 6883 7951 9353
0134 1959 3623 5442 6935 8284 9364
0182 2003 3628 5705 6954 8305 9384
0243 2133 3764 5839 7019 8317 9506
0246 2149 4067 5844 7122 8335 9536
0271 2185 4279 5882 7221 8361 9595
0308 2215 4409 6124 7240 8604 9799
0552 2231 4421 6248 7251 8608 9863
0770 2298 4700 6273 7298 8619 9909
1034 2658 4737 6316 7351 8830
1212 2686 4895 6572 7498 8999
1239 3049 4947 6724 7606 9026
1447 3235 5011 6761 7691 9087
1536 3277 5185 6835 7703 9225

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:27/05/24

DAY - SWARNALAXMI SERIES Dr No:241
1st Prize Rs.50000/- 126223
2nd Prize Rs.7000/- 94236
3rd Prize Rs.3500/-
15118 15501 26832 37431 48168
48956 59618 61378 72167 83270
4th Prize Rs.200/-
0198 4666 5156 5184 5420 5975 8133
9040 9375 9666
5th Prize Rs.100/-
0005 1352 1735 2763 2945 3331 3949
4159 7161 8489
6th Prize Rs.50/-
0080 1921 3417 5003 6032 7660 9098
0224 1931 3462 5033 6283 7754 9139
0308 2089 3482 5058 6356 7839 9246
0439 2222 3483 5081 6512 7921 9274
0440 2334 3487 5125 6602 7952 9335
0628 2546 3690 5171 6632 8083 9519
0715 2616 3766 5225 6726 8123 9548
0759 2701 3997 5306 6784 8385 9611
1004 2712 4003 5310 6793 8565 9659
1141 2781 4205 5450 6920 8679 9800
1265 2949 4272 5511 6973 8841
1492 2999 4329 5695 7171 8857
1553 3169 4411 5749 7434 8919
1697 3184 4466 5983 7463 9076
1906 3361 4501 5991 7621 9091

DAY - LION SERIES Dr No:100
1st Prize Rs.50000/- 725822
2nd Prize Rs.7000/- 69371
3rd Prize Rs.3500/-
14336 14916 25228 36507 47803
58765 69897 71241 82575 93433
4th Prize Rs.200/-
0704 4770 6163 6243 7009 8410 8451
8999 9141 9477
5th Prize Rs.100/-
0283 1037 2122 2788 4307 4343 5418
6735 8876 9027
6th Prize Rs.50/-
0329 1921 3047 4401 5973 7741 9008
0420 2023 3051 4465 6105 7754 9168
0632 2045 3207 4494 6164 7929 9184
0765 2079 3258 4567 6172 8067 9185
0939 2191 3379 4766 6260 8095 9349
1126 2278 3508 5068 6557 8121 9364
1253 2319 3548 5079 6605 8159 9674
1480 2438 3596 5160 6658 8215 9851
1481 2520 3614 5167 6861 8250 9939
1495 2576 3622 5170 6874 8417 9952
1562 2601 3712 5285 7378 8520
1724 2626 3824 5357 7391 8524
1747 2657 3846 5425 7396 8723
1802 2931 4193 5659 7595 8779
1886 2978 4364 5677 7718 8971

# తెలంగాణకు ఎల్లో అలర్ట్

## భారీ ఈదురుగాలులు, పలు చోట్ల వడగళ్ల వర్షం

## నేడు కూడా పలు జిల్లాల్లో భారీ వర్షాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే27:** తెలంగాణలో విచిత్ర వాతావరణం ఉంది. కాసేపు ఎండలు దంచుతుండగా... మరికాసేపు ఈదురు గాలులు, వడగాళ్ల వానతో బీభత్సం సృష్టిస్తోంది. తాజాగా తెలంగాణలోని పలు జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. రెమాల్ తుపాను ప్రభావంతో తెలంగాణలో బలమైన ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని ప్రకటించింది. మంగళవారం హైదరాబాద్‌తో పాటు పలు జిల్లాల్లో వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్‌మల్కాజ్‌గిరి, మెదక్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, సూర్యపేట, నల్లగొండ, కామారెడ్డి, ఆదిలాబాద్, నిర్మల్, భద్రాద్రి జిల్లాల్లో వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపారు. సోమవారం నాడు కూడా తెలంగాణలోని పలు జిల్లాలో భారీ వర్షం కురిసింది. భారీ ఈదురుగాలులతో కూడిన వడగళ్ల వర్షం కురిసింది. నల్లగొండ, నిజామాబాద్, హైదరాబాద్, రంగారెడ్డి సహా పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. బలమైన ఈదురుగాలుల కారణంగా భారీవృక్షాలు నేలకొరిగాయి. కొన్ని చోట్ల ట్రాన్స్‌ఫార్మర్లు ధ్వంసమయ్యాయి. విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి.

**ఏపీలోనూ జోరుగా వానలు**

రెమాల్ తుపాను ప్రభావంతో ఏపీలోనూ జోరుగా వానలు కురవనున్నాయి. సోమవారం నాడు కర్నూలు, నంద్యాల, కాకినాడ జిల్లాల్లో భారీ వర్షాలు కురిశాయి. మంగళవారం కూడా వర్షాలు పడే అవకాశం ఉంది. బలమైన గాలుల కారణంగా ఉప్పాడ సముద్ర తీరం అల్లకల్లోలంగా మారింది. రాకాసి అలలు ఎగిసిపడ్డాయి. రక్షణ గోడపైనుంచి రోడ్డుపైకి అలలు దూసుకొచ్చాయి. మంగళవారం రాష్ట్రంలోని ఆయా ప్రాంతాల్లో భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ అధికారులు తెలిపారు. తుఫాను కారణంగా ఈదురుగాలులు వీస్తాయని... ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.

**ఆదివారం ఒక్క రోజులో 14 మంది మృతి**

ఆదివారం తెలంగాణలో రెమాల్ బీభత్సం సృష్టించింది. హైదరాబాద్‌తో పాటు పలు జిల్లాల్లో ఈదురుగాలులతో కూడిన వర్షం బీభత్సం సృష్టించింది. దీంతో పలుచోట్ల ఇళ్ల పైకప్పులు ఎగిరిపోయాయి. భారీ వృక్షాలు నేలకొరిగాయి. విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. వేర్వేరు ఘటనల్లో మొత్తం 14 మంది చనిపోయారు. దీంతో మృతుల కుటుం బాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి. నాగర్ కర్నూలు జిల్లాల్లో 8 మంది మృతి చెందగా, శామీర్‌పేటలో చెట్టు విరిగి పడి ఇద్దరు మృతి చెందారు. మియాపూర్‌లో గోడ కూలి మూడేళ్ల బాలుడు, సిద్దిపేట జిల్లా క్షీరసాగరలో ఇద్దరు మృతి చెందారు.

# తీర్పు రిజర్వు

>> పరిధిలోని పాల్వాయిగేటు కేంద్రంలో ఇవిఎంను ధ్వంసం చేసిన ఘటనను ఇసి తీవ్రంగా పరిగణించింది. ఆయనపై 10 సెక్షన్లులతో కేసులు పెట్టినట్లు స్వయంగా ఎపి సిఇఒ ముఖేష్‌కుమార్ మీనా ప్రకటించారు. ఆయనను హైదారాబాద్ దగ్గరల్లోని సంగారెడ్డిఉన్నారనే కథనాల నేపథ్యంలో పలు బృందాలుగా పోలీసులు ఆ ప్రాంతానికి వెళ్లారు. ఈ లోగా ఆయన హైకోర్టులో దాఖలు ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలైంది. ఈ కేసును విచారించిన హైకోర్టు ఆయనను వచ్చే నెల6వ తేది వరకు అరెస్ట్ చేయవద్దని ఆదేశించింది. అంతే కాకుండా మాచర్ల నియోజకవర్గ కౌంటింగ్ కేంద్రానికి వెళ్లకూడదని హైకోర్టు షరతులు పెట్టింది. పిన్నెల్లి నరసరావుపేట దాటి పోకూడదని ఆదేశించింది. ఆ పార్లమెంటు కేంద్రంలో జరిగే కౌంటింగ్‌కు వెళ్లేందుకు అవకాశం కల్పించింది. మరో పక్క పిన్నెల్లి పాల్వయిగేటు సంఘటనలో ఇసి, పోలీసు ఏక పక్ష నిర్ణయాలు తీసుకుందంటూ ఎపి హైకోర్టులో మరో పిటిషన్ వేస్తున్నారనే కథనంలో ప్రచారంలోకి వచ్చింది, హత్నాయత్నం కేసులో పిన్నెల్లి ముందస్తు బెయిల్‌పై తీర్పును మంగళవారం వెలువడే అవకాశం ఉంది.

# ఇంజినీరింగ్ విద్యార్థి బలి



వంశీ (ఫైల్)

>> ర్థులు, యువకులు సామాజిక పరిస్థితులకు అనుగుణంగా జీవించేందుకు వీలుగా డబ్బు కోసం లోన్ యాప్‌లపై రుణాలకు అలవాటు వడుతున్నారు. వందకు రూ.15 వరకు వడ్డీ తీసుకుని రుణాలు ఇచ్చే ఈ యాప్‌లు వాయిదా గడువు గంట మీరిన చక్రవడ్డీలు వేసి, వారిని ఇబ్బందుల్లో పెడుతున్నాయి.

లోన్ చెల్లించకుంటే అప్పుతీసుకున్నవారి ఫోటోలు మార్ఫింగ్ చేసి, వారి స్నేహితుల లిస్ట్‌లో పెట్టి అవమాన పరుస్తున్నాయి, దీంతో రుణం తీసుకున్నవారు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఇటువంటివి ఎన్ని జరిగిన సైబరు పోలీసు నిందితులను గుర్తించడంలో విఫలం కావడంతో పరిస్థితులు పునారావృతం అవుతున్నాయి.

# రక్తమోడిన రోడ్లు

>>బస్సు వెనుక నుంచి ఢీకొనడంతో ఎదురుగా ఉన్న వ్యాన్‌లోకి కారు దూసుకువెళ్లింది. ఈ ఘటనలో జడ్జి మోహన్‌రావుతో పాటు కారు డ్రైవర్ కూడా మృతి చెందాడు. శ్రీకాకుళం జిల్లా సీతంపేట మండలం పెదరామ పంచాయితీ ఉమ్మరవెల్లి గ్రామం సమీపంలో 18 మంది గిరిజనులు ప్రయాణిస్తున్న ఆటో లోయలో బోల్తాపడింది. ఈ ఘటనలో ఒకరు మృతి చెందారు. పది మందికి తీవ్ర గాయాలు అయ్యాయి. కడప జిల్లా ఎర్రగుంట్ల వద్ద బైక్‌ను లారీ వెనుక నుంచి ఢీకొనడంతో దిల్‌షాద్ (50) అనే మహిళ అక్కడికక్కడే మృతి చెందింది. విజయవాడ నున్న మ్యాంగో మార్కెట్ సమీపంలో మామిడి పండ్ల లోడుతో వెళుతున్న ట్రాక్టర్ బోల్తాపడటంతో యువకుడు మృతి చెందగా నలుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి.

**హనుమాన్‌జంక్షన్‌వద్ద..**

రోడు ప్రమాదంలో ఒకేకుటుంబానికి చెందిన నలుగురు దుర్మరణం చెందిన హృదయవిదారక ఘటన కృష్ణాజిల్లా, బాపులపాడు మండలం కోడూరుపాడు గ్రామంలో జాతీయరహదారిపై సోమవారం ఉదయం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తమిళనాడు రాష్ట్రం దిండిగల్‌జిల్లా, పాపినాయకన్‌పట్టికి చెందిన కొండైమనేకర్ స్వామినాథన్(40) తూర్పుగోదావరి జిల్లా, కొవ్వూరులోని అడ్వకేట్స్ కాలనీలో ఉంటూ ఫైనాన్స్ వ్యాపారం చేస్తున్నాడు. ఇతను సోమవారం ఉదయం తన కుటుంబసభ్యులతో కలిసి కారులో చెన్నై బయలుదేరాడు. కారు కోడూరుపాడు గ్రామం వద్దకు వచ్చేసరికి స్వామినాథన్ ముందువెళుతున్న లారీని క్రాస్‌చేసే క్రమంలో లారీ కారును ఢీకొట్టింది. ఈప్రమాదంలో వేగంగా వెళుతున్న కారు అదుపు తప్పి డివైడర్ పైనుండి దూసుకుపోయి ఏలూరు వైపు వెళుతున్న లారీని ఢీకొట్టింది. ఈప్రమాదంలో కారు నుజ్జునుజ్జు కాగా కారు నడుపుతున్న స్వామినాథన్, అతని కుమారుడు రాకేష్(12), కుమార్తె ప్రియ(14), అన్న కుమారుడు గోపినాథ్(24)లు తీవ్రగాయాలతో ప్రమాదస్థలిలోనే దుర్మరణం చెందగా స్వామినాథన్ భార్య సత్య(32) తీవ్రగాయాలు కాగా వైద్యచికిత్స నిమిత్తం అంబులెన్స్‌లో విజయవాడ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ప్రమాదం సంగతి తెలుసుకున్న కృష్ణాజిల్లా ఎస్పీ నయీం అద్మి ప్రమాదస్థలికి చేరుకుని ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు.

**తూర్పుగోదావరిజిల్లాలో..**

గొల్ల ప్రోలు మండల పరిధి చేబ్రోలు ఆదర్శ ఇంజనీరింగ్ కళాశాల సమీపంలో 214 నెంబర్ జాతీయ రహదారిపై సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాలను పరిశీలిస్తే.. పిఠాపురం నుండి కత్తిపూడి వైపుగా వెళ్తున్న కారు ఎదురుగా మోటార్ సైకిల్‌పై వెళు న్న ఫ్యామిలీని ఢీ కొట్టింది. అనంతరం అదుపుతప్పిన కారు ఎక్సెల్ మోటార్ సైకిల్‌పై వెళ్తున్న మరో వ్యక్తిని వేగంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో చేబ్రోలు గ్రామం కొత్తపేటకు చెందిన కోలా సత్తిబాబు మృతి చెందగా మరో మోటార్ సైకిల్‌పై ప్రయాణిసు న్న కరప మండలం అరటకట్ల గ్రామానికి చెందిన తాతీలు, లోవ కుమారి దంపుతులతో పాటు వారి కుమారుడు అఖిల్ తీవ్రంగా గాయపడా రు. గాయపడిన వారిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ఈ ప్రమాద ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేసు న్నట్లు గొల్లప్రోలు ఎస్సై బాలాజీ తెలిపారు.

## కవిత బెయిల్ పిటిషన్లపై విచారణ నేటికి వాయిదా

**హైదరాబాద్, మే 27, ప్రభాతవార్త:** ఢిల్లీ లిక్కర్ స్కాంలో అరెస్టయి తీహార్ జైల్లో వున్న బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవిత దాఖలు చేసిన రెండు బెయిల్ పిటిషన్లపై ఢిల్లీ హైకోర్టులో సోమవారం జరిగిన వి చారణ మంగళవారానికి వాయిదా పడింది. ఈడీ, సిబిఐ కేసుల్లో తనకు వెంటనే బెయిల్ మంజూ రు చేయాలని కవిత దాఖలు చేసిన పిటిషన్లపై ఢిల్లీ హైకోర్టులో సోమవారం మధ్యాహ్నం విచారణ జరిగింది.

ఈ సందర్భంగా కవిత తరపున ఆమె న్యాయవాది విక్రం చౌదరి వాదనలు వినిపిస్తూ లిక్కర్ స్కాంలో కవిత పాత్రకు సిబిఐ, ఈడీ వద్ద ఎలాంటి ఆధారాలు లేవని, అయినా అన్యాయంగా అరెస్టు చేశారని తెలిపారు. దర్యాప్తు సంస్థలు మహిళలను విచా రించే సమయంలో సిఆర్‌పిసిలోని అంశాలను దర్యాప్తు సంస్థలు పాటించలేదని ఆయన వాదించారు. దీనిపై సుప్రీం కోర్టులో విచారణ జరుగుతుండగానే ఈడీ కవితను అరెస్టు చేయడం అన్యాయమని ఆయన వాదించారు. కవితపై ఈడీతో పాటు సిబిఐ నమోదు చేసిన కేసులన్నీ నిరాధారమైనవేనని ఆయన తెలిపారు. అయితే దీనిపై వాదనలు వినిపించడానికి ఈడీ తరపు న్యాయవాది గడువు కోరారు. మంగ ళవారం నాడు అన్ని పత్రాలతో కోర్టుకు హాజరై వాదనలు వినిపిస్తానని ఆయన తెలిపారు. దీనిపై స్పందించిన న్యాయస్థానం తదుపరి విచారణను మంగళవారం మధ్యాహ్నానికి వాయిదా వేసింది.

## వారం - వర్జ్యం

తేది : 28-05-2024, మంగళవారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
వైశాఖమాసం, ఉత్తరాయనం,
వసంత ఋతువు, శుక్లపక్షం,
పంచమి, మ.3.24,
ఉత్తరాషాఢ ఉ.9.33,
వర్జ్యం మ.1.23-2.56,
దు.ఉ.8.18-9.10, 2) రా.11.59-12.51
శుభసమయం ఉ.7.10-8.00,
సా.5.15-6.30
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** దూరపు బంధువులను కలిసి సంతోషంగా గడుపుతారు. సన్మానాలు, సత్కారాలు పొందుతారు.

**వృషభం :** నూతన కార్యక్రమాలలో విజయం సాధిస్తారు. స్వల్ప ధనలాభం పొందుతారు.

**మిథునం:** ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా వుంటుంది. సంఘసేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు.

**కర్కాటకం :** వృత్తి వ్యాపారాలలో అనుకూలంగా వుంటుంది. కుటుంబంలో శుభకార్య చర్చలు జరుగుతాయి.

**సింహం :** దూరపు బంధువుల నుండి ఆహ్వానాలు అందుకుంటారు. స్వల్ప ధన లాభం పొందుతారు.

**కన్య :** వాహనాలు, స్థలాలను కొనుగోలు చేస్తారు. సోదరుల నుండి ధనలాభం పొందుతారు.

**తుల :** నూతన ప్రయత్నాలు కలిసి వస్తాయి. వృత్తి, వ్యాపారాలు లాభ సాటిగా సాగుతాయి.

**వృశ్చికం:** సన్నిహితుల సహాయ సహకారాలు అందుతాయి. నూతన విద్యల యందు ఆసక్తి చూపుతారు.

**ధనుస్సు:** మిత్రులతో ఏర్పడిన విభేదాలు పరిష్కారమవుతాయి. శ్రమకు తగిన ఫలితం దక్కుతుంది

**మకరం:** ఋణాలు తీరి ఊరట చెందుతారు. పనులలో విజయం సాధిస్తారు.

**కుంభం :** మిత్రులు, బంధువుల నుండి శుభవార్తలు వింటారు. ఆకస్మిక ధన, వస్తు, లాభాలు పొందుతారు.

**మీనం :** నూతన కార్యక్రమాలలో ఎదురైన ఆటంకాలు తొలగుతాయి. మీ మాటకు విలువ పెరుగుతుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

28-5Pg3exHMNWJQE.qxd:28-5Pg3exHMNWJQE.qxd 1/1/02 5:58 AM Page 1



# గుంతకల్లు-కాచిగూడ పాసింజర్ సహా పలు రైళ్లు నెల పాటు రద్దు

**గుంతకల్లు రైల్వే, మే 27 ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే హైదరాబాద్ డివిజన్ పరిధిలో జరుగుతున్న ఐలు మార్గం కారిడార్ పనుల కారణంగా తెలుగు రాష్ట్రాల నుంచి వివిధ ప్రాంతాల మధ్య తిరిగే రైళ్ల నిర్వహణకు అంతరాయం ఏర్పడింది. దీంతో పలు రైలు సర్వీసులను నెల రోజులపాటు రద్దు చేసినట్టు రైల్వే వర్గాలు తెలిపాయి. రాయలసీమ జిల్లాల మీదుగా గుంతకల్లు-కాచిగూడ-బోధన్‌ల మధ్య తిరిగే నెంబర్ 076771 ప్రత్యేక పాసింజర్ రైలును ఈ నెల 29 నుంచి జూన్ 30 వరకు రద్దు చేశారు. బోధన్ నుంచి కాచిగూడ వెళ్లే నెంబర్ 07275 ప్రత్యేక పాసింజర్‌తోపాటు, కాచిగూడ నుంచి గుంతకల్లు వెళ్లే నెంబర్ 07670 ప్రత్యేక పాసింజర్ రైలు సర్వీసులను ఈ నెల 30 నుంచి జూన్ 01 వరకు రద్దు చేశారు. కాచిగూడ నుంచి కర్నూలు వ ఎళ్లే నెంబర్ 17435 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 31 నుంచి జూన్ 30 వరకు కర్నూలు నుంచి కాచిగూడ వెళ్లే నెంబర్ 17436 ఎక్స్‌ప్రెస్‌ను జూన్ 01 న ఉంచి జులై 01 వరకు రద్దు చేశారు. కాచిగూడ నుంచిరాయచూరు వెళ్లే నెంబర్ 17693, రాయచూరు నుంచి గద్వాల వె ళ్లే నెంబర్ 07496 ప్రత్యేక పాసింజర్‌ను నంద్యాల నుంచి రాయచూరు వెళ్లే నెంబర్ 07495 ప్రత్యేక పాసింజర్‌ను, రాయచూరు నుంచికాచిగూడ వెళ్లే నెంబర్ 17694 ఎక్స్‌ప్రెస్‌ను, కాచిగూడ నుంచి నిజామాబాద్ వెళ్లే నెంబర్ 07596, నిజామాబాద్ నుంచి కాచిగూడ వెళ్లే నెంబర్ 07593 ప్రత్యేక పాసింజర్ రైలు సర్వీసులను ఈ నెల 31 నుంచి జూన్ 30 వరకు రద్దు చేశామన్నారు.

# మృత్యుంజయునికి విశేష అభిషేకాలు



**శ్రీకాళహస్తి, మే 27 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వ రాలయం సోమవారం భక్తులతో కిట కిట లాడింది. ఆలయంలో సోమవారం శివయ్యకు ప్రీతి పాత్రమైన రోజు కాబట్టి దూర ప్రాంతాలు పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు అభిషేకాలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారు.దాంతో శివయ్యకు విశేష సంఖ్యలో అభిషేకాలు నిర్వహించారు.కాగా ఆలయంలో నిత్యకళ్యాణం పచ్చ తోరణంలా పూజలు అభిషేకాలు నిర్వహించబడుతుంది. ఓ వైపు స్వామి అమ్మవార్లకు అభిషేకాలతో పాటు రాహుకేతుదోష నివారణ పూజలు, శనీశ్వరునికి ప్రత్యేకాభిషేకాలు, ఇక స్వామి అమ్మవార్లకు నిత్యకళ్యాణం, మృత్యుంజయ స్వామికి అభిషేకాలతో పునీతమౌతుంది. శ్రీకాళహస్తీశ్వరా లయంలో ప్రవేశిస్తే ఎనలేని మధురానుభూతి కల్గుతుంది.ఇక్కడి ఆలయ నిర్మాణామో స్వామి అమ్మవార్ల మహత్యమో కాని ఆలయంలోని కంచుగడప దాటితే ఇక బయటి ప్రపంచం గుర్తుకురాదు. ఆద్యాత్మిక చింతక కల్గుతుంది. ఇక ఆలయంలో ప్రవేశిస్తూనే ఎదురుగా చిన్మయముద్ర కల్గిన గురు దక్షిణామూర్తి దర్శనం లభిస్తుంది. ఇక ఎడమవైపును ఆకాశ గణపతి, ఆకాశ గంగ దర్శనం లభిస్తుంది. పక్కనే స్వామి అమ్మవార్ల వినరగహాలను ఏర్పాటు చేసి నిత్యకళ్యాణం నిర్వహిస్తున్నారు. సోమవారం ఆలయంలోని స్వామి అమ్మవార్ల నిత్యకళ్యాణోత్స వానికి విశేష స్పందన వచ్చింది.గణపతి పూజలు, నవగ్రహ పూజలు, యజ్ఞోపవేత పూజలు, మాంగల్యధారణ కార్యక్రమూలు నిర్వహించారు. శ్రీకాళహస్తీశ్వ రాలయంలో వెలసిన మృత్యుంజయస్వామికి సోమవారంప్రత్యేకాభిషేకాలు, అలంకారాలు నిర్వహించారు. ఆలయంలో వారంలో ప్రతి రోజూ ఏదో ఉత్స వం నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం నుంచి అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించారు.ఇక్కడి మృత్యుంజయ స్వామి ఆలయంలో వర్షాభావంతో ఈ ప్రాంతాలు తల్లడిల్లుతున్నపుడు ఇక్కడ స్వామికి పూజలు నిర్వహించే వారు.ఎవరైనా ప్రాణాపాయ స్థితిలో ఉన్నపుడు నివృత్తి కోసం పూజలు నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో సోమవారం శివయ్యకు ప్రీతిపాత్రమైన రోజు కాబట్టి షోడషాభిషేకాలు నిర్వహించారు. స్వామికి పాలు, పంచామృతం, చందనం, విభూది, పర్చకర్పూరంతో అభిషేకాలు నిర్వహించారు.ఈ అభిషేకాలకు భక్తుల నుంచి విశేష స్పందన వచ్చింది. అనంతరం పలు రకాల సుగంధ పరిమళపుష్పాలు, గజమాలలు, వెండి నాగాభరణలతో శోభాయమానంగా అలంకరించి ధూప, దీపనైవేద్యాలను మహా మంగళ హారతులిచ్చారు.

భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.ఆలయ అర్చకులు నిరంజన స్వామి సారధ్యంలో షోడషాభిషేకాలు నిర్వహించారు.

ఈకార్యక్రమాల్లో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. కాగా ఏర్పాట్లను ఎఇఓ సతీష్‌మాలిక్, లోకేష్‌రెడ్డి, హరియాదవ్, సుదర్శనం, నాగభూషణం పర్యవేక్షించారు.

# సిఎం జగన్ కేసులో నిందితుని బెయిల్ పిటిషన్‌పై తీర్పు రిజర్వు



విజయవాడ న్యాయస్థానాల సముదాయం

**విజయవాడ,మే27,ప్రభాతవార్తప్రతినిధి:** సీఎం జగన్‌పై " మేమంతా సిద్ధం" బస్సు యాత్ర సందర్భంలో రాయితో దాడి చేసిన ఘటనలో కీలక నిందితుడు వేముల సతీష్ అలియాస్ దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై విజయవాడ 8వ అదనపు జిల్లా న్యాయస్దానంలో సోమవారం విచారణ జరిగింది.ఈ కేసులో కోర్టు తీర్పును రిజర్వు చేసినట్లు ప్రకటించింది.సతీష్ తరపున న్యాయవాది కోర్టులో వాదనలు విన్పించారు. సతీష్‌ను పోలీసులు అక్రమంగా కేసులో ఇరికించారని కోర్టు దృష్టికి తీసుకు వెళ్ళారు. నిందితుడు సతీష్ మరి కొందరి ప్రోత్సాహంతో గత నెలలో సీఎం జగన్‌పై రాయి విసిరాడని, ఈ దెబ్బకు ఆయ నకు కంటికి పైన నుదిటికి నెత్తు టి గాయం తగిలిందని పోలీసులు న్యాయస్దానానికి తమ న్యాయవాది ద్వారా వివరించారు,అదే రాయి పక్కనే ఉన్న ఎంఎల్ఏ వెలంపల్లి శ్రీనివాస్‌కు కంటికి గట్టి గాయమైందని వివరించారు.ఈ దాడిని సీఎం జగన్‌పై కుట్రపూరితంగా చేసారనడానికి అనేక ఆధారాలున్నాయన్నారు.ఈ కేసు విషయంలో అన్ని సాక్ష్యాధారాలతో నిందితునిపై కేసు నమోదు చేసినట్లు వివరించారు.ఇరు పక్షాల వాదనలను విన్న అనంతరం తీర్పు రిజర్వు చేసింది. న్యాయవాదుల సమాచారాన్ని అనుసరించి తీర్పును మంగళవారం వెలువరించే అవకాశం ఉంది. ఈ కేసులో మరి కొంత మంది కీలక నిందితులను అరెస్ట్ చేసే దిశలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

పోలీసులు ఎఫ్ఐఆర్‌లో ఏ2 నిందితున్నట్లు పేర్కొన్న అతని పేరు ప్రస్తావించలేదని సమాచారం. సింగ్‌నగర్‌కు చెందిన దుర్గారావు అనే వ్యక్తి, నలుగురు మైనర్లను పోలీసులు అనుమానంతో అదుపు లోకి తీసుకున్నా, విచారించి వదిలేసారు. వారికి ఈ కేసుతో సంబంధం లేదని తెల్చిచెప్పారు.

# అగ్నిబాణం దూసుకెళుతుందా?

## - పలుమార్లు వాయిదా తర్వాత నేటి ఉదయం ప్రయోగానికి సిద్ధం

## - ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ ఆధ్వర్యంలో సన్నాహాలు



**శ్రీహరికోట (తడ), మే 27 ప్రభాతవార్త:** అంతరిక్ష ప్రయోగాలలో పలుసార్లు వాయిదా పడిన రాకెట్‌గా ప్రైవేటు స్టార్టప్ వారి అగ్నిబాణ్ రాకెట్ గుర్తుండిపోనుంది. శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రం నుంచి ఈ మినీ రాకెట్‌ను ప్రయోగించడానికి ప్రైవేటు సంస్థ వారు పలుసార్లు ప్రయత్నించి విఫలమయ్యారు. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ప్రైవేటు స్టార్టప్‌ల వారితో భాగస్వామ్యం చేసుకొని ఇటీవల రాకెట్ల, ఉపగ్రహాల నిర్మాణం చేపడుతోంది. హైదరాబాద్‌కు చెందిన స్కైరూట్ వారు ఒక రాకెట్‌ను విజయవంతంగా షార్ నుంచి ప్రయోగించి ఉన్నారు. అయితే ఆ వెంటనే చెన్నైకి చెందిన అగ్నికుల్ కాస్మోస్ స్టార్టప్ సంస్థ 2022 నవంబర్‌లో ఒక మినీ లాంచ్ ప్యాడ్‌ను ఇక్కడ నిర్మించుకుంది. అప్పట్లోనే త్రీడీ ప్రింటెడ్ తరహా అగ్నిబాణ్‌ను ప్రయోగించాల్సి ఉంది. ఈ సింగిల్ స్టేజ్ రాకెట్ సెమీ క్రయోదశతో నింగికి ఎగిరేలా రూపొందించారు. అయితే అప్పటి నుంచి పలు మార్లు ఈ ప్రయోగం ఉంటుందని ప్రకటించడం, వాయిదా పడటం తరచూ జరుగుతోంది.

**నేటి ఉదయం జరిగేనా ?** మంగళవారం ఉదయం 5.45 గంటలకు ఈ రాకెట్‌ను ప్రయోగించడానికి ఏర్పాట్లు మొదలుపెట్టారు. ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ స్వయంగా పర్య వేక్షిస్తున్నట్లు తెలిసింది. అయితే అధికారికంగా ఎటువంటి ప్రకటన, వివరాలు ప్రైవేటు సంస్థ వెల్లడించకపోవడం విశేషం. ఈ ఏడాది మార్చి 21న, ఏప్రిల్ 6, 7 తేదీలలో మొత్తం మూడుసార్లు రాకెట్ ప్రయోగం ఆగిపోయింది. మంగళవారం ఉదయం అయినా జరుగుతుందా ? అన్నది స్పష్టంగా తేలలేదు. 18 మీటర్ల పొడవు, 1.3 మీటర్ల వెడల్పుతో నిర్మించిన ఈ రాకెట్ భూమి నుంచి 700 కిలోమీటర్ల లో ఎర్త్ ఆర్బిట్ దాకా వెళుతుంది. దీని ద్వారా ఎటువంటి ఉపగ్రహాలు విడిచిపెట్టడం లేదు. కేవలం పరిశోధనల కోసం రూపొందించిన రాకెట్లలో ఇది కూడా ఒకటి. అయితే ఈ ప్రయోగ విజయం తర్వాత అగ్నికుల్ సంస్థతో పాటు మరిన్ని ప్రైవేటు స్టార్టప్‌లు కూడా తమ రాకెట్లు తయారు చేసుకొని శ్రీహరికోట నుంచి ప్రయోగించడానికి ముందుకు వస్తారని ఇస్రో శాస్త్రవేత్తలు సైతం ఎదురు చూస్తున్నారు.

# సంకట చతుర్దశి హోమాలు: అభిషేకాలు



**శ్రీకాళహస్తి,మే 27 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలోని అంజంజి వినాయక ఆలయం వద్ద సోమవారం సంకట చతుర్థశి సందర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమాలు నిర్వహించారు. ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ముఖ్యఅతిదిగా హాజరైన పూజల్లో గణపతి హోమాలను ఏర్పాటు చేసారు. శ్రీనివాసులు చైర్మెన్‌గా బాధ్యతలు చేపట్టిన తరువాత ఆలయంలో పలు సేవలకు శ్రీకారం చుట్టారు. ఈ నేపథ్యంలోనే సంకటహార చతుర్థశి ఏర్పాటు చేసారు.ప్రతి కుటుంబం గణపతి హోమాలు జరుపుకునే రీతిలో ఏర్పాట్లు చేసారు.ఆయన ఈ సేవను అర్జిత సేవగా మార్చారు. ఆలయంలోని మహిమాన్వితుడై అంజంజి వినాయక ఆలయం వద్ద పూజలు నిర్వహించారు. ఆలయార్చకులు, వేదపండితులు కలశ స్థాపన గావించారు. శాస్త్రోక్తంగా గణపతి హోమాన్ని నిర్వహించారు. స్వామి వారికి విశిష్ట అలంకారం నిర్వహించారు. చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్, ఆలయ ఇన్సె పెక్టర్ నాగభూషణం, వేదపండితులు శ్రీవత్స వ, అర్చకులు అనిల్‌శర్మ, పరిచారకులు రాజేశ్ శర్మ,ధర్మకర్తల మండలి సభ్యులు ప్రత్యేకాహ్వానితులు పాల్గొన్నారు.

# సకాలంలో మండల కేంద్రాలకు స్కూల్‌బ్యాగ్‌లు : ప్రవీణ్‌ప్రకాష్

**విజయవాడ, మే 27, ప్రభాతవార్త :** మన రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్ధీనీవిద్యార్థులకు ఉచితం ఇచ్చేందుకు గానూ మండల కేంద్రాలకు స్కూలు బ్యాగ్‌లు, పుస్తకాలు, యూనిఫాంల పంపిణీకి తగు చర్యలు తీసుకుంటున్నట్లు పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్‌ప్రకాష్ తెలిపారు. దేశవ్యాప్తంగా సాధారణ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో అంతరాష్ట్ర రాకపోకల మధ్య ఆంక్షలు ఉన్నాయని, ఎన్నికల నిబంధనలు అతిక్రమించకుండా స్కూల్‌బ్యాగ్‌లు తయారయ్యే పరిశ్రమల నుండి బ్యాగులను మండల కేంద్రాలకు పంపిణీ చేసేందుకు చర్యలు చేపట్టినట్లు ఆయన చెప్పారు. బ్యాగులను 250 ట్రక్కుల ద్వారా మన రాష్ట్రానికి తరలించటానికి ప్రణాళికలు రూపొందించామన్నారు. మండల కేంద్రాలకు చేరేందుకు ట్రక్‌లు వివిధ రాష్ట్రాల సరిహద్దులు, జిల్లాల సరిహద్దులు దాటాల్సి ఉండటంతో ఇబ్బందులు లేకుండా ప్రతి ట్రక్ డ్రైవర్‌కు అండర్‌టేకింగ్ ఇచ్చినట్లు వివరించారు. ప్రతి చెక్‌పోస్టులోనూ సదరు డ్రైవర్‌లు అండర్‌టేకింగ్ లెటర్ చూపించి గమ్య స్థానాలకు చేరేలా చర్యలు తీసుకున్నామన్నారు. నాణ్యత విషయంలో రాజీపడే ప్రశ్నేలేదని ఆయన తేల్చిచెప్పారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు యూనిఫాం, బ్యాగ్, షూస్, నోటుపుస్తకాలు పంపిణీ చేయాలని ఆయన వివరించారు.

# కళ్లు తేలేస్తున్న మీనం, డిఓతో మొప్పలాడక తేలుతున్న చేపలు

## రైతులకు లక్షల్లో నష్టం, కొల్లేరు నుండి కోస్తా వరకు చెరువులకు గండం

**ప్రభాతవార్త: నరసాపురం:** కొల్లేరు ప్రాంతం నుండి కోస్తా తీరం వరకు చేపల చెరువులకు ఎండగండం ఏర్పడింది.రెమాల్ తుఫాన్ ఆరంభం నుండి వాతావరణంలో పెనుమార్పులు వచ్చాయి. వాయగుండం ఎలా వున్నా చేపకు,రొయ్యకు మాత్రం గండం ఏర్పడింది రైతుకు తట్టుకోలేని దెబ్బ తగిలింది తాగే సోడాకన్నా చేప పదికే దొరుకుతోంది.కొన్ని చోట్ల ఈదురు గాలులతో కూడిన భారీ వర్షాలు పడితే మరికొన్ని చోట్ల చిరుజల్లులతో మబ్బులు సరిపెట్టాయి.ఆకాశంలో మబ్బులు నేలమీద మాత్రం వేడి అగ్నిగుండంగా మారి జీవరాశులను గజగజలాడిస్తోంది.ఇందులో చేపల చెరువుల పరిస్థితి మరీ దయనీయంగా మారింది.చినుకు పడితే చాలు చేపలకు ఆయుష్షు తీరుతోంది.కొల్లేరు ప్రాంతం కైకలూరు,ఆకివీడు,ఉండి ప్రాంతాల్లో చేపలు చెరువులు ఎక్కువ ఏ రకం చేప అయిన ఇక్కడ నుండి ఎక్కువుగా ఇతర రాష్ట్రాలకు ఎగుమతి అవుతుంది. చేపపిల్ల నుండి ఎగుమతి చేపవరకు కూడా ఈ ప్రాంతం ప్రసిద్ధి డెల్టా మొత్తంలో ఎగుమతి అయ్యే చేపల్లో 60శాతం ఈ ప్రాంతం నుండే ఎగుమతి అవుతాయి.లారీల పైన,రైళ్ళ ద్వారా వేల కిలోమీటర్లు చేపలు ఎగుమతి చేస్తారు.సాధారణంగా వేసవిలో ఆక్సి జన్ లోటు చెరువులకు ఉంటుంది.ఇందుకు ఎక్కడికక్కడ చెరువుల్లో ఏరియేటర్స్ ఏర్పాటు చేస్తారు.వీటితో పాటు ఆక్సి జన్ అందించే పొడర్లు వినియోగిస్తారు అయితే గత 4రోజులుగా వున్నా వాతావరణం వల్ల ఇవిఏవి చేరువులపై పనిచేయలేదు. రొయ్యల చెరువులు,చేపల చెరువులు ఆక్సి జన్ లోటుతో చేరువుల్లో సరుకు తెప్పల్లా తేలిపోయాయి.గత 2రోజుల నుండి ఈ ప్రభావం ఎక్కువుగా వుండడం వల్ల ఆకివీడు,కైకలూరు,మొగల్తూరు,నరసాపురం,భీమవరం,తాడేపల్లిగుడెం మార్కెట్లకు శీలావతి,బొచ్చా,జడ్డు వా,గడ్డి చేప,రూప్‌చంద్ చేపలు టన్నుల కొద్ది మార్కెట్‌కు చేరాయి.చేపలు మార్కెట్‌ను ముంచెత్తడంతో కిలో 10నుండి 20 లుకు అమ్ముకోవల్సి వచ్చింది. ఒక్కసారిగా వందలు టన్నులు రొయ్యాచేప రావడంతో ఐస్



కొరత కూడా తీవ్రమైంది.ఐస్ దొరక్కా చేపలను నిల్వ చేయలేక రైతులు టన్నుల కొద్ది చేపలను మురుగుకాలువల్లో పోసారు.3 నుండి 5 కిలోల చేపలు అధికంగా చనిపోయాయి. పెద్దఎత్తున రూప్‌చంద్ కూడా డ్యామేజ్ అయ్యింది.డీఓ రావడంతో ముందుగా దెబ్బతినేది రొయ్య,రూప్‌చంద్ ఎక్కువుగా వుంటుంది అత్యధికంగా మే నెలలోనే చేప ఎదుగుదల ఉంటుంది కానీ ఈసారి నీటి కొరత,వాతావరణంలో మార్పులు రేటు లేకపోవడం,ఎగుమతికి డిమాండ్ లేక ఆర్డర్‌లు దొరకపోవడంతో వేల టన్నుల్లో చేప డెల్టాలో నిలిచిపోయింది. గతంలో చేతిలో ఆర్డర్‌లు వుండేవి. సీజన్‌లో 200 నుండి 300 లారీలు బయటకు వెళ్ళేవి.ఉండి, ఆకివీడు,కొల్లేరు,కైకలూరు ప్రాంతాలలో 100 నుండి 200 ఎకరాలు ఏక చెరువులు వున్నా ప్రాంతాలు వున్నాయి వీటిల్లో ఒకేసారి 10 నుండి 20 లారీల సరుకు ఎగుమతి చేస్తారు.ఏప్రియల్ 15 నుండి సముద్రంలో వేటను నిషేదించారు ఇది జూన్ 15 వరకు ఉంటుంది. ఈ 60 రోజుల్లోను అత్యధికంగా చేపను ఎగుమతి చేస్తారు రేటు కూడా ఆమోదయోగ్యంగా వుంటుంది.అయితే గత 2 సంవత్సరాల నుండి ఆక్వాకు శని పట్టుకుని వదలడంలేదు.ఓ వైపు లీజులు,కరెంటు చార్జీలు,భారీగా పెరిగిన మేతలు,అందుబాటులో లేని డీఓపితో పాటు నీటి నాణ్యత కూడా బలహీనపడింది. మురుగు కాలువులు తవ్వకపోవడంతో డ్రైయిన్ వాటర్ పూర్తిగా కలుషితమవుతోంది.ప్రధానంగా మురుగు కాలువల్లో గుర్రపుడెక్క సమస్యతో పాటు,మొలాసిస్ రసాయనాలు,రొయ్యలు ఎగుమతి కేంద్రాల ఫ్యాక్టరీల నుండి వచ్చే రసాయనాలతో కొల్లేరు నుండి మొగల్తూరు,గొంతేరు,

కాజా,సరిపల్లి,యనమదుర్రు,నక్కల,దర్భరేవు డ్రైయిన్‌లు దుర్భరంగా మారాయి.నీటి నాణ్యత పడుపోవడంతో చెరువు అడుగుభాగంలో అమ్మోనియా కూడా విపరీతంగా పెరిగి చేపల ప్రాణంమీదకు వస్తోంది.తద్వారా ఆక్వా రైతులకు ఊపిరి ఆడడంలేదు.

2015 లో కిలో చేప రూ.100 లుకు రైతు వద్ద పలికేది,2024 లో కూడా ఇదే ధర కొన్ని సందర్భల్లో అంతకంటే హీనంగా చేపల ధరలు ఉన్నాయంటే ఆక్వా ఎంతో అడుక్కుపోయిందో బోదపడుతోంది.



నిత్యాన్నప్రసాద పథకానికి విరాళమిచ్చిన దాతలకు దుర్గమ్మ జ్ఞాపిక అందిస్తున్న దృశ్యం

# ఇంద్రకీలాద్రిలో నిత్యాన్నదాన పథకానికి విరాళం

**ఇంద్రకీలాద్రి, మే 27, ప్రభాత'వార్త' :** దుర్గమ్మ ఆలయంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి సోమవారం సికింద్రాబాద్‌కు చెందిన పి సునంద దంపతులు రు.1,00,001ల విరాళాన్ని ఆలయాధికారులకు అందించారు. వారికి దుర్గమ్మ దర్శనం ఏర్పాట్లు చేసిన అధికారులు

అనంతరం దాతలకు ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం అందించారు.

# కుక్కల దాడిలో వ్యక్తి మృతి! మరొకరికి తీవ్ర గాయాలు

**పార్వతీపురం, మే 27 ప్రభాతవార్త :** జియ్యమ్మవలస మండలం బిత్రాపాడుకు చెందిన నీరస శంకరరావు, సిర శంకరరావు అనే ఇద్దరు వ్యక్తులు బహిర్భూమికి వెళ్లగా కుక్కలు దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. తీవ్ర రక్తస్రావం కావడంతో ఈ దాడిలో ఒక వ్యక్తి మృతి చెందగా, మరోకరి పరిస్థితి విషమంగా మారిన ఘటన మన్యం జిల్లాలో చోటుచేసుకుంది.చినమేరంగి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ నీరస శంకరరావు (40) మృతి చెందాడు.

నెల రోజుల క్రితం ఈ విధంగానే ఒక వృద్ధురాలిపై కుక్కలు దాడి చేయగా ఆమె మృతి చెందింది.

# జగ్గయ్యపేటలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం అమలుపై ఆకస్మిక తనిఖీలు

## - పిడిఎస్ అధికారుల దాడులు



సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం అమలులో దుకాణాలు తనిఖీచేస్తున్న మున్సిపల్ యంత్రాంగం

**జగ్గయ్యపేట, మే 27, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో నిషేధిత ప్లాస్టిక్ ఉత్పత్తుల అమ్మకాలు, రేషన్ బియ్యం అక్రమ రవాణాలు, గోడౌన్లలో అక్రమంగా పిడిఎస్ బియ్యం నిల్వలు చేశారని సంబంధిత మున్సిపల్, రెవిన్యూ అధికారులు, సిబ్బంది సోమవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. కొన్ని సంవత్సరాల కాలంగా చట్టవ్యతిరేక పనులు కొనసాగుతున్నాయని ప్రతిపక్షాలు, సామాజిక మాధ్యమాల్లో ఆరోపణలు, ఫోటోలు, వీడియోలు హల్‌చెల్ చేసినా స్పందించని ప్రభుత్వ యంత్రాంగం తమ ఉనికి ఇంకా ఉందని నిరూపిస్తూ తనిఖీలు చేయటం పట్టణవాసుల్ని విస్మయానికి గురిచేసింది. అనధికార క్వారీల్లో ఇసుక, గ్రావెల్ మైనింగ్ చేస్తున్నా, ఖాళీస్థలాల్లో గుట్టలు గుట్టలుగా ఇసుక నిల్వచేసి పలు ప్రాంతాలకు తరలిస్తున్నా ప్రజల నుండి, పత్రికల నుండి సమాచారం అధికారులకు వెళ్ళినా దానికి ప్రత్యేక విభాగం ఉందంటూ తమ బాధ్యత లేనట్లు వ్యవహరిస్తున్న ప్రభుత్వ అధికారులు ఇంకా వారంలో ఎన్నికల ఫలితాలు రానుండగా తాము శాఖాపరమైన విధులు నిర్వర్తిస్తున్నట్లు నిరూపించుకునేందుకు సోమవారం చేసిన తనిఖీలు ముక్కున వేలేసుకునే చందాన ఉన్నాయని సిటిజనుల నుండి విమర్శలు వచ్చాయి. గోడౌన్లలో పిడిఎస్ బియ్యం నిల్వచేశారని ఫోన్ ద్వారా తహసీల్ధార్‌కు ఫిర్యాదు రావటంతో ఆర్ఐ ఆనంద్‌బాబు ఆధ్వర్యంలో సిబ్బంది పట్టణంలోని నాలుగు దుకాణాల్లో ఆరు శాంపిల్స్ సేకరించారు. ఇదిలా ఉంటే సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం అమలుపై దుకాణాలను ఆకస్మికంగా తనిఖీచేసినట్లు మున్సి పల్ కమిషనర్ మల్లేశ్వరరావు తెలిపారు.

ప్రభుత్వ ఉత్తర్వులను అనుసరించి ఇయర్ బడ్స్, ప్లాస్టిక్ జెండాలు, ప్లాస్టిక్ మిఠాయి కర్రలు, బెలూన్ల కోసం వాడే ప్లాస్టిక్ కర్రల వాడకం రద్దు చేయటం జరిగిందని, 120 మైక్రాన్ల కంటే తక్కువ మందం కలిగిన ప్లాస్టిక్ కవర్లను ప్రభుత్వం రద్దుచేసిందని ఆయన తెలిపారు. ఈక్రమంలో భాగంగానే తనిఖీలు చేపట్టినట్లు చెప్పారు. అయితే తనిఖీల్లో పట్టుబడిన వాటి గురించి, జరిమానాలు విధించిన వివరాల గురించి మాత్రం వెల్లడించలేదు మరి !

# కోర్టులోనే కన్నీటిపర్యంతమైన ఎంపి స్వాతిమలివాల్

**న్యూఢిల్లీ, మే 27 :** రాజ్యసభ ఎంపీ స్వాతి మలీవాల్ ఢిల్లీలోని హజారీ కోర్టులో కన్నీటి పర్యంతమయ్యారు. తనపై ఆప్ పెట్రోల్ ఆర్మీ తీవ్రస్థాయిలో దుష్ప్రచారం చేస్తోందని వాపోయారు. ఓ యూట్యూబర్ విషయాన్ని ఆమె ప్రస్తావించారు. యూట్యూబ్ కారణంగా తనకు బెదిరింపు వస్తున్నాయంటూ న్యాయస్థానానికి ఫిర్యాదు చేశారు. ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ సహాయకుడు భిభవ్‌కుమార్ బెయిల్ పిటిషన్‌పై నేడు హజారీ కోర్టులో విచారణ జరిగింది. ఈ సందర్భంగా అతడి లాయర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నివాసంలో సీసీ కెమెరాలు లేని ప్రదేశాన్ని ఎంచుకొని అక్కడే దాడి జరిగినట్లు మహిళా ఎంపీ చెబుతున్నారని ఆరోపించారు. అక్కడ రికార్డింగ్ సాధనాలు లేవన్న విషయం ఆమెకు తెలుసునన్నారు. మే 13న ఆమె సీఎం ఇంట్లోకి అనుమతి లేకుండా ప్రవేశించడం అతిక్రమణే అని కోర్టుకు వెల్లడించారు. ఎంపీ అయినంత మాత్రాన ముఖ్యమంత్రి ఇంట్లోకి ఆ రకంగా ప్రవేశించే అనుమతి ఇచ్చినట్లు కాదన్నారు. ఉద్దేశపూర్వకంగా ఆమె సమస్యలు సృష్టించారని చెప్పారు. ఈ ఆరోపణలను విన్న మలీవాల్ ఒక్కసారి కన్నీటి పర్యంతమయ్యారు. ఇక వాదనలు వినిపించే సమయంలో ఆమె పలుఅంశాలను కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. తాను పోలీసులకు ఫిర్యాదు చేసిన నాటి నుంచి బీజేపీ ఏజెంటని ప్రచారం చేస్తున్నట్లు తెలిపారు. ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన ట్రోల్ ఆర్మీ తనను వేదిస్తోందని పేర్కొన్నారు. వరుసగా ప్రెస్‌మీట్లు ఏర్పాటు చేసి దుష్ప్రచారం చేస్తున్నారని చెప్పారు. భిభవ్‌కుమార్ సామాన్యవ్యక్తి కాదని గుర్తు చేశారు. గతంలో ఆప్ వాలంటీర్‌గా



పనిచేసిన ఓ యూట్యూబర్ తనపై ఏకపక్షంగా ఓ వీడియో పోస్టు చేసిన నాటి నుంచి అత్యాచారం, హత్య బెదిరింపులు వస్తున్నాయని వెల్లడించారు. భీభవ్ కుమార్‌కు బెయిల్ ఇస్తే తనకు, తన కుటుంబానికి ప్రమాదం పొంచి ఉంటుందని పేర్కొన్నారు.ఇక మలీవాల్ స్పందిస్తూ బిభవ్‌కుమార్ వాదన ప్రకారమే సీఎం నివాసంలోకి ఆమె చొరబడి ఉల్లంఘులకు పాల్పడితే నాడే ఎందుకు ఫిర్యాదు చేయలేదని ప్రశ్నించారు. మరోవైపు ఢిల్లీ పోలీస్ కౌన్సిల్ కూడా మలీవాల్ వాదనను బలపర్చేలా స్పందించింది. 'ఆమెను కేజ్రీవాల్ అక్కడ వేచి ఉండాలని సూచించినపుడు నిబంధనలు ఉల్లంఘించినట్లు ఎలా అవుతుంది. భిభవ్ కుమారే ఉల్లంఘనలకు పాల్పడ్డార్లు అని తెలిపింది. వాదనలు విన్న న్యాయస్థానం బెయిల్ పిటిషన్‌ను రిజర్వులో పెట్టింది.యూట్యూబర్ ధ్రువ్‌రాథీ తనకు వ్యతిరేకంగా సోషల్ మీడియాలో వీడియోలను పోస్టు చేసినప్పటి నుంచీ బెదిరింపులు మరింత ఎక్కువయ్యాయని స్వాతి ఆరోపించారరు. 'స్వతంత్ర జర్నలిస్టులమని చెప్పుకొనే ఇలాంటి వ్యక్తులు ఆప్ ప్రతినిధుల్లా ప్రవర్తించడం సిగ్గుచేటు.

వార్త

అవసరానికి ఆదుకొనే స్నేహితులుండటం అదృష్టం.
అసలు స్నేహితుల అవసరం రాకపోవడం
ఇంకా అదృష్టం.

-ఆస్కార్‌వైల్డ్

# మోసాల వలయంలో యువత

యువతే జాతి పురోగతికి మూలాధారం. నేటి యువకులే రేపటి దేశభవిత నిర్ణేతలు. యువజన శక్తియుక్తులే దేశాభివృద్ధికి బాటలంటూ ఉపన్యాసాలు ఇస్తూ కోట్లాది రూపాయలు వారి సంక్షేమం, అభివృద్ధికోసం వెచ్చిస్తున్నట్లు ప్రకటిస్తున్నా ఆశించిన ఫలితాలు కన్పించడంలేదు. యువజనుల్లో రోజురోజుకు నిరుత్సాహం పెరిగిపోతున్నది. నిరక్షరాస్యులైన యువతీయువకులే కాదు. ఉన్నత చదువులు అభ్యసించిన వారు కూడా నిరాశనిస్పృహలకు లోనవుతున్నారు. పట్టణాల్లో నగరాల్లో ఉన్న యువతీయువకుల పరిస్థితి ఇందుకు మినహాయింపుకాకపోయినా దేశప్రగతికి పట్టుగొమ్మలైన గ్రామీణ ప్రాంతంలో ఉన్న యువత పరిస్థితి రానురాను అత్యంత దయనీయంగా తయారవుతున్నది. చదివిన చదువుకు తగ్గట్టు ఉపాధి దొరక్కపోయినా జీవించేందుకు అవసరమైన కనీస సంపాదనకు సైతం నోచుకోని దుర్భర పరిస్థితుల్లో కొట్టుమిట్లాడుతున్నారు. డిగ్రీ, పోస్టుగ్రాడ్యుయేట్ చేసి గ్రామాల్లో రోజువారీ వ్యవసాయ కూలీకి వెళ్లలేక, ఒకవేళ వెళ్లినా అలవాటు లేని కష్టం చేయలేక, దేశంలో కోట్లాదిమంది యువతీయువకులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీకావు. నగరాలకు చేరుకొని అర్థాకలితో జీవనం గడుపుతూ పోటీ పరీక్షలకు తయారవుతున్న విద్యార్థుల పరిస్థితి వర్ణనాతీతంగాఉంది. పనిచేసే శక్తి ఉంది. ఉన్నంతలో కొద్దోగొప్పో మేధాశక్తి ఉంది. సంఘంలో తనకు ఒక స్థానం కల్పించుకోవాలనే తపన ఉంది. అయినా ఏ ఆధారం లేక నిరుత్సాహంతో, అర్థాకలితో అసంతృప్తితో అల్లాడిపోతున్నారు. ఏ చిన్న ఆధారం దొరికినా కష్టపడి పనిచేయడానికి వెనుకాడడం లేదు. ఇకపోతే మెడికల్, ఇంజినీరింగ్ లాంటి ప్రొఫెషనల్ కోర్సులుచేసిన మెరికల్లాంటి యువతీయువకులు దేశాలబాట పడుతున్నారు. లక్షలాది రూపాయలు ప్రజాధనంతో చదువుకున్నామని వారికి తెలుసు. ఇక్కడ ప్రజల డబ్బుతో చదివి ఈ ప్రాంత ప్రజలకు సేవలు అందించాల్సిన యువతరం ఏదోరకంగా విదేశాలకు వెళ్లి తమ విజ్ఞానాన్ని మరింత పెంపొందించుకొని అక్కడ ప్రజలకు సేవలు అందించడానికి ఆరాటపడుతున్నారు. ఇలా విదేశాలకు వెళ్తున్నవారిలో ప్రపంచంలో భారతదేశం అగ్రస్థానంలో ఉంటే తెలుగు రాష్ట్రాలు మొదటివరుసలో ఉన్నాయని చెప్పొచ్చు. 2022-23లో దేశ, విదేశాల నుంచి అమెరికాకు దాదాపు పది లక్షల మందికిపైగా వెళ్లితే అందులో భారత్ నుంచి సుమారు రెండులక్షల ఎనభైవేల వరకు ఉండవచ్చునని అధికార గణాంకాలే వెల్లడిస్తున్నాయి. నిన్న, మొన్నటి వరకు అమెరికా విశ్వవిద్యాలయంలో ఉన్నత చదువుల కొరకు వెళ్తున్న విద్యార్థుల్లో అగ్రస్థానంలో చైనా ఉన్నా ప్రస్తుతం పరిస్థితులు మారాయి. చైనా నుంచి వచ్చేవారి సంఖ్య తగ్గింది. భారత్ ఆస్థానానికి చేరుకునే అవకాశాలు కన్పడుతున్నాయి. విదేశాల్లో ఉన్నత విద్యాభ్యాసానికి ఆంగ్ల అర్హతపరీక్ష ట్రోఫెల్‌కు హాజరయ్యే వారి సంఖ్య విపరీతంగా పెరుగుతుంది. 2017 నుంచి 2022 వరకు ఆరేళ్ల కాలంలో ముప్పైలక్షల మందికిపైగావిదేశాల్లో ఉన్నత విద్యకోసం తరలివెళ్లారని కేంద్ర ప్రభుత్వ లెక్కలే స్పష్టం చేస్తున్నాయి. ఇదేస్థాయిలో పెరిగితే 2025 సంవత్సరంలోనే దాదాపు ఇరవై లక్షల మందికిపైగా భారతీయ విద్యార్థులు విదేశాలకు వెళ్తారని అంచనాలు వెలువడుతున్నాయి. వీరంతా ఉన్నత విద్యకో సమేకాదు చిన్నచిన్న ఉద్యోగాలు చేసుకుంటూ తల్లిదండ్రులకు భారం కాకుండా అక్కడ కాలంగడుపుతున్నారు. విద్య పూర్తిఅయిన తర్వాత కూడా అక్కడే ఏదో చిన్నోచితక కొలువు సంపాదించుకుని జీవనం సాగించేందుకు తపన పడుతున్నారు. మరొకపక్క భారత్ నుండి యువ తను ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ దళారులు మోసంచేసి తీసుకువెళ్లి వారితో సైబర్ నేరాలు చేయిస్తున్న ఉదంతం ఒకటి ఇటీవల బయట పడింది. ఎంతో కాలంగా ఆడపా దడప జరుగుతున్నా ఈసారి పెద్ద ఎత్తున తెలుగు రాష్ట్రాల నుంచి కూడా యువతను దగాచేశారు. ఇటీవల తెలంగాణ అటు ఆంధ్రప్రదేశ్ నుంచి తొమ్మిదివందల యుఎస్ డాలర్ల వేతనంతో కొలువులు ఇప్పిస్తామని ఒక ముఠా దాదాపు మూడువందల మందికిపైగా యువకులను కాంబోడియా తీసుకుపోయారు. అక్కడకు వెళ్లిన తర్వాతకానీ సైబర్ నేరస్తుల ముఠాల చేతిలో బందీలుగా మారామని తెలుసుకోలేకపోయారు. సిరిసిల్లకు చెందిన ఒక విద్యార్థి ఎలాగో బయటపడి అక్కడి రాయబార కార్యాలయానికి ఫిర్యాదుచేశాడు. వారి సహకారంతో భారత్‌కు రాగలిగారు. అదే క్యాంప్‌లో తెలుగువారితోసహా దాదాపు మూడువందల మందికిపైగా భారతీయ యువకులున్నట్లు వెలుగు చూసింది. ఇటీవల వారంతా తెగించి శిబిరాలనుంచి బయటకు వచ్చి కాంబోడియాలో ఆందోళన నిర్వహించారు. దీంతో అధికారులు జోక్యం చేసుకొని నాలుగు రోజులక్రితం విశాఖ పట్టణానికి చెందిన ఇరవై నాలుగు మంది యువకులను తిరిగి స్వస్థలానికి పంపించారు. అక్కడ ఇంకా క్యాంపులున్నాయని, ఎంతో మంది భారతీయ యువకులు బందీలుగా ఉన్నారని సమాచారం. తెలంగాణ స్టేట్‌సైబర్ సెక్యూరిటీ బ్యూరో కేసునునమోదు చేసు కొని దర్యాప్తు ప్రారంభించింది. దర్యాప్తులో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. భారీ ఎత్తున ఈ దగా జరుగుతోందని ఐదువందల కోట్ల రూపాయలకు పైగా నిరుద్యోగుల నుంచి కొల్లగొట్టి ఉండవచ్చునని అంచనా వేస్తున్నారు. ఈ మోసాలపై దేశవ్యాప్తంగా ఫిర్యాదులు అందడంతో కేంద్ర హోంశాఖ విదేశీవ్యవహారాల శాఖ ఇండియన్ సైబర్ కోఆడినేషన్ సెంటర్ తదితర విభాగాలు దీనిపై ప్రత్యేక దృష్టిపెట్టాయి. ఇలాంటి సంఘటనలు యువజనుల్లో నిరుత్సాహం పెంచుతున్నాయి. ఇప్పటికైనా పాలకులు కళ్లుతెరవాలి. యువజనుల్లో ఆత్మవిశ్వాసం పెంచాలి. అందుకు అవసరమైన చర్యలన్నీ చేపట్టాలి.

ఏదైనా ఒక లక్ష్యంతో గట్టిగా కృషి చేస్తే ప్రతి వ్యక్తికీ నేడు కాకపోయినా రేపైనా విజయావకాశం వచ్చి తీరుతుంది.




షేక్ స్పియర్

గొప్ప వ్యక్తులు ఆశయాల కోసం జీవిస్తే దుర్భరులు ఆశల కోసం జీవిస్తారు.



సర్వేపల్లి రాధాకృష్ణ

# ప్రజావాక్కు



## ఆకలి కష్టాలు

ప్రపంచ ప్రసిద్ధిగాంచిన తిరుమల తిరుపతి దేవస్థానం వేచియుండే గది 1లో అన్నప్రసాదం అందించే సిబ్బంది కాలహరణంతో, భక్తుల దగ్గర గొడవలతో చాలా మందికి ప్రసాదం అందట్లేదు. ముఖ్యంగా వృద్ధులకు, స్త్రీలకు, పిల్లలకు అన్నప్రసాదం పాలు ఆలస్యం చేయకుండా చాచిన చేయికి అందిస్తే అందరికి దొరుకుతుంది. తోపులాట, గొడవలు, తగ్గుతాయి. ఆలయ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటే కంపార్టుమెంట్‌లలో స్వామిదర్శనం కోసం వేచియుండే అందరి ఆకలి తీర్చినవారవుతారు. పర్యవేక్షకుల తోపాటు ఇద్దరు గార్డులను నియమిస్తే చాలావరకూ క్యూలైన్‌లు అదుపులోకొస్తుంది.

-ఆర్.వెంకటేష్ చరణ్, బెంగళూరు

## ప్రజల పొదుపు రేట్ పెరగాలి

నిజమే ఇప్పుడు కావాల్సింది నిజమైన ఆర్థికఅభివృద్ధి అంటే దేశ ప్రజల తలసరి ఆదాయంతోపాటు సమ్మిళిత మానవ వనరులఅభివృద్ధిఅంటే విద్యవైద్యం పౌష్టికాహారంతో కలగలిపిన వృద్ధి. మరి ఇది మూల పెట్టుబడి వృద్ధితో మాత్రమే వస్తున్నది. అందువల్ల ప్రజల పొదుపు రేట్‌పెరగాలి. అంటే ప్రజలు ఉపాధిలో నిమగ్నం కావాలి. ఉపాధి రావాలి అంటే మార్కెట్‌కు అనుగుణమైన కోర్సుల రూపకల్పన అవసరం. అంతమాత్రమే కాదు. సమగ్ర అభివృద్ధి ధ్యేయంగా సామాజిక సమానత్వం దిశగా పాలసీలు రూపకల్పన అవసరం. ఇప్పుడు మాత్రమే ఆర్థికాభివృద్ధితో కూడిన నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుంది.

-భారత అవినాష్, జనగామ

## నియంత్రణ లేని పుస్తకాల ఫీజు

త్వరలో విద్యాసంవత్సరం ప్రారంభం అవుతుంది. కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలల్లో ప్రవేశాలకోసం ప్రచారం, ప్రవేశాలు, ఫీజువసూలు ప్రారంభమైంది. ఫీజులు పట్ల నియంత్రణ లేకపోవడం వల్ల మధ్యతరగతి తల్లిదండ్రులు ఆర్థికంగా నష్టపోయే అవకాశంఉంది. ఫీజులతోపాటు పుస్తకాల ఫీజు భారీగా వసూలు చేయడం చాలా అన్యాయం. అవసరం లేని పుస్తకాలను ప్రైవేట్ పబ్లికేషన్స్, నోట్స్‌ల పేరుతో పుస్తకాలు ధరకు రెట్టింపు ధరగా చేసి కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలలో దోపిడీ జరుగుతుంది. 'బుక్ ఫీజు' పేరుతో భారీగా వసూలు చేస్తున్న విధానాన్ని అరికట్టాలి.

-బి. సురేష్, అరసవెల్లి, శ్రీకాకుళంజిల్లా

## పుస్తక పఠనంపై ఆసక్తి పెంచాలి

ఈ వేసవి సెలవుల్లో కొంత సమయం పుస్తకాలు చదవడానికి కేటాయించడం మానసిక ఆనందానికి, వ్యక్తిత్వ నిర్మాణానికి, జ్ఞానాన్వేషణకు దోహదపడుతుంది. హైస్కూల్ స్థాయి నుంచి ఎవరైనా ఓ మంచి సైన్స్ పుస్తకం చదవాలనుకుంటే ఎ బ్రీఫ్ హిస్టరీ ఆఫ్ టైమ్ తెలుగులో కాలం కథ పేరుతో విశ్వవిఖ్యాత ఖగోళ భౌతిక శాస్త్రవేత్త స్టీఫెన్ హాకింగ్ రాసిన పుస్తకం మనల్ని విజ్ఞాన ప్రపంచంలో విహారింపచేస్తుంది. విశ్వఆవిర్భావ రహస్యాలు, గ్రహాలు ఏర్పాటుతోపాటు టాలెమీ భూకేంద్రక సిద్ధాంతం నుంచి నేటి ఆధునిక ఐన్‌స్టీన్ ద్రవ్యశక్తి తుల్యతా సమీకరణం వరకు కాలపరిణామంలో ఫిజిక్స్ సిద్ధాంతాలన్నీ అందరికి అర్థమయ్యే భాషలో వివరించడం జరిగింది. వీల్‌చైర్‌కే తన జీవితం పరిమితమైనా ఈశతాబ్దపు అత్యున్న త శాస్త్రవేత్తగా ఎదిగిన హాకింగ్ జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకం.

-ఫిజిక్స్ అరుణ్‌కుమార్, నాగర్ కర్నూల్

## దూరదర్శన్లో ఎఐ యాంకర్లు

కృత్రిమ మేధకాలం నడుస్తున్న తరుణంలో దూరదర్శన్ కీలక నిర్ణయంతీసుకుంది. రైతులకోసం ప్రత్యేకంగా నడుస్తున్న ప్రత్యేక ఛానల్ డిడి కిసాన్‌లో మే 26 నుంచి ఇద్దరు కృత్రిమ మేధ యాంకర్లను ప్రవేశపెట్టనుంది. ఎఐక్రిష్, ఎఐ భూమి పేరిట ఈ టీవీ యాంకర్లు రానున్నారు. దేశంలో ఎఐ యాంకర్లు కలిగి ఉన్న తొలిప్రభుత్వ టీవీఛానల్‌గా డిడికిసాన్ గుర్తింపు పొందనుంది. యాంకర్లు ఎఐ అనుసంధాన కంప్యూటర్లు మనుషుల వలనే పనిచేస్తాయి. ఈయాంకర్లు 365 రోజులు 24 గంటలు నిరంతరాయంగా 50 భారతీయ, విదేశీ భాషలలో వ్యవసాయ సంబంధిత, ధాన్యంధరలు, వాతావరణం, రైతులకు ప్రభుత్వం అందిస్తున్న వివిధ పథకాల సమాచారాన్ని అందచేస్తాయి. వేగంగా అభివృద్ధి చెందుతున్న కృత్రిమ మేధ పరిజ్ఞానాన్ని దూరదర్శన్ కిసాన్ ఛానల్ అందిపుచ్చుకోవడం సంతోషకరం.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## పౌష్టికాహార లోపం

గత ఏడేళ్లుగా, గిరిజనులు ప్రభుత్వ నిర్లక్ష్య విధానాల కారణంగా తీవ్రమైన పోషకాహార లోప సమస్యను ఎదుర్కొంటున్నారు. భారతదేశంలోని 47 లక్షల మంది గిరిజన పిల్లలు తీవ్రమైన పోషకాహార లోపంతో బాధపడుతున్నారని ఐక్యరాజ్యసమితి తాజా నివేదిక తెలియచేస్తోంది. ఇది వారి మనుగడ, అభివృద్ధి, అభ్యాసం, ఉత్పాదకతను తీవ్రంగా ప్రభావితం చేస్తుంది.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలర e-mail: editpage@vaartha.com

# ప్రజాస్వామ్యానికి ఎన్నికలే పునాది

**అలవాటుగా ఓట్లు వేయకూడదనుకున్న వారి ప్రవృత్తిని మార్చాల్సిన బాధ్యత అధికారంలో ఉన్న పాలకులదే కాదు ప్రతిపక్షాలది కూడా. బాధ్యతగా ఓటు హక్కును వినియోగించుకోవడం అలవాటు చేయాలి. చట్టప్రకారం చర్యలు అలాంటి వారి మీద తీసుకోవాల్సిన అవసరం లేదు. కానీ కొన్ని సౌకర్యాలు ఓట్లు వినియోగించుకోని వారికి తగ్గించే విధానం ప్రవేశపెట్టే ఓటర్ల సంఖ్య ప్రతి ఎన్నికకూ పెరగడంతోపాటు, ఓటు పవిత్రతను ప్రతి పౌరుడికీ తెలియచేసినట్లవుతుంది. ఆన్‌లైన్ ఓటింగ్, పోస్టల్ బ్యాలెటు, ఉద్యోగస్థులు ఉండే చోటనే ఓట్ల పోలింగ్ లాంటివి మనదేశంలో ఆలోచించవచ్చు. కానీ వాటి దుర్వినియోగం అపరిమితంగా ఉంటుంది. అంతకంటే క్రమపద్ధతిలో ఓటింగ్ పోలింగ్ బూతులలో జరగటమే మేలు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్స్ (ఇ.వి.యం) వచ్చిన తర్వాత రిగ్గింగ్ లాంటివి తక్కువయ్యాయి. ఓటింగ్ నమోదు పద్ధతి మీద నమ్మకం పెరిగింది.**



రావులపాటి సీతారాంరావు

ఎవరెన్ని చెప్పినా ఈ సార్వత్రిక ఎన్నికలలో మహిళలు, బహుజనులు, అన్నివర్గాలకు చెందిన అభ్యర్థులు ఎంత సఖ్యతతో విజయం సాధిస్తారో ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాతనే తెలుస్తుంది. ఎన్ని గొప్పలు చెప్పుకున్నా ప్రజాస్వామ్యంలో కేవలం రెండు, మూడు పెద్ద కులాలు బహుళ సంఖ్యలో గెలిచి అధికారంలోకి వచ్చినప్పుడు ఈ దేశంలో, రాష్ట్రాలలో ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టాం అని చంకలు గుద్దుకుంటే ప్రయోజనం లేదు. అన్నివర్గాల ప్రతినిధులు అసెంబ్లీలో, పార్లమెంటులో కనపడితేనే ప్రజాస్వామ్యం బతికి బట్టకట్టినట్లుగా భావించాలి. గణాంకాలలోకి పోవటం లేదు. ఎందుకంటే అవి ప్రజాస్వామ్యవాదులను మరింత నిరుత్సాహానికి గురిచేస్తాయి. ఆడవారు సీట్లు పొందుతున్నారంటే పెద్దకులాలకు చెందినవారే. మహిళలకు అంతమాత్రాన పెద్దపీట వేసామని ఏ పార్టీ చెప్పుకున్నా, అది పరిగణనలోకి తీసుకోవడం వల్ల ప్రయోజనం లేదు. వెనుకబడిన వర్గాల వారిని ఈసారి ఎక్కువ సంఖ్యలో ఎన్నికలలో నిలబెట్టామని ఏ పార్టీ చెప్పుకున్నా అవి రిజర్వేషన్లకు లోబడి ఇచ్చినవే అని గుర్తుచేయక తప్పదు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు కూడా రిజర్వేషన్ల వల్లనే కొంతవరకు ప్రాతినిధ్యం లభిస్తున్నది. నిజానికి సెక్యూలర్‌గా రాజ్యాంగం నిర్దేశించినప్పటికిని కొన్ని వర్గాలకు రిజర్వేషన్లు లేవు కూడా! ఓట్ల కోసం ప్రతిపార్టీ, వారిని పరిగణనలోకి తీసుకొని సీట్లను పంచుతున్నమాట నిజం. అంతేకానీ సమాజంలోని ప్రతి వర్గానికి ప్రాతినిధ్యం కల్పించాలన్న కనీస మౌలిక సూత్రాన్ని గుర్తించకపోవడం, అందరూ ఆలోచించక తప్పదు. ఇది నాదేశం, ఇది నా రాష్ట్రం అన్న భావన ఎప్పుడు కలుగుతుందంటే చట్ట సభలలో అన్ని వర్గాలకూ సరైన ప్రాతినిధ్యం లభించినప్పుడే. అనేక కారణాల వల్ల ముఖ్యంగా రాజకీయ పలుకుబడి, ఆర్థిక స్థితిగతులు, వెనుకబడినతనం, ముఠాతత్వం, పెత్తందారీతనం, ఇంకా సమాజంలో భాగంగా ఉండటం చేత ఎన్నికలలో దేశమంతటా పోలింగ్ తక్కువగా జరుగుతున్నది. ప్రతి ఎన్నికకూ ఓటర్లు తమ ఓట్లను నమోదు చేసుకోవడం పలచబడుతున్నది. విద్యార్జన పెరిగినా ఈ నిష్పత్తి పెరగడంలేదు. విపరీతమైన పరిస్థితులు రాష్ట్రంలోనో దేశంలోనో ఏర్పడినప్పుడే ఓటర్లు బారులుతీరి ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు. ఇది ఎవరూ కాదనలేని నిజం. 2024 ఎన్నికలలో కూడా ఇప్పటివరకూ జరిగిన ఫేజ్‌లలో పోలింగ్ శాతం 70 శాతం లోపే దేశమంతటా ఉందని ఎలక్షన్ కమిషన్ చెప్పటం గమనార్హం. 1957 నుంచి 2019 మధ్యలో జరిగిన లోక్‌సభ ఎన్నికలలో ఓటర్లు పాల్గొనటం గణనీయంగా తగ్గింది. బాగా పట్టుదలలు పార్టీలలో పెరిగినప్పుడే ఓటర్ల సంఖ్య పెరగడం గమనార్హం. పదవిలో ఉన్నవాడిని దించేందుకు ఓట్ల సంఖ్యను పెంచటాన్ని ఓటర్లు ఎక్కువగా పాల్గొని, బూతుల దగ్గర క్యూలు కడుతున్నారు. పోటీ పెద్దగాలేని చోట తామంతట తాము వచ్చి ఓటుహక్కును వినియోగించుకొనే అలవాటు ఇంకా మనకు అబ్బకపోవడం విచారకరం. ఎన్నికలు



ప్రజాస్వామ్యానికి పునాది. బాధ్యత వహించే ప్రతినిధులను ఎన్నుకోవడం ప్రజాహక్కు. క్రమేపీ లిటరసీ బాగా పెరిగింది ని మురిసిపోతున్న మనదేశంలో ప్రజాస్వామ్యంలో ఓటు విలువను, ప్రతినిధుల బాధ్యతలను పాలకుల సుపరిపాలనా దక్షతనూ పక్కకు నెట్టేస్తున్నామా అన్న ఆలోచన బాధాకరంగా ఉంది. 2024లో ఎన్నికల్లో ఓటర్లు తక్కువగా పాల్గొనడానికి బహుశ మండిపోతున్న ఎండలు, కోవిడ్ ఎఫెక్టు, ఉద్యోగానికి దుమ్మాకొట్టడం ఇష్టం లేకనో, అన్నిటినీ మించి ఓటర్లు నిరాసక్తత కారణాలుగా చెప్పుకోవచ్చు. ఫలానా పార్టీ ఎట్లయినా గెలుస్తుంది. ఓటు వేయడం అనవసరం అన్న ఆలోచన కూడా ఓటర్ల నిరాసక్తతకు కారణం కావచ్చు. ధరల పెరుగుదలను ప్రొటెస్టు చేసే విధంగా, ఓటర్లు భావించారేమో. ఎలక్షన్ల ముందు చేసే సర్వేలు కూడా ఓటర్లను అయోమయానికి గురిచేసి వారి ఓటు వినియోగపు ఆలోచన మీద ప్రభావం చూపుతున్నాయి. కాంగ్రెసు పార్టీకి మన దేశంలో వారికున్న సాంప్రదాయ ఓటు బ్యాంకుకు గండిపడడంతో అప్పటి కాంగ్రెసువాదులు పోలింగ్‌లో పాల్గొనటం తక్కువయింది. కానీ పెన్షన్లు పొందే వృద్ధులు, వికలాంగులు, మహిళలు, ఎక్కువ సంఖ్యలో పాల్గొనటం, తాయిలాల ప్రభావంగా చెప్పుకోవచ్చు. ముఠా కక్షల వల్ల రాయలసీమ లాంటి ప్రాంతాలలో ఊళ్లకు ఊళ్లు ఎన్నికలను బహిష్కరించేవి! నక్సలైట్ల బహిష్కరణతో కొన్ని గ్రామాలు ఎన్నికలలో పాల్గొనకపోయేవి. కానీ ఇప్పుడు అలాంటి పరిణామాలు కనపడకపోవడం సంతోషకరంగా భావించాలి. అలవాటుగా ఓట్లు వేయకూడదనుకున్న వారి ప్రవృత్తిని మార్చాల్సిన బాధ్యత అధికారంలో ఉన్న పాలకులదే కాదు ప్రతిపక్షాలది కూడా. బాధ్యతగా ఓటు హక్కును వినియోగించుకోవడం అలవాటు చేయాలి. చట్టప్రకారం చర్యలు అలాంటి వారి మీద తీసుకోవాల్సిన అవసరం లేదు. కానీ కొన్ని సౌకర్యాలు ఓట్లు వినియోగించుకోని వారికి తగ్గించే విధానం ప్రవేశపెట్టే ఓటర్ల సంఖ్య ప్రతి ఎన్నికకూ పెరగడంతోపాటు, ఓటు పవిత్రతను ప్రతి పౌరుడికీ తెలియచేసినట్లవుతుంది. ఆన్‌లైన్ ఓటింగ్, పోస్టల్ బ్యాలెటు, ఉద్యోగస్థులు ఉండే చోటనే ఓట్ల పోలింగ్ లాంటివి మనదేశంలో ఆలోచించవచ్చు కానీ వాటి దుర్వినియోగం అపరిమితంగా ఉంటుంది. అంతకంటే క్రమపద్ధతిలో ఓటింగ్‌పోలింగ్ బూతులలో జరగటమేమేలు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్స్ (ఇ.వి.యం) వచ్చిన తర్వాత రిగ్గింగ్ లాంటివి తక్కువయ్యాయి. ఓటింగ్ నమోదు పద్ధతి మీద నమ్మకంపెరిగింది. అయితే వి.వి.పాడ్ సౌకర్యం కొందరికే అర్థం అవుతుండటం వల్ల ముఖ్యంగా గ్రామస్థులలో పాత పద్ధతే మేలు అన్నఆలోచన కూడాఉంది. కానీ మన దేశంలో ఇ.వియంకు క్రమేపీ ఓటర్లు అలవాటు పడుతున్నారు. మళ్లీ పాతపద్ధతి పునరుద్ధరించాల్సిన అవసరం ఎంత మాత్రం లేదు. ఏవిధంగా ఇప్పుడున్న ఓటింగ్ విధానాన్ని మరింత మెరుగుపర్చాలన్న ఆలోచనే చేయాలి. వృద్ధులకు ముఖ్యంగా 85 సంవత్సరాలు పైబడిన వారికి ఇంటిదగ్గరే ఓట్లు పోల్ చేసుకోవడం అనేది మంచి పరిణామం! పోలింగ్ బూతుల్లోకి ఓటు వినియోగం చేసుకొనే ఓపిక చాలా మంది వృద్ధులకు తక్కువగా ఉంటుంది. అందుకనే ఈ ఎన్నికలలో ఈపద్ధతిని అలాంటి వారు సద్వినియోగపర్చుకుంటున్నారు. ఓటర్లు పోలింగ్ ప్రదేశాలకు వెళ్లడానికి ప్రభుత్వమే రవాణా సౌకర్యం కల్పించాలి. ఎన్నో ఉచితాలు తాయిలాలుగా చూపిస్తున్న ఈకాలంలో ఆమాత్రం సౌకర్యం ఓటర్లకు కల్పించడం ఒక బాధ్యతగా ఎందుకు ఆలోచించడం లేదో అర్థం కావడం లేదు. ఓట్ల పండుగగా భావించిన సాంప్రదాయం పోనివ్వకూడదు. ఓట్లు దండగ అన్న ఆలోచనకు తావీయకూడదు. ఎన్ని ఇబ్బందులున్నా, ఎన్ని ప్రతికూల పరిస్థితులున్నా మనదేశంలో ప్రజాస్వామ్యం పరిఢవిల్లడానికి కారణం ప్రతి అయిదు సంవత్సరాలకు జరిగే ఎన్నికల వల్లనే. •

# రైతులు వ్యవసాయాన్ని వదిలేస్తే ఆహార సంక్షోభమే

సి.ఎన్.మూర్తి

మనదేశంలో రాజకీయ నాయకుడి కొడుకు రాజకీయ నాయకుడు అవుతున్నాడు. డాక్టర్ కొడుకు డాక్టర్ అవుతున్నాడు. లాయర్ కొడుకు లాయర్ అవుతున్నాడు. యాక్టర్ కొడుకు యాక్టర్ అవుతున్నాడు. ఇలా వృత్తిపరంగా తండ్రులకు కొడుకులు అందివస్తూ వారి తండ్రుల వృత్తులలోనే స్థిరపడుతున్నారు. కానీ రైతు కొడుకు ఎందుకు రైతు అవటం లేదు? ఇది లక్షడాలర్ల ప్రశ్న? రైతులు వ్యవసాయాన్ని వదిలేస్తేఆహార సంక్షోభమే. దేశరక్షణ విషయంలో తన ప్రాణాలు ఏ క్షణమైనా పోతాయని తెలిసి విధి నిర్వహణ చేసేవాడు సైనికులైతే దేశ ప్రజలకు పట్టెడన్నం పెట్టే విషయంలో ప్రకృతి వైపరీత్యాలు, ప్రభుత్వ విధానాల వల్ల తాను తీవ్రంగా నష్టపోతున్నానని తెలిసికూడా వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి నష్టపోతున్న వారు రైతులు. అటు దేశరక్షణలో సైనికులు, ఇటు ఆహార ధాన్యాల ఉత్పత్తుల విషయంలో రైతులు తమ విధి నిర్వహణను నిర్వర్తించకపోతే భవిష్యత్‌ను ఊహించుకోలేం. ఈ ఇరువురు వారి విధులను నిర్వర్తించకపోతే ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని దినదిన గండంగా రోజు వెళ్లబుచ్చుతూ ఆహారం కోసం అలమటించే పరిస్థితులు ఎదురవుతాయి. అందుకే మన మాజీ ప్రధాని లాల్ బహుదూర్ శాస్త్రి జైజవాన్, జై కిసాన్ అనే నినాదాన్ని ఇచ్చారు. ఇంతకీ రైతులు వ్యవసాయం చేసేందుకు విముఖత చూపడానికి కారణాలు విశ్లేషిస్తే ప్రకృతి వైపరీత్యాలు, ప్రభుత్వ విధానాలు తగిన గిట్టుబాటు ధర లభించకపోవడం, రియల్ ఎస్టేట్ పేరుతో కమతాల సాగువిస్తీర్ణం తగ్గిపోవడం, తదితర కారణాలవల్ల రైతులు వ్యవసాయం చేసేందుకు ఆసక్తి కనబర్చడం లేదు. వ్యవసాయంలోనే సాయం ఉంది. ఇంగ్లీషుప్రకారం అగ్రికల్చర్‌లో కల్చర్ ఉంది. ఈరెండు మాటల ప్రకారం సమాజానికి సాయం, కల్చర్ నేర్పింది రైతే అని చెప్పుకోవచ్చు. కానీ దేశానికి అన్నంపెట్టే రైతు నేడు ఆకలితో అలమటిస్తున్నాడు. ఒకపక్క ప్రజల ఆకలి తీరుస్తూ మరోపక్క ప్రకృతి విలయాలకు గురవుతున్నాడు. ప్రకృతిపై ఆధారపడి వ్యవసాయం చేస్తున్న రైతుకు ప్రకృతిసాయపడక తన ప్రకోపాన్ని చూపిస్తోంది. ఖరీఫ్, రబీ సాగులో తగిన వర్షాలు, విత్తనాలు లేకపోవడం అష్టకష్టాలు పడి సాగుచేస్తే పంట చేతికొచ్చే సమయంలో వర్షాలు, వరదలు, తెగుళ్లు, తదితర కారణాలవల్ల రైతుతీవ్రంగా నష్టపోతున్నాడు. మార్కెట్‌లో ఏ ఉత్పత్తిదారుడైనా తాను ఉత్పత్తి చేసే పంట, వస్తువుల ధరలను తానే నిర్ణయించుకొని దానిలో వచ్చే లాభనష్టాలను తానొక్కడే పొందుతున్నాడు. కానీ రైతుమాత్రం తాను పండించిన పంటకుధరను నిర్ణయించుకోలేకపోతున్నాడు. పంచభూతాల్లో ఒకటైన భూమిని నమ్ముకొని పదిమందికి పట్టెడన్నం పెట్టే రైతు నష్టాలఊబిలో కూరుకొనిపోతూ ఆమట్టిలోనే కలిసిపోతున్నాడు. కానీ భూమిని నాశనంచేసే వ్యక్తులు మాత్రం లాభాలు సంపాదిస్తూ నింగిలోకి దూసుకొనిపోతున్నారు. రైతుపడని కష్టనష్టాలులేవు. ఎదుర్కోని సంక్షోభాలు లేవు. వీనన్నింటిని ఎదుర్కొంటూ ప్రజలందరికీ అన్నంపెడుతూ తాను మాత్రం పురుగుల మందుతాగి, చివరకు రైతు తనప్రాణాలుకోల్పోతున్నాడు. ఎంత టెక్నాలజీ పెరిగినా, ఎన్నిసాఫ్ట్ వేర్లు వచ్చినా వ్యవసాయం మాత్రం కాయకష్టంతోనే సాధ్యమవుతుంది. పంట దిగుబడి తగ్గితే ప్రజలకు అవసరమైన ఆహార ధాన్యాలు దొరకక అల్లాడిపోతారు. ఈ పరిస్థితులలో రైతులు వ్యవసాయాన్ని వదలి వేరే రంగాలకు వలసపోతే ఆహార ధాన్యాల ఉత్పత్తి పరిస్థితి ఏమిటనేది లక్షడాలర్ల ప్రశ్న. •

# ఆహార అభద్రతను తొలగించేదెలా?

డిజె మోహనరావు

ఆకలితో ఉన్న వారికి ముందు అన్నం పెట్టు ఆ తర్వాత వేదం చెప్పు అంటారు స్వామి వివేకానంద. గాలి, నీరు తర్వాత ఆహారం మూడవ అత్యంత ప్రాథమికమానవ అవసరం. ప్రతి సంవత్సరం మే 28న ప్రపంచ ఆకలి దినోత్సవాన్ని జరుపుకుంటారు. దీర్ఘకాలిక ఆకలితో బాధపడుతున్న వందల మిలియన్ల మంది ప్రజల గురించి అవగాహన కల్పించడం లక్ష్యంగాపెట్టుకుంది. ప్రజలు ఆకలితో జీవించకుండా ఉండేలా స్థిరమైన, శాశ్వతమైన పరిష్కారాన్ని ఇది రూపొందిస్తుంది. 2030లో దాదాపు 600మిలియన్ల మంది ప్రజలు దీర్ఘకాలికంగా పోషకాహార లోపంతో బాధపడుతున్నారని అంచనా వేయబడింది. ప్రపంచవ్యాప్తంగా ఆకలి, పోషకాహారలోపానికి పరిష్కారాలకోసం చెబుతుంది. సంఘర్షణ, వాతావరణ మార్పు, పేదరికం వంటి ఆహార అభద్రతకు దోహదపడే వివిధ కారకాలపై దృష్టి పెడుతుంది. విద్య, మెరుగైన వ్యవసాయ పద్ధతులు, సమాజ సాధికారతద్వారా సమస్యలను పరిష్కరించడానికి ప్రయత్నాలను వెతకడందీని లక్ష్యం. ఆహార కొరత, పోషకాహార లోపం అనేవి తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీస్తుందనే కఠినమైన వాస్తవాన్ని నొక్కిచెబుతుంది. ఈ సంవత్సరం థీమ్ 'అభివృద్ధి చెందుతున్న తల్లులు - అభివృద్ధి చెందుతున్న ప్రపంచం' పోషకాహార లోపం గురించి అవగాహన పెంచడం, ఆకలి చక్రాన్ని విచ్ఛిన్నం చేయడంలో ప్రపంచానికి మద్దతు ఇవ్వడం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రతిఒక్కరికి తగిన ఆహారం పొందే హక్కు ఉంది. ఆహారం, జీవితం, స్వేచ్ఛ, పని, విద్య వంటి మానవ హక్కులు యూనివర్సల్ డిక్లరేషన్ ఆఫ్ హ్యూమన్ రైట్స్, అంతర్జాతీయ ఒప్పందాల ద్వారా గుర్తించబడ్డాయి. ప్రపంచ వ్యాప్త పురోగతి ఉన్నప్పటికీ మిలియన్ల మందికి ఇప్పటికీ తగినంత ఆహారం అందుబాటులో లేదు. ప్రపంచ ఆహార, వ్యవసాయ సంస్థ ప్రకారం ఆకలి అనేది శరీరానికి తగినంత ఆహారాన్ని తీసుకోవడం వల్ల కలిగే అసౌకర్యం లేదా బాధాకరమైన శారీరక అనుభూతి. ప్రపంచ రైతులు ఇప్పటికీ ప్రపంచ జనాభా కంటే ఎక్కువ తిండికి తగినంత ఆహారాన్ని ఉత్పత్తి చేస్తున్నారు. అయినా ఆకలి కొనసాగుతోంది. సంఘర్షణ, పదేపదే వాతావరణ షాక్‌లు, ఆర్థిక మాంద్యం కారణంగా ప్రపంచవ్యాప్తంగా 783మిలియన్ల మంది ప్రజలు ఆకలిని ఎదుర్కొంటున్నారు. 3.1 బిలియన్ల కంటే ఎక్కువ మంది ప్రజలు ఆరోగ్యకరమైన ఆహారాన్ని కొనుగోలు చేయలేకపోతున్నారు. ఇది పేదలు, బలహీనవర్గాలను తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. వీరిలో చాలా మంది వ్యవసాయ కుటుంబాలు, దేశాల్లో అంతటా పెరుగుతున్న అసమానతలను ప్రతిబింబిస్తాయి. ఆకలిని పోషకాహార లోపంగా కూడా సూచించవచ్చు అని తెలిపింది. ఆహార సంక్షోభాలపై తాజా గ్లోబల్ రిపోర్టు ప్రకారం 59 దేశాల్లో దాదాపు 282 మిలియన్ల మంది ప్రజలు 2023లో తీవ్రమైన ఆకలిని అనుభవించారు. ప్రపంచవ్యాప్తంగా మునుపటి సంవత్సరంతో పోలిస్తే 24మిలియన్ మంది పెరిగారు. పిల్లలు, మహిళలు ఈ ఆకలి సంక్షోభాలలో ముందంజలో ఉన్నారు. 32 దేశాలలో ఐదుసంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న 36 మిలియన్ల మంది పిల్లలు తీవ్రమైన పోషకాహార లోపంతో బాధపడుతున్నారని నివేదిక చూపిస్తుంది. 2030లో పోషకాహార లోపం మరింత తీవ్రమవుతుంది. ముఖ్యంగా సంఘర్షణలు, విపత్తుల కారణంగా స్థానభ్రంశం చెందిన



వ్యక్తులు పెరిగారు. 2023లో 7,05,000 కంటే ఎక్కువ మంది ప్రజలు ఐపిసి ఫేస్ 5 విపత్తు స్థాయిలో ఉన్నారని నివేదించింది. ఈ రిపోర్ట్స్ చరిత్రలో ఇదే అత్యధిక సంఖ్య. ఇంకా 2016 నుండి నాలుగు రెట్లు పెరిగింది అని తెలిపింది. గాజా స్ట్రిప్, దక్షిణ సూడాన్, బుర్కినా ఫాసో, సోమాలియా, మాలీలతోపాటు 80శాతం మంది కరవునుఎదుర్కొంటున్నారని తెలిపింది. జిఆర్ఎఫ్సి 2024 భవిష్యత్తు ఔట్‌లుక్ ప్రకారం గాజా స్ట్రిప్‌లో సుమారు 1.1 మిలియన్లు దక్షిణసూడాన్‌లో 79వేలమంది ప్రజలు జులై2024 నాటికి విపత్తు ఐపిసి ఫేస్ 5లో ఉంటారని అంచనా వేయబడింది. సంఘర్షణ అభద్రతను తీవ్రతరం చేయడం, ఆర్థిక షాక్‌ల ప్రభావాలు, విపరీతమైన వాతావరణ సంఘటనల ప్రభావాలు తీవ్రమైన ఆహార అభద్రతను కొనసాగిస్తున్నాయి. గ్లోబల్ హంగర్ ఇండెక్స్ 2023 ప్రకారం బెలారస్, బోస్నియా, హెర్జెగోవినా, చీలీ, చైనాలు తక్కువ ఆకలి స్థాయిలను కలిగి ఉన్నాయి. యెమెన్, మడగాస్కర్, సెంట్రల్ ఆఫ్రికన్ రిపబ్లిక్లలో పరిస్థితి ఘోరంగా ఉంది. సంక్షోభాలు సామాజిక, ఆర్థిక అసమానతలను తీవ్రతరం చేశాయి. ప్రపంచ వ్యాప్తంగా ఆకలిని తగ్గించడంలో పురోగతికి ఆటంకం కలిగించాయి. ప్రపంచ ఆహార వ్యవసాయసంస్థ ఆహార హక్కు మార్గదర్శకాలను విడుదల చేశారు. ఇవి తగిన ఆహారం కోసం మానవ హక్కును గ్రహించడానికి దేశాలు చేపట్టవలసిన కార్యక్రమాలను సూచిస్తాయి. ఆహార హక్కు మార్గదర్శకాలు ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక హక్కును అర్థం చేసుకొని అమలుకోసం చేపట్టాల్సిన చర్యలను సిఫార్సు చేస్తాయి. వాటిని మూడు విభాగాలుగా విభజించారు. మొదటి విభాగం మార్గదర్శకాల లక్ష్యాన్ని, రెండోది జవాబుదారీ యంత్రాంగాలహక్కు అమలుకు అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించడంతోపాటు పంతొమ్మిది మార్గదర్శకాలను, మూడోది అంతర్జాతీయ సంస్థలు ఆహారం కోసం మానవ హక్కును నెరవేర్చడానికి చేపట్టవలసిన చర్యలను సూచిస్తుంది. మార్గదర్శకాలు 2030ఎజెండాను సాధించడంలో చెప్పుకోదగ్గ పురోగతిని సాధించడానికి దోహదపడ్డాయి. ప్రపంచవ్యాప్తంగా యుద్ధం, కరవు, వాతావరణ మార్పులు మారెన్నో కారణంగా మహిళలు, పిల్లలు పోషకాహారలోపాన్ని ఎదుర్కొంటున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఐదు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్నపిల్లల్లో 45శాతం మరణాలకు పోషకాహార లోపం కారణమని అంచనా వేయబడింది. ఒక బిలియన్ కంటే ఎక్కువమంది కౌమార బాలికలు, మహిళలు నేడు పోషకాహార లోపంతో బాధపడతున్నారు. ప్రభావాలు తల్లి నుండి బిడ్డకు వ్యాపిస్తాయి. పోషకాహార లోపం ఉన్న తల్లులు పోషకాహార లోపం ఉన్న పిల్లలకు జన్మనిస్తారు. ఇది పిల్లల మెదడు అభివృద్ధి, వారి భవిష్యత్తుపై కోలుకోలేని ప్రభావాలకు దారితీస్తుంది. ఆహార భద్రత అంటే తగినంత మొత్తంలో సరసమైన పౌష్టికాహారానికి విశ్వసనీయమైన ప్రాప్యతను కలిగి ఉండటం. ఆరోగ్యం, శ్రేయస్సు, ఆర్థిక స్థిరత్వానికి ఇది కీలకం. శారీరక, మానసిక అభివృద్ధికిసరైన పోషకాహారం చాలా అవసరం. ఆహార అభద్రత అస్థిరత, సామాజిక అశాంతికి దారితీస్తుంది. స్థిరమైన ఆహార సరఫరా గొలుసులు బలమైన కార్మిక మార్కెట్‌లకు మద్దతునిస్తాయి. ఆర్థికవృద్ధిని ప్రోత్సహిస్తాయి. స్థిరమైన వ్యవసాయ పద్ధతులు సహజ వనరులను కాపాడతాయి. జీవవైవిధ్యాన్ని ప్రోత్సహిస్తాయి. స్థిరమైన వ్యవసాయ పద్ధతులను అమలు చేయడం ద్వారా భవిష్యత్ తరాలకు స్థిరమైన ఆహార సరఫరాను నిర్ధారించగలం. ఆరోగ్యకరమైన ఆహారం సరైన పోషకాహారం లేకపోవడం వల్ల కుటుంబాలు వారి ఆర్థిక వనరులను క్షీణింపచేసే చక్రంలో చిక్కుకోవచ్చు. ఒక వ్యక్తి లేదా కుటుంబానికి ఆహార అభద్రత ఏర్పడినప్పుడు చాలా సార్లు తక్కువ పోషక విలువలతో కూడిన ఆహారాన్ని కొనుగోలు చేస్తారు. ఇవి దీర్ఘకాలిక వ్యాధులు, మానసిక క్షోభను కలిగిస్తాయి. అదే సమయంలో దీర్ఘకాలిక ఆకలి, పోషకాహార లోపం ఉద్యోగం, విద్య పనితీరును ప్రతికూలంగా ప్రభావితం చేస్తుంది. పేదరికం నుండి తప్పించుకోవడం మరింత కష్టతరం చేస్తుంది. ప్రపంచ ఆకలిని పరిష్కరించడంలో ఆహార పరిశ్రమ కీలకపాత్ర పోషిస్తుంది. స్థిరమైన వ్యవసాయ పద్ధతులను అనుసరించాలి, ప్రోత్సహించాలి. ఆహార వ్యర్థాలను తగ్గించాలి. స్థానిక రైతులకు మద్దతు ఇవ్వాలి. •

# 31న సిట్ ముందు విచారణకు హాజరవుతా..

## ఇదంతా రాజకీయ ప్రత్యర్థుల కుట్ర

### న్యాయవ్యవస్థపై నాకు నమ్మకం ఉంది: ప్రజ్వల్ రేవణ్ణ



**న్యూఢిల్లీ, మే 27:** కర్ణాటక ఎంపి ప్రజ్వల్‌రేవణ్ణ ఎట్టకేలకు స్పందించారు. గతనెలలోనే జర్మనీకి వెళ్లిపోయిన ప్రజ్వల్‌రేవణ్ణ తన తాత మాజీ ప్రధాని దేవెగౌడ హెచ్చరికలతో దిగివచ్చారు. ఈనెల 31వ తేదీ తాను విచారణకమిటీ సిట్‌ముందు హాజరవుతానని, దర్యాప్తునకు పూర్తిగా సహకరిస్తానని చెపుతూ ఒకవిడియోను విడుదలచేసారు. ఇంతకాలం తాను రాకపోవడం పట్ల ఆయన తన కుటుంబప్రతినిధులకు ప్రత్యేకించి తన తాత మాజీ ప్రధానికి క్షమాపణలు చెప్పారు. ఇదంతా తమ ప్రతపక్ష నాయకుల రాజకీయ డ్రామా అని కాంగ్రెస్ ఎంపి రాహుల్ గాంధీ, ఇతర నాయకులు చేస్తున్న ఆరోపణలపై తాను పూర్తిగా మానసికవత్తిడికి లోనయ్యానని, అందువల్లనే తాను కొంతకాలం ఏకాంతంగా ఉండాలని నిర్ణయించుకుని దేశం వీడినట్లు చెప్పారు. తన తల్లితండ్రులకు క్షమాపణలు చెపుతున్నట్లు తెలిపారు. ఈనెల చివరిలో శుక్రవారం తాను రాష్ట్రప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్‌ముందు హాజరవుతానని చెప్పారు. విచారణ కమిటీకి తనకు తెలిసినంత వరకూ నిజాలే చెపుతానని, అన్ని ప్రశ్నలకు స్పందిస్తానన్నారు. న్యాయ వ్యవస్థపై తనకు పూర్తి నమ్మకం ఉందని, ఈ అవాస్తవ ఆరోపణలు, కేసులనుంచి బయటకు రాగలనన్న విశ్వాసం తనకు ఉందన్నారు. ఆ దేవుడు, తనకుటుంబం ఆశీస్సులు తనకు ఉన్నాయని చెప్పారు. దేశం వీడిన తర్వాత నాలుగు రోజులకు అంటే మే 1వ తేదీ ప్రజ్వల్ తన సోషల్‌మీడియా ఖాతాలోపోస్టుపెడుతూ తాను బెంగలూరులో లేనని, తాను ఈ సమాచారం తన న్యాయవాది ద్వారా పోలీసులకు సైతం తెలిపానని, నిజాలు సత్వరమే వెల్లడి అవుతాయని పోస్టు చేసారు. హసన్ ఎంపి అయిన ప్రజ్వల్ రేవణ్ణ మాజీ ప్రధాని దేవెగౌడ మనుమడు, మాజీ సీఎం కుమారస్వామికి అన్న కొడుకు. ప్రజ్వల్ తండ్రి రేవణ్ణను కూడా పోలీసులు అరెస్టు చేస్తే ఆయన ప్రస్తుతం బెయిల్‌పై ఉన్నారు. ప్రస్తుతం కర్ణాటకలో జెడిఎస్ బిజెపిలో పొత్తులతో ఉంది. బిజెపికి మిత్రపక్షంగా కొనసాగుతోంది. ప్రజ్వల్‌పై రానురాను విమర్శలు ఆరోపణలు పెరిగిపోవడంతో ఆయన తాత దేవెగౌడ వెంటనే వచ్చి లొంగిపోవాలని లేదంటే తన ఆగ్రహాన్ని చవిచూడాల్సి ఉంటుందని హెచ్చరించారు. అదేవిధంగా మాజీ సీఎం కుమారస్వామి సైతం ప్రజ్వల్ వెంటనే భారత్‌కు వచ్చి విచారణకు సహకరించాలని సూచించారు. దేవెగౌడ ఈ సందర్భంగా విడుదల చేసిన ఒక లేఖలో తన మనవడు నిజంగా తప్పుచేస్తే అత్యంత కఠినమైన శిక్షకు అర్హుడవుతాడని పేర్కొన్నారు. ఇదిలా ఉంటే ప్రజ్వల్ రేవణ్ణ ఎంపి ఎమ్మెల్యే కేసుల విచారణ కోర్టునుంచి అరెస్టు వారంట్‌ను కూడా ఎదుర్కొంటున్నారు. ఎలాంటి వారంట్లు అవసరం లేదని తాను 31వ తేదీ విచారణకు హాజరవుతున్నట్లు తాజాగా ప్రజ్వల్ విడుదల చేసిన విడియోతో సస్పెన్స్‌కు తెరదించినట్లయింది.

# 'నాలుగేళ్లుగా నిద్ర పోయారా?.. మీపై నమ్మకం లేదు'

## గుజరాత్ ప్రభుత్వంపై హైకోర్టు ఆగ్రహం




**గాంధీనగర్, మే 27:** గుజరాత్‌లోని రాజ్‌కోట్ విడియో గేమ్‌జోన్ అగ్నిప్రమాద ఘటనలో 28 మంది ఆహుతైన విషయం దేశవ్యాప్తంగా తీవ్ర విషాదం నింపింది. అందులో చిన్నారులు ఉండటం, వారంతా గుర్తించలేనివిధంగా కాలిపోవడం తీవ్రంగా కలిచివేసింది. ఈ పరిణామాల నేపథ్యంలో స్థానిక మునిసిపల్ అధికారుల తీరుపై ఆ రాష్ట్ర హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. అమాయకుల ప్రాణా లు కోల్పోయిన తర్వాత చర్యలు చేపడ తామని చెబుతోన్న రాష్ట్ర యంత్రాంగంపై తమకు విశ్వా సం లేదని పేర్కొంది. అగ్నిప్రమాదం కేసుపై గుజరాత్ హైకోర్టు సోమవారం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా రాజ్‌కోట్ మునిసిపల్ కార్పొరేషన్ (ఆర్‌ఎంసి) అధికారులపై తీవ్రస్థాయిలో మండిపడింది. 'మీ పరిధిలో ఇంతటి భవనం ఉందని మీకు తెలియదా? కళ్లు మూసుకున్నారా? ఫైర్ సేఫ్టీ లేకుండా రెండున్నరేళ్లుగా ఇది ఉందని ఎలా చెబుతారు. టికెట్ వసూల్ చేసేటప్పుడు వినోద పన్ను గురించి తెలియదా?' అని జస్టిస్ బైరెస్ వైష్ణవ్, జస్టిస్ దేవాన్ దేశాయిలతో కూడిన ధర్మాసనం ప్రశ్నించింది. ఆ భవనం ప్రారంభ కార్యక్రమంలో మునిసిపల్ కమి షనర్ కూడా పాల్గొన్నట్లు మీడియా కథనాలను చూపిస్తూ.. ఆ అధికారులు ఎవరు? వాళ్లంతా ఆడుకోవడానికి అక్కడికి వెళ్లారా? అని ప్రశ్నించారు. ఆ గేమ్ జోన్ ఏర్పాటైనప్పటి (2021) నుంచి ఈ ప్రమాదం జరిగినంతవరకు రాజ్‌కోట్ కమి షనర్లుగా పనిచేసిన వారంతా ఈ విషాదానికి బాధ్యత వహిచాల్సిందేనని హైకోర్టు ధర్మాసం స్పష్టం చేసింది. వారంతా వేర్వేరుగా అఫిడవిట్లు దాఖలు చేయాలని ఆదేశించింది. అనుమతుల కోసం టిఆర్‌పి గేమన జోన్ తమను సంప్రదిం చలేదంటూ ఆర్‌ఎంసి తరఫు న్యాయవాది వివరించే సమయంలో హైకోర్టు ధర్మాసనం ఈ ఘూట వ్యాఖ్యలు చేసింది. ఈ దురదృష్టకర సంఘటన నేపథ్యంలో దీనికి ఓ వ్యక్తిని బాధ్యు డిని చేసేందుకు ప్రభుత్వం ముందుకు రావాలని, అప్పుడే కఠిన చర్యలు తీసుకోవచ్చని తెలిపింది. పిటిషనర్ చేసిన విన్నపంపై ధర్మా సనం స్పం దిస్తూ.. 'కఠిన చర్యలు ఎవరు తీసు కుంటారు? రాష్ట్రప్రభుత్వ యంత్రాంగంపై మాకు నమ్మకం లేదు. మేం ఆదేశాలిచ్చిన నాలుగేళ్ల తర్వాత కూడా.. ఇలా జరగడం ఇది ఆరోసారి. ప్రాణాలు కోల్పోవడానే వారు కోరుకుంటారు. ఈ తర్వాత యంత్రాంగాన్ని పురమాయిస్తారు. ఫైర్ సేఫ్టీకి సంబంధించి ఓ పిల్‌పై గతంలో ఇచ్చిన ఆదేశాలపై ఏంచేశారు. నెలలుగా కార్పొరేషన్ ఏంచేస్తోంది'అని హైకోర్టు ధర్మాసం వ్యాఖ్యానించింది.



# బెయిల్ మరో వారం పొడిగించండి

## సుప్రీంను కోరిన కేజ్రీవాల్

**హైదరాబాద్, మే 27, ప్రభాతవార్త:** ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో అరెస్టయి 21 రోజుల మధ్యంతర బెయిల్‌పై వున్న ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్ తన బెయిల్ మరో వారం రోజుల పాటు పొడిగించాలని సుప్రీం కోర్టును కోరారు. ఈ మేరకు కేజ్రీవాల్ తరపు న్యాయవాది సుప్రీం కోర్టులో సోమవారం పిటిషన్ దాఖలు చేశారు. గత మార్చి నెల 21వ తేదీన అరెస్టయిన కేజ్రీవాల్‌కు సుప్రీం కోర్టు పార్లమెంట్ ఎన్నికల్లో ప్రచారం కోసం ఈ నెల 10వ తేదీన 21 రోజుల పాటు మధ్యంతర బెయిల్‌ను మంజూరు చేయడం తెలిసిందే. ఈ గడువు జూన్ ఒకటవ తేదీన ముగియనుండగా రెండవ తేదీన కేజ్రీవాల్ తీహాడ్ జైలు అధికారుల ఎదుట లొంగిపోవాల్సివుంది. అయితే మధ్యంతర బెయిల్‌పై బయటకు వచ్చిన కేజ్రీవాల్ ఢిల్లీలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో వైద్యపరీక్షలు చేయిం చుకుంటున్నారు. తన ఆరోగ్యం బాగా లేక పోవడంతో ఆయన పరీక్షలు చేయించుకుంటున్నారు. ఈ పరీక్షలు మరో వారంరోజుల పాటు కొనసాగనున్నాయి. ఇందుకోసం తన మధ్యంతర బెయిల్‌ను వారంపాటుపొడిగించాలని కేజ్రీవాల్ సుప్రీం కోర్టునుకోరారు. కేజ్రీవాల్ పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు.

# బిజెపి ఎంపి మనోజ్ తివారీని బంధించిన మహిళ!



**లక్నో, మే 27:** దేశంలో లోక్‌సభ ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో యూపిలోని వారణాసితో సహ 13 లోక్‌సభ నియోజక వర్గాల్లో చివరి దశలో పోలింగ్ జూన్ ఒటిన జరగనుంది. ఈ దశలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పోటీ చేస్తున్న వారణాసి లోక్‌సభ స్థానంపై అధికంగా చర్చలు జరుగుతున్నాయి. మరోవైపు వారణాసిలో పలువురు బిజెపి నేతలు ఎన్నికల ప్రచారంలో నిమగ్నమయ్యారు. వారిలో ఎంపి, ఢిల్లీ బిజెపి మాజీ అధ్యక్షుడు మనోజ్‌తివారీ కూడా ఉన్నారు. తాజాతా మనోజ్‌తివారీ ఎన్నికల ప్రచారానికి సంబంధించిన ఒక వీడియో వైరల్‌గా మారింది. ఈ వీడియోను మనోజ్ తివారీ స్వయంగా షేర్ చేశారు. దానిలో ఒక మహిళల తనను బంధించారని తివారీ పేర్కొన్నారు. ఈ వీడియోను షేర్ చేసిన ఆయన దాని ట్యాగ్‌లైన్‌గా 'కాశీకి చెంది ఒక మహిళ ఆమె కుమారునికి మనోజ్‌తివారీని పరిచయం చేసేందుకు బంధినిప్పుడు' అని రాసి ఉంది. ఈ వీడియోలో ఒక మహిళ కూడా కనిపిస్తున్నారు. అలాగే ఆమె తన కుమారునికి బిజెపి ఎంపిని పరిచయం చేసేందుకు కాల్ చేయడాన్ని కూడా వీడియోలో చూడవచ్చు. మనోజ్‌తివారీ వచ్చి ఇంట్లో కూర్చున్నారని ఆ మహిళ ఫోన్‌లో అవతలి వ్యక్తికి చెప్పారు. ఈ క్లిప్ తరువాత మనోజ్ తివారీ ఒక బండి దుకాణం ముందు నిలబడటాన్ని చూడవచ్చు. ఈ సమయంలో చాలా మంది అక్కడ ఉండటాన్ని గమనించవచ్చు. గాయకుడైనా తివారీ పాడిన పాటలు ఉత్తరప్రదేశ్, బీహార్‌లో ఎంతో ఆదరణ పొందాయి. ముఖ్యంగా అతని భోజ్‌పురి పాటలకు లెక్కకు మించి అభిమానులున్నారు. ప్రస్తుతం మనోజ్‌తివారీరాజకీయాల్లో యాక్టివ్‌గా ఉన్నారు. ఢిల్లీ లోక్‌సభ ఎన్నికల బరిలో నిలిచారు.

# బార్‌లో డిజెను కాల్చి చంపి దుండగుడు పరార్!

**రాంచీ, మే 27:** జార్ఖండ్ రాజధాని రాంచీలో ఘోరం జరిగింది. ఓ దుండగుడు ఏకంగా రైఫిల్‌తో బార్‌లోకి వచ్చి అక్కడ డిజెగా పనిచేస్తున్న యువకుడిని కాల్చి చంపడం కలకలం సృష్టించింది. ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. పోలీసుల కథనం ప్రకారం రాంచీలోని ఎక్స్‌ట్రీమ్ స్పోర్ట్స్ బార్‌లో మద్యం మత్తులో ఉన్న మందు బాబులకు, బౌన్సర్లకు మధ్య ఘర్షణ జరిగింది. అమ్మాయిలను వేధించారనే విషయంపై రెండు గ్రూపుల వారు పరస్పరం కొట్టుకున్నారు. దీంతో ఓ గ్రూప్‌లోని వ్యక్తులు ఈ సమాచారాన్ని తమ స్నేహితులకు అందించడంతో వారు కర్రలతో దాడి చేసేందుకు వచ్చారు. ఈ క్రమంలో బార్‌లో రోజువారీ జీతానికి పనిచేస్తున్న సందీప్ అనే డిస్క్ జాకీపై ఓ దుండగుడు కాల్పులు జరిపాడు. ఈ దృశ్యం అక్కడి సిసి కెమెరాలో రికార్డయింది. ముఖం కనిపించకుండా టీషర్ట్ చుట్టుకున్న దుండగుడు అతిదగ్గర నుంచి సందీప్‌ను కాల్చాడు. దీంతో ఆ యువకుడు కుప్పకూలి పడిపోయాడు. అనంతరం అక్కడి నుంచి పరారయ్యాడు. సందీప్‌ను ఆసుపత్రికి తరలించగా అతను అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు ధృవీకరించారు. ఈ ఘటనపై రాంచీ ఎస్పీ చందన్‌కుమార్ మిశ్రా మీడియాతో మాట్లాడారు. రెండు గ్రూపుల మధ్య ఘర్షణ అనంతరం మొత్తం ఆరు బుల్లెట్లు ఫైర్ అయ్యాయని చెప్పారు. తమ దర్యాప్తు కొనసాగుతోందని వివరిం చారు. మరోవైపు బార్‌లోని సిసిటివి ఫుటేజ్‌ను పోలీసులు సేకరించారు. కానీ ఇప్పటివరకు నిందితుల్లో ఎవరినీ అరెస్టు చేయలేదు. అలాగే ఫోరెన్సిక్ ల్యాబ్‌కు చెందిన నిపుణులు ఘటనాస్థలికి చేరుకుని అక్కడి ఆధారాలను సేకరించారు. కాల్పుల వీడియో నెట్‌లో చక్కర్లు కొడుతుండటంతో దీన్ని చూసిన నెటిజన్లు అవాక్కవుతున్నారు. రాంచీలో అర్ధరాత్రి మద్యం అందిచేందుకు సిబ్బంది నిరాకరించడంతో ఓ డిజెను దుండగుడు కాల్చి చంపాడు. అతని చేతిలో రైఫిల్‌ఉండటం ఆశ్చర్యం కలిగిస్తోంది. దీనిపై ఎన్ఐఎ దర్యాప్తు చేపట్టాలి అని పేర్కొన్నారు. మరో యూజర్ స్పందిస్తూ సాధారణంగా బార్లను రాత్రి 11 గంటలకు మూసేయాల్సి ఉన్నప్పటికీ అర్ధరాత్రి ఒంటిగంట వరకు ఎందుకు తెరిచి ఉందని ప్రశ్నించాడు. పోలీసుల ఉదాసీన వైఖరికి కాల్పుల ఘటన నిదర్శనమని పేర్కొన్నాడు. రాంచీలో చాలా బార్లు అర్ధరాత్రి 2,3 గంటల దాకా తెరిచే ఉంటాయని వివరించారు.

# హాలీవుడ్ నటుడు జానీవాక్టర్ హత్య




**లాస్ఏంజెల్స్, మే 27:** అమెరికాలో తుపాకీ సంస్కృతి పేట్రేగిపోతోంది. ప్రముఖ హాలీవుడ్ నటుడు జానీ వాక్టర్(37)ను దుండగులు కాల్చి చంపారు. ఆయన ప్రయాణిస్తున్న కారులో దోపిడీకి యత్నించిన ఆగంతకులు కాల్పులు జరపడంతో జానీ వాక్టర్ చనిపోయాడు. తెల్లవారు ఝామున మూడు గంటలప్రాంతంలో లాస్‌ఏంజెల్స్ డౌన్‌టౌన్‌లో ఈదుర్ఘటన జరిగినట్లువాక్టర్ తల్లి స్కార్లెట్, పోలీసులు తెలిపారు. ముగ్గురు గుర్తుతెలియని వ్యక్తులు వాక్టర్ కారువద్ద కాటలిక్ట్ కన్వర్టర్‌ను దొంగిలిస్తుండగా వాక్టర్ ఎదురు తిరిగాడు. దీనితో దుండగులు అతిసమీపంనుంచే కాల్పులకు తెగబడ్డారు. తీవ్రంగా గాయపడిన వాక్టర్ ఒక ఆసుపత్రిలో చికిత్సపొందుతూ మృతిచెందినట్లు స్కార్లెట్ వివరించాడు. ఈ ఘటన జరిగిన వెంటనే నిందితులు అక్కడినుంచి పారిపోగా పోలీసులు వారికోసం గాలింపు చేపట్టారు. ఇప్పటివరకూ ఎలాంటి అరెస్టులు జరగలేదని పోలీసులు తెలిపారు. 2007లో వచ్చిన లైఫ్ టైమ్ డ్రామా సాఇరీస్ ఆర్మీవైవ్స్ అనే టివిషోతో జానీ వాక్టర్ తన కెరీర్ ప్రారంభించారు. ఈ క్రమంలో ఆయన వెస్ట్‌వరల్డ్, ది ఓ, స్టేషన్ 19, క్రిమినల్ మైండ్స్, హాలీవుడ్ గర్ల్ వంటి విజయవంతమైన వెబ్‌సిరీస్‌లు పలు టివిషోల్లో నటించాడు. ముఖ్యంగా జనరల్ హాస్పిటల్ అనే షో జానీ వాక్టర్‌కు ఎనలేనిగుర్తింపును తెచినచంది. 1963లో ప్రారంభం అయిన ఈ షోలో ఆయన 2020 నుంచి 2022వరకూ దాదాపు 200 ఎపిసెడ్స్‌లలో నటించాడు. ఆయన పోషించిన బ్రాండో కార్బిన్ క్యారెక్టర్ ఇప్పటికీ చాలామందికి ఫేవరేట్ క్యారెక్టర్‌గా నిలిచి పోయింది.

# మృతులు రెండువేలుపైనే

## కొండచరియలు విరిగిపడిన ఘటన

**పోర్ట్‌మోర్స్‌బీ(పపువాన్యూగునియా) మే 27:** పపువా న్యూగినియాలో కొండచరియలు విరిగిపడిన ఘటనలో మృతుల సంఖ్య భారీగా పెరిగే అవకాశం ఉంది. శిథిలా కింద 2,000 మంది ప్రజలు ఉన్నట్లు ఆ దేశం ఐరాసకు తెలిపింది. పావువా న్యూగినీలో కొండచరియలు విరిగిపడిన ఘటనలో సజీవ సమాధి అయిన వారి సంఖ్య భారీగా పెరిగి వేలకు చేరింది. ఈ విషయాన్ని అక్కడి ప్రభుత్వం ఐరాసకు వెల్లడించింది. 'కొండచరియలు విరిగి పడిన ఘటనలో 2,000 మంది ప్రజలు సజీవ సమాధి అయ్యారు' అని ఆ దేశంలోని నేషనల్ డిజాస్టర్ సెంటర్ నుంచి ఐరాస ఆఫీస్‌కు సమాచారం వెళ్లింది. ఈ మేరకు లేఖను ఆ కార్యాలయానికి పంపింది. ఇప్పటికీ చాలా చోట్ల కొండచరియలు విరిగిపడుతుండటంతో శిథిలాల కిందే ఉండిపోయిన క్షతగాత్రుల ప్రాణాలకు, సహాయక చర్యల్లో పాల్గొంటున్న బృందాలకు సవాల్‌గా మారింది. సహాయక చర్యల్లో పాల్గొనేందుకు సైన్యం, ఇతర బృందాలను కూడా సిద్ధం చేస్తున్నారు. మిత్రదేశాలు అందించే సాయాన్ని డిజాస్టర్ సెంటర్ ద్వారా సమన్వయం చేసుకొంటామని అక్కడి ప్రభుత్వం పేర్కొంది.



# 16కిలోల బంగారు బిస్కెట్లు పట్టుకున్న బిఎస్ఎఫ్



**కోల్‌కతా, మే 27:** గోల్డ్ స్మగ్లింగ్ ప్రయత్నాన్ని సరిహద్దు భద్రతా దళం జవాన్లు అడ్డుకున్నారు. ఒక ఇంటిని చుట్టుముట్టారు. గ్రాస్థుల సమక్షంలో తనిఖీ చేశారు. పశ్చిమ బెంగాల్‌లోని ఉత్తర 24పరగణాల జిల్లాలో ఈ సంఘటన జరిగింది. భారత్-బంగ్లాదేశ్ సరిహద్దు గ్రామంలోని ఒక ఇంట్లో స్లగ్లింగ్ కోసం భారీగా బంగారాన్ని దాచినట్లు బీఎస్ఎఫ్ ఇంటెలిజెన్స్‌కు సమాచారం అందింది. కాగా, బీఎస్ఎఫ్ అధికారులు, జవాన్లు ఆ ఇంటిని చుట్టుముట్టారు. గ్రామస్థుల సమక్షంలో ఆ ఇంట్లో సోదాలుచేశారు. లోపల దాచిన 86బంగారు బిస్కెట్లను స్వాధీనం చేసుకున్నారు. 16.07 కేజీల బరువున్న గోల్డ్ బిస్కెట్ల విలువ రూ.12కోట్లకు పైగా ఉంటుందని బీఎస్ఎఫ్ అధికారులు తెలిపారు. ఒక వ్యక్తిని అరెస్ట్ చేసి దీని గురించి ప్రశ్నిస్తున్నారు.

# 'పోల్' పదనిసలు



వారణాసిలోని కాలభైరవ ఆలయంలో పూజులు చేస్తున్న బిజెపి అధ్యక్షుడు జెపి నడ్డా

## ఇండియా కూటమి అధికారంలోకి రాగానే మహిళలకు రూ.8,500 ఇస్తాం: రాహుల్



**భక్తియార్‌పూర్(బీహార్), మే 27:** ఇండియా కూటమి అధికారంలోకి రాగానే అగ్నిపథ్ స్కీంను రద్దుచేసామని, దేశంలోని ప్రతి మహిళ ఖాతాలోను నెలకు 8,500 రూపాయలు జమ చేస్తామని ఎఐసిసి నాయకుడు ఎంపి రాహుల్‌గాంధీ హామీ ఇచ్చారు. భక్తియార్‌పూర్ ర్యాలీలో మాట్లా డుతూ నరేంద్రమోడీ మరోసారి ప్రధాని అయ్యే సూచనలు కనిపించడంలేదని, దేశవ్యాప్తంగా ఇండియా కూటమికి ఆదరణ స్పష్టంగా కనిపిస్తోందని అన్నారు. ఇండియా కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేయగానే ముందు రక్షణరంగ సేవలను కాంట్రాక్టు విధానం కిందకు మార్చిన అగ్నిపథ్ స్కీంను రద్దుచేస్తామని, మహిళల ఖాతాల్లో రూ.8500 జమచేస్తామని రాహుల్ పేర్కొన్నారు. రాజ్యాంగాన్ని మార్చివేయాలని, లేదా రద్దుచేసేందుకు బిజెపి కుట్రలు చేస్తోందని, 400 సీట్లు నినాదం అందుకే వినిపిస్తోందని రాహుల్ దుయ్యబట్టారు. విద్వేషాలను రగిలించి దేశంలో చిచ్చురేపి అస్థిరతకు కారణం అవుతున్నదన్నారు. మోడీని గద్దెదించేంతవరకూ ఇండియా కూటమి పోరాటం కొనసాగుతూనే ఉంటుందన్నారు. సిబిఐ, ఈడీ, ఐటి శాఖలను ఉపయోగించి ప్రతిపక్ష నేతలను భయపెడుతోందని ఎన్నికల నంతరం తనను తాను రక్షించుకు నేందుకుగాను ప్రధాని మోడీ ఇపుడు పరమాత్మ స్టోరీ తెరపైకి తెచ్చారని ఎద్దేవా చేసారు. ఎన్నికలనంతరం మోడీని ఈడీ ఒకవేళ ఆదాని వ్యవహారంపై ప్రశ్నిస్తే నాకు తెలియదు. పరమాత్మ చెప్పాడు నేను చేసానని చెపుతారని పాట్నాసాహిబ్ నియోజకవర్గంలో జరిగినర్యాలీలో పేర్కొన్నారు. ఇప్పటికైనా మోడీ ఎన్నికల ప్రసంగాల్లో ఇలాంటివి మానుకోవాలని సూచించారు. దేశాన్ని విభజించేందుకు అనువుగా ఉన్న ప్రసంగాలు మానుకోవాలని, బీహార్‌ప్రజలకు ఎంతమందికి ఉద్యోగాలిచ్చావని ప్రశ్నించారు. పదేళ్లలో దేశంలో ఎంతమందికి ఉద్యోగాలిచ్చావని ధ్వజమెత్తారు. జూన్4వ తేదీ తర్వాత ప్రధానిగా మోడీ ఎంతమాత్రం కొనసాగరని రాహుల్ జోస్యం చెప్పారు. బీహార్ ఉత్తరప్రదేశ్‌లలో తూఫాన్‌లా ఇండియా కూటమికి ఆదరణ లభిస్తోందన్నారు. ఇండియా కూటమి అధికారంలోకి రాగానే ధరల పెరుగుదల, నిరుద్యోగంపై దృష్టిసారిస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వంలో ఇప్పటికీ 30 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే వెంటనే భర్తీ చేస్తామన్నారు. తేజస్వి యాదవ్ ఐదు లక్షలమందికి ఉద్యోగాలిస్తే కేంద్రం ప్రభుత్వంలో 30 లక్షల పోస్టులు ఖాళీ ఉంటే ఇవ్వలేకపోయిందని, వీటన్నింటినీ అధికారంలోకి రాగానే యుద్ధ ప్రాతిపదికన భర్తీ చేస్తామన్నారు. పాట్నాసాహిబ్ స్థానంనుంచి అన్షుల్ అవిజిత్‌ను పోటీకి దించింది. బిజెపికి కోటగా ఉన్న ఈ స్థానంలో అవిజిత్‌ను గెలిపించే బాధ్యత తీసుకుంది. 2014,2019లో బిజెపికి చెందిన శతృఘ్నుసిన్హా ఈ స్థానంలో ఎంపిగా కొనసాగారు. ఇదిలా ఉంటే పాట్నాశివారులోని పాలిగంజ్ బహిరంగసభలో రాహుల్ పాల్గొన్న సభా వేదికకిందకు ఒరిగి పోయింది. దీనితో భయపడ్డ సెక్యూరిటీ సిబ్బంది, పార్టీ నేతలుకూడా ఆయన్ను గట్టిగా పట్టుకున్నారు. లాలూ కుమార్తె మీసాభారతి కూడా వేదికపైనే రాహుల్ వెంట ఉన్నారు. రాహుల్ సెక్యూరిటీ సిబ్బంది ఆయన్ను కిందకు దించే యత్నాలు చేయ డంతో ఆయన వారించారు. అయితే ఎవ్వరికీ గాయాలు కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

## ప్రకృతి వైపరీత్యాల్లో హిమాచల్‌వైపు చూడని ప్రధాని మోడీ

### ఎన్నికల ప్రచార సభల్లో ప్రియాంకగాంధీ ధ్వజం



**సిమ్లా, మే 27:** ప్రకృతి వైపరీత్యాల సమయంలో రాష్ట్రాన్ని ఆదుకోవాల్సిన ప్రధాని మోడీ రాష్ట్రప్రజలను విస్మరించారని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంకగాంధీ వాద్రా ఆరోపించారు. 2023లో ఏర్పడిన అకాల వర్షాలు, వరదల్లో ప్రజలు సర్వం కోల్పోయారని, ఆపత్‌సమయంలో ఆదుకోవాల్సిన ప్రధాని మోడీ ప్రజలను పూర్తిగా విస్మరించారన్నారు. హిమాచల్‌ప్రదేశ్ తనకు సొంతిల్లు వంటిదని ప్రకటించిన మోడీ ప్రజలను పూర్తిగా విస్మరించారని ఎద్దేవాచేసారు. కాంగ్రా పార్లమెంటు నియోజకవర్గపరిధిలోని ఛంబా, షాపూర్ ప్రాంతాల్లో జరిగిన బహిరంగసభల్లో ఆమె మాట్లాడారు. ఈ నియోజకవర్గంనుంచే కేంద్ర మంత్రి ఆనంద్‌శర్మ పోటీచేస్తున్నారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలోప్రధాని హిమాచల్‌వైపు కన్నెత్తిచూడలేదని, ప్రకృతి వైపరీత్యాల బారినపడిన హిమాచల్‌ప్రజలకు కనీస ఆర్థికసాయం కూడా చేయలేదని ఆమె ఆరోపించారు. అలాగే రాష్ట్రంలో ఆరుగురు తన పార్టీ ఎమ్మెల్యేలు క్రాస్ ఓటింగ్‌పైనా స్పందించిన ప్రియాంక కేవలం 25 మంది ఎమ్మెల్యేలతో తన పార్టీకి ఉన్న 43 మంది ఎమ్మెల్యేల బలాన్ని ఎలా సవాల్ చేస్తారన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలకు తమకు నచ్చిన ప్రభుత్వాన్ని ఎన్నుకునే హక్కులుంటాయని, అందువల్లనే కాంగ్రెస్‌పార్టీ స్పష్టమైన మెజార్టీతో ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, అయితే బిజెపి మాత్రం ధనబలం, అధికారబలంతో ప్రభుత్వాన్ని కూల్చివేయాలని చూస్తోందని, తద్వారా ప్రజల హక్కులను కూడా కాలరాస్తున్నదని ఆమె ఆరోపించారు.



## 1న ఇండియా కూటమి ప్రత్యేక సమావేశం

**న్యూఢిల్లీ, మే 27:** ఎన్నికల్లో పోల్ అయిన ఓట్ల లెక్కింపునకుముందురోజు ఇండియా కూటమి సర్వప్రతినిదుల సభ ఏర్పాటుచేయడం ఇపుడు తీవ్రచర్చనీయాంశంగా మారింది. ఇండియా కూటమిలోని సీనియర్‌నాయకులంతా జూన్ ఒకటవ తేదీ ఢిల్లీలో సమావేశం అయి లోక్‌సభ ఎన్నికల్లో తమతమ పార్టీల పనితీరుపై అద్యయనం చేయాలని నిర్ణయించారు. మరోపక్క కూటమిలో ప్రధాన భాగస్వామి అయిన ఆప్‌పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ కూడా జూన్2వ తేదీ లొంగిపోవాల్సి ఉంటుంది. ఈ క్రమంలో అత్యవసరంగా కూటమి సమావేశం కావడంపై భాగస్వామ్య పార్టీల్లోనే తీవ్రస్థాయిలో చర్చలు నలుగుతున్నాయి. చివరివిడత పోలింగ్ జరిగే రోజు ముందు మధ్యాహ్నం ఢిల్లీలో ఈసమావేశం నిర్వహిస్తున్నారు. జూన్4వ తేదీ ఫలితాలు వెల్లడి అయిన తర్వాత అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించేందుకు ఏర్పాటుచేసినట్లు సమావేశం అజెండాగా చెపుతున్నప్పటికీ కేజ్రీవాల్ లొంగుబాటు ప్రధాన అంశంగా రానున్నట్లు సమాచారం. ఏడుదశల ఎన్నికల్లో కూడా వివిధ కూటమి పార్టీల పనితీరుపైనా విశ్లేషణ జరుగుతుంది. కాంగ్రెస్ చీఫ్ మల్లిఖార్జున్‌ఖర్గే అధ్యక్షతన ఈ సమావేశం జరుగుతుంది. మొత్తం 28 విపక్ష పార్టీలు ఇండియా కూటమిగా ఏర్పడిన సంగతి తెలిసిందే. అయితే నితీష్‌కుమార్ ఆధ్వర్యంలోని జనతాదళ్, రాష్ట్రీయలోక్‌దళ్‌లు తర్వాత ఎన్డీయే కూటమిలోకి చేరిపోయాయి. అలాగే ఎన్నికలపరంగా ఎవరికి వారేఅంటూ బెంగాల్ సీఎం మమతాబెనర్జీ సీట్ల అవగాహన సమయంలో వేరుకుంపటి పెట్టిన సంగతి తెలిసిందే. అయితే పార్లమెంటు ఎన్నికల సమయంలోనే ఆమె ఇండీకూటమి అధికారంలోకి వస్తేబయటినుంచి మద్దతిస్తామని స్పష్టం చేసారు. ఇక పంజాబ్, ఢిల్లీల్లో కాంగ్రెస్ పార్టీతో ఆప్ పొత్తులు కుదిరిన వేళ ఇపుడు ఆప్ చిక్కుల్లో ఉన్న సమయంలో ఇండియా కూటమి మద్దతివ్వాలని భావిస్తున్నట్లు ఈ ప్రత్యేక సమావేశాన్నిఅందుకే ఏర్పాటు చేసారని అంతర్గతంగా పార్టీల్లోనే చర్చనడుస్తోంది.

28-5p6exHMNWJQE.qxd:28-5p6exHMNWJQE.qxd 1/1/02 6:00 AM Page 1



# ఆస్పత్రుల్లో విద్యుత్ ఇబ్బందులు లేకుండా చూసుకోవాలి

## డిఎంహెచ్‌ఒలు అప్రమత్తంగా ఉండాలి

## టెలికాన్ఫరెన్స్‌లో మంత్రి దామోదర రాజనర్సింహా



**హైదరాబాద్, మే 27, ప్రభాతవార్త :** రానున్న వర్షాకాలంలో ఆసుపత్రుల్లో విద్యుత్ సరఫరా ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. ఈ మేరకు వైద్యారోగ్య శాఖ ఉన్నతాధికారులు, డీఎంహెచ్‌వోలు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఇటీవల వరంగల్ ఎంజిఎం ఆసుపత్రిలో విద్యుత్ కోత కారణంగా రోగులు ఇబ్బందులు ఎదుర్కొన్న నేపథ్యంలో సోమవారం ఆ శాఖ ఉన్నతాధికారులు, అన్ని జిల్లాల డీఎంహెచ్‌వోలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే నెల నుంచి వర్షాకాలం ప్రారంభం కానున్న దృష్ట్యా ఆసుపత్రుల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలిగే అవకాశం ఉందన్నారు. దీంతో రోగులు సైతం ఇబ్బందులకు గురవుతారనీ, ఈ విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కొరత రాకుండా ఎప్పటి కప్పుడు స్థానిక పరిస్థితులను సమీక్షిస్తుండాలనీ, అవసరమైన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. అలాగే, రానున్న వర్షాకాలంలో మలేరియా, డెంగీ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్న దృష్ట్యా అవసరమైన సిబ్బంది అప్రమత్తంగా ఉండాలనీ, మందులను ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. అలాగే, ఆసుపత్రుల నిర్వహణ, రోగులకు వైద్య సేవలు అందించే విషయంలో మీడియాలో ఎలాంటి నెగెటివ్ వార్తలకు అవకాశం లేకుండా చూసుకోవాలని సూచించారు. కాగా, మంత్రి దామోదర టెలిక్పారెన్స్ సందర్భంగా పలు జిల్లాల డీఎంహెచ్‌వోలు తమ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకు రాగా, సాధ్యమైనంత వరకు అన్ని సమస్యలను పరిష్కరిస్తామని స్పష్టం చేశారు.

# ఎస్ఎస్‌సి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీకి 51,237 మంది దరఖాస్తు

## జూన్ 3 నుంచి 13 వరకు పరీక్షలు

## 170 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు..

## 1300 మంది ఇన్విజిలేటర్ల ఏర్పాటు

**హైదరాబాద్, మే 27, ప్రభాతవార్త :** రాష్ట్రంలో మార్చిలో నిర్వహించిన 10వ తరగతి వార్షిక పరీక్షల్లో ఫెయిలైన విద్యార్థుల కోసం నిర్వహించే అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలను జూన్ 3 నుంచి 13 వరకు నిర్వహించనున్న సంగతి తెలిసిందే. అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకి 51,237 మంది దరఖాస్తు చేసుకున్నారు. వారి కోసం రాష్ట్ర వ్యాప్తంగా 170 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు ప్రభుత్వ పరీక్షల డైరక్టర్ ఏ కృష్ణారావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షలను ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలను నిర్వహించనున్నారు. పరీక్షలకి దరఖాస్తు చేసుకున్న 51,237 మందిలో 31,625 మంది బాలురు ఉంటే.. 19,612 మంది బాలికలున్నారు. పరీక్షల కోసం 1300 మంది ఇన్విజిలేటర్లను నియమించినట్టు తెలిపారు. జూన్ 3 నుంచి 13 వరకు నిర్వహిస్తున్న పరీక్షలకి సంబంధించి ఫస్ట్ లాంగ్వేజ్(కంపోజిట్ కోర్సు) పరీక్షని ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.50 వరకు నిర్వహించనున్నారు. మిగిలిన పరీక్షలను 9.30 నుంచి 12.30 వరకు నిర్వహిస్తారు. సైన్స్ పరీక్షను రెండు రోజులపాటు నిర్వహిస్తారు. సైన్స్ పరీక్షలోని పార్ట్-1 ఫిజికల్ సైన్స్‌ను ఒక రోజు ఉదయం 9.30 గంటల నుంచి 11 గంటల వరకు.. రెండో రోజు పార్ట్-2 బయాలజికల్ సైన్స్‌ను కూడా ఉదయం 9.30 గంటల నుంచి 11 గంటల వరకు నిర్వహిస్తారని తెలిపారు. ఇప్పటికే విద్యార్థులకి సంబంధించిన హాల్ టికెట్లను ఎస్ఎస్‌సీ బోర్డు వెబ్‌సైట్‌లో పొందుపరచినట్టు తెలిపారు. పాఠశాలల నుంచి కూడా తీసుకోవచ్చని స్పష్టం చేశారు.

# మోడల్ స్కూళ్లలో ఇంటర్ అడ్మిషన్ల దరఖాస్తు గడువు పెంపు

## 31 వరకు ఆన్‌లైన్‌లో అవకాశం

**హైదరాబాద్, మే 27, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని మోడల్ స్కూల్స్‌లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో అడ్మిషన్లకు దరఖాస్తులను ఆహ్వానించారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తులను ఈ నెల 25 వరకు స్వీకరించనున్నట్టు గతంలోనే ప్రకటించారు. దరఖాస్తు గడువును పొడిగిస్తున్నట్టు మోడల్ స్కూల్స్ అడిషనల్ డైరక్టర్ ఎస్ శ్రీనివాసచారి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 10వ తరగతి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు ఆన్‌లైన్‌లో 2024-25 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో అడ్మిషన్లకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇంగ్లీష్ మీడియంలో ఇంటర్ విద్యను కొనసాగించనున్నట్టు స్పష్టం చేశారు.

ఆసక్తి కలిగిన విద్యార్థులు ఈ నెల 31 లోపుగా మొదటి విడత అడ్మిషన్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇంటర్‌లో ఎంపీసీ, బైపీసీ, ఎంఈసీ, సీఈసీ గ్రూపుల్లో అడ్మిషన్లు ఇవ్వనున్నట్టు ప్రకటించారు.

ఒక్కో గ్రూపులో 40 సీట్ల చొప్పున తీసుకోనున్నట్టు ప్రకటించారు. పూర్తి వివరాల కోసం మోడల్ స్కూల్ అధికారిక వెబ్‌సైట్‌లో చూడాలని సూచించారు. ఎంపికైన విద్యార్థుల ఒరిజినల్ సర్టిఫికెట్ల పరిశీలను జూన్ 5 నుంచి 7 వరకు సంబంధిత మోడల్ స్కూల్ జూనియర్ కాలేజీల్లో నిర్వహించనున్నట్టు శ్రీనివాసచారి స్పష్టం చేశారు.

# ఐఎఎస్‌ల బదలీలకు కసరత్తు!

## కోడ్ ముగిశాక మార్పులు

**హైదరాబాద్, మే 27, ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం మళ్లీ ఐఎఎస్, హెచ్ఒడీలు పలువురిని బదిలీ చేయనుంది. ప్రస్తుతం రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లో ఉండటంతో అది ముగిసిన తదుపరి బదిలీలు ఉంటాయని తెలుస్తోంది. దీనికి సంబంధించిన కసరత్తు జరుగుతున్నట్లు సమాచారం. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తదుపరి డిసెంబరు, జనవరి నెలల్లో కొందరు అధికారు లను బదిలీ చేసినా ఎన్నికల కోడ్‌తో మళ్లీ కొన్ని బదిలీలు చేయాల్సి వచ్చింది. దీంతో పాటు ప్రధానంగా ముఖ్యమంత్రి కార్యాలయంలో పని చేస్తున్న పలువురితో పాటుగా, కీలక బాధ్యతల్లో ఉన్న మరికొందరిని కూడా మార్పు చేయాలని రాష్ట్ర సర్కార్ భావిస్తోంది. వీరి స్థానంలో కేంద్ర సర్వీసుల నుండి కూడా కొందరిని తీసుకు రావాలనే దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. వీరితో పాటు వివిధ శాఖల హెచ్‌వోడీలను కూడా మార్చే అవకాశం ఉన్నట్లు అధికారవర్గాల్లో ప్రచారం జరుగుతోంది. కొన్ని జిల్లాల కలెక్టర్ల మార్పులపై చర్చలు సాగుతున్నట్లు సమాచారం.

## టిజిఎస్ఆర్టీసీ ఐటిఐ కళాశాలల్లో ప్రవేశాలకు ఆహ్వానం

**హైదరాబాద్, మే 27, ప్రభాతవార్త :** వరంగల్‌లోని టీజీఎస్ఆర్టీసీ ఐటీఐ కళాశాలల్లో వివిధ ట్రేడ్‌లలో ప్రవేశాలకు ఆసక్తి గల విద్యార్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. మెటార్ మెకానిక్ వెహికిల్, మెకానిక్ డీజిల్, వెల్డర్, పెయింటర్ ట్రేడ్‌లలో ప్రవేశాలు జరుగుతున్నాయి. ఈమేరకు సోమవారం విడుదల చేసిన ప్రకటనలో స్వయం ఉపాధి రంగంలో స్థిరపడాలనుకునే నిరుద్యోగ యువతకు శిక్షణ అందించడంతో పాటు తక్కువ వ్యవధిలో నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో ఈ ఐటీఐ కళాశాలను సంస్థ ఏర్పాటు చేసింది. నిపుణులైన అధ్యాపకులతో పాటు అపార అనుభవం కలిగిన ఆర్టీసీ అధికారులచే తరగతులను నిర్వహిస్తోంది. ఈ ట్రేడ్‌లలో ప్రవేశం పొందిన విద్యార్థులకు కోరుకున్న టీజీఎస్ఆర్టీసీ డిపోల్లో అప్రెంటిషిప్ సౌకర్యం సైతం కల్పిస్తోంది. ఐటీఐ కోర్సుల్లో చేరాలనుకునే విద్యార్థులు వరంగల్ ఐటీఐ కళాశాల ఫోన్ 9849425319 నంబరులో సంప్రదించవచ్చని పేర్కొంది. ఆసక్తి కలిగిన విద్యార్థులు జూన్ 10 తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సంస్థ పేర్కొంది.

# పండిట్ నెహ్రూకు సిఎం రేవంత్ నివాళులు



**హైదరాబాద్, మే 27, ప్రభాతవార్త:** దేశతొలి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ 60 వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన నివాసంలో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. జూబ్లీహిల్స్‌లో జరిగిన కార్యక్రమంలో సిఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ఎఐసిసి సెక్రటరీ సంపత్‌కుమార్, ఎమ్మెల్యే శ్రీహరి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నీటిపారుదల ప్రాజెక్టుల సలహాదారుడు ఎన్. రంగారెడ్డి కన్నుమూత

## ఇరిగేషన్‌కు ఆయన అందించిన సలహాలు

## విలువైనవి: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంతాపం



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 27:** నీటిపారుదల ప్రాజెక్టుల సలహాదారుడు, రిటైర్డ్ ఎస్ఈ ఎన్. రంగారెడ్డి సోమవారం మృతి చెందారు. ఇటీవల ఆయన కాలు విరగడంతో ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. చికిత్స పొందుతూనే సోమవారం ఆయన కన్నుమూశారు. పాలమూరు జిల్లాను సస్యశామలం చేసేందుకు జీవితాంతం కృషిచేసిన రిటైర్డు ఎస్ఇ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఓఎస్‌డిగా ఇరిగేష్ డిపార్టమెంట్ కన్స లెంట్‌గా పనిచేశారు.

కల్వకుర్తి, బీమా, నెట్టంపాడు, కోయిల్‌సాగర్, పామూరు రంగారెడ్డి, లిఫ్ట్ ఇరిగేషన్‌ల రూపకల్పనలో క్రియాశీలంగా పనిచేశార, ఎఎమ్మార్ ఎస్ఎల్‌బిసి లోను ఆయన కీలక పాత్రను పోషించారు. రంగారెడ్డి అంత్యక్రియలు జుబ్లిహిల్స్ మహా ప్రస్థానంలో మంగళవారం మధ్యాహ్నం 12:30 జరుగుతాయని కుటుంబసభ్యులు తెలిపారు. నీటిపారుదల ప్రాజెక్టుల సలహాదారుడు, రిటైర్డ్ ఎస్ఈ ఎన్. రంగారెడ్డి మృతి పట్ల ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఉమ్మడి మహ బూబ్‌నగర్ జిల్లా నీటి పారుదల ప్రా జెక్టుల నిర్మాణానికి ఆయన ఎంతో కృషి చేశారని అన్నారు. నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకానికి పనులు పూర్తి చేయడానికి ఇటీవలే ఆయనను సలహాదారుగా నియమించిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు. ఇరిగేషన్ విభాగానికి ఆయన అందించిన సలహాలు సూచనలు విలువైనవని ముఖ్యమంత్రి అభిప్రాయ పడ్డారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబసభ్యులకు మనోధైర్యం కల్పించాలని భగవంతుని ప్రార్థించారు.

# అమెరికాలో తెలంగాణ గేయరచయిత డా. వడ్డేపల్లి కృష్ణకు ఘనసత్కారం

## కన్నులపండువగా అమెరికా తెలుగు సంఘం చతుర్థ మహాసభలు




డా. వడ్డేపల్లికృష్ణను సత్కరిస్తున్న మల్లారెడ్డి, విజయపాల్‌రెడ్డి తదితరులు

**హైదరాబాద్ (నాంపల్లి), మే 27, ప్రభాతవార్త :** అమెరికాలోని సియోటిల్ తెలంగాణ తెలుగు సంఘం చతుర్థ మహాసభలు మూడురోజులపాటు కన్నులపండువగా జరుగుతున్నాయి. ఈ మహా సభలు ప్రఖ్యాత తెలంగాణ కవి, గేయరచయిత డా. వడ్డేపల్లి కృష్ణ రచించిన స్వాగతగీత నృత్యరూపకం వందేమాతరం శ్రీనివాస్ సంగీతం సమకూర్చగా వందలాదిమంది యువనర్తకీమణుల అద్భుత నాట్యవిన్యాసంతో అరగంటసేపు ఉత్తేజభరితంగా ప్రదర్శింపబడి హాజరైన వేలాది ప్రేక్షకులను ఉర్రూతలూగించింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్‌లు కళాకారులను ప్రశంసించగా సంఘ స్థాపకులు మల్లారెడ్డి, విజయపాల్‌రెడ్డిలు, అధ్యక్షుడు వంశీధర్‌రెడ్డిలు డా. వడ్డేపల్లి కృష్ణను ఘనంగా సత్కరించి వడ్డేపల్లికృష్ణ తెలంగాణ కవిశిరోమణి అని కొనియాడారు. అనంతరం డా. వడ్డేపల్లి కృష్ణ అధ్యక్షతన ప్రఖ్యాత అష్టావధాని పాలడుగు శ్రీచరణ్ అష్టావధానాన్ని విజయవంతం పూర్తిచేసి ప్రతీఒక్కరినీ విశేషంగా ఆకట్టుకున్నారు. శ్రీనివాస్ దత్తపది పృచ్ఛకుడుగా సియాటిన్, న్యూయార్క్, టెక్సాస్, ఫ్లోరియా పదాలనిచ్చి వీటిపేర్లతో భారతదేశ ప్రాశస్త్యాన్ని వర్ణించమనగా అవధాని అశువుగా పద్యాన్ని అల్లి భళా అనిపించుకున్నారు. వడ్డేపల్లి అధ్యక్షోపన్యాసంలో గేయయుక్తంగా అక్షరమాలనందించి ఆయన్ను అభినందించారు. చివరిగా అష్టావధాని శ్రీచరణ్‌ను శాలువా, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు.

# జూన్ 1 నుంచి ఆర్‌జియుకెటిలో దరఖాస్తులు ప్రారంభం

## టెన్త్ పాసైన విద్యార్థుల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

**హైదరాబాద్, మే 27, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఉన్న ఏకైక ట్రిపుల్ ఐటీలో అడ్మిషన్లకి నోటిఫికేషన్ వెలువడింది. బాసరలో ఉన్న రాజీవ్‌గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం (ఆర్‌జీయూకేటీ)లో 2024-25 విద్యాసంవత్సరం లో 6 సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ బీటెక్ కోర్సులో ప్రవేశాల కోసం దరఖాస్తులను జూన్ 1 నుంచి స్వీకరించనున్నట్టు యూనివర్సిటీ అధికారులు ప్రకటించారు.

దరఖాస్తులను ఆన్‌లైన్‌లో జూన్ 22 వరకు స్వీకరించనున్నారు. అర్హులైన ఆసక్తి గలిగిన అభ్యర్థులు ఆన్‌లైన్‌లో జూన్ 1 నుంచి 22 వరకు దరఖాస్తు చేసుకోవాలని యూనివర్సిటీ అధికారులు సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులకు ప్రథమ ప్రయారిటీ ఇవ్వనున్న సంగతి తెలిసిందే. యూనివర్సిటీలో మొదటి సంవత్సరంలో అన్ని బ్రాంచీల్లోన కలిపి సుమారు 1500 వరకు సీట్లు అందుబాటులో ఉంటాయి. పూర్తి వివరాలను యూనివర్సిటీ వెబ్‌సైట్‌లో పొందుపరచినట్టు యూనివర్సిటీ అధికరులు ప్రకటించారు.

# ఇడబ్ల్యుఎస్ రిజర్వేషన్‌తో ఎస్సీ, ఎస్టీ, బిసి హక్కులను కాలరాస్తున్న మోడీ

## ఓట్ల కోసం మత విద్వేషాలు రెచ్చగొడుతున్న బిజెపి: ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

**హైదరాబాద్, మే 27, ప్రభాతవార్త:** ఆర్థిక వెనుకబాటు తనం నెపంతో ఇడబ్ల్యుఎస్ రిజర్వేషన్ తీసుకొచ్చి ఎస్సీ, ఎస్టీ, బిసిలకు రిజర్వేషన్‌లో అన్యాయం చేసి వారి హక్కులను మోడీ కాలరాస్తున్నాడని కాంగ్రెస్ నాయకుడు ఎమ్మెల్సీ టి.జీవన్‌రెడ్డి ఆరోపించారు. సోమవారం గాంధీభవన్‌లో మీడియాతోనఆయన మాట్లాడుతూ దేశంలో మోడీ అధికారంలోకి వస్తే ముస్లింల రిజర్వేషన్‌లను తీసివేయాలని చూస్తున్నదని అన్నారు. ఇబిసితో అణగారిన వర్గాల అవకాశలకు దెబ్బ తెగులు తుందని ఆయన అన్నారు. పదేళ్లకాలంగా హిందూ సమాజానికి మోడీ చేసింది శూన్యమని అన్నా రు. దేశంలో 50శాతం బిసిలు, 15 శాతం ఎస్సీలు, 10శాతం ఎస్టీలు ఉన్నారని 75శాతం వారి దామాషా ప్రకారం రిజర్వేషన్‌లు ఇవ్వాలని మిగిలిన 25శాతంలో ఇతర కులాలు,ముస్లింలు ఉన్నారని ఆయన తెలిపారు. 75శాతం మందికి 52శాతం రిజర్వేషన్ ఎలా ఇస్తారి ఆయన నిలదీశారు. దళితులుగా అణగారిన వర్గాలుగా వారు పుట్టడమే నేరమా అని ప్రశ్నించారు. ఓట్ల రాజకీయం కోసం మోడీ మతవిద్వేషాలు రెచ్చగొడుతున్నారని ఆయన ఆరోపించారు. రాజ్యాంగాన్ని మార్చి పేదల హక్కులను హరించాలని కాల రాయాలని బిజెపి, సంఘ్‌పరివార్ చూస్తున్నదని ఆయన విమర్శించారు.

# నేర న్యాయవ్యవస్థ బలోపేతానికే కొత్త క్రిమినల్ చట్టాలు




వర్క్‌షాప్‌లో ప్రసంగిస్తున్న సిడిటిఐ డైరెక్టర్ రాజశేఖర్ ఐపిఎస్

## నల్సార్ యూనివర్సిటీ ప్రొఫెసర్ శ్రీకృష్ణదేవరావు

## న్యాయవ్యవస్థలో మరింత సాంకేతిక పరిజ్ఞానం: రాజశేఖర్ ఐపిఎస్

**హైదరాబాద్ (ముషీరాబాద్), మే 27, ప్రభాతవార్త:** జులై 1 నుండి మన దేశంలో అమలులోకి రానున్న కొత్త క్రిమినల్ చట్టాలతో నేర న్యాయ వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని నల్సర్ యూనివర్సిటీ ప్రొఫెసర్ శ్రీకృష్ణదేవరావు అన్నారు. సోమవారం కవాడిగూడలోని పత్రికా సమాచార కార్యాలయంలో మూడు కొత్త క్రిమినల్ చట్టాలపై అవగాహన కల్పిస్తూ వార్తలాప్-వర్క్‌షాప్ నిర్వహించారు. పీఐబీ అదనపు డైరెక్టర్ జనరల్ శృతి పాటిల్ అధ్యక్షతన జరిగిన ఈ వర్క్‌షాప్‌లో నల్సర్ యూనివర్సిటీ ప్రొఫెసర్ శ్రీకృష్ణ దేవరావు, మాజీ ఐజీ దామోదర్ ఐపీఎస్, సీడీటీఐ డైరెక్టర్ రాజశేఖర్ ఐపీఎస్‌లు ముఖ్య అతిథులుగా హాజరై నూతన చట్టాల గురించి వివరిం చారు. ఈ సంద ర్భంగా శ్రీకృష్ణ దేవరావు మాట్లాడుతూ 150 సంవత్సరాల క్రితం బ్రిటీష్ కాలం నాటి చట్టాల స్థానంలో భార తీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక సురక్ష సంహిత, భారతీయ సాక్ష్యా అధినియం అనే మూడు కొత్త చట్టాలను తీసుకురావటం జరుగుతోందని తెలిపారు. భారత శిక్షాస్మృతి (ఐపీసీ) 1860, క్రిమినల్ ప్రొజర్ కోడ్ (సీఆర్‌పీసీ)1973, ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ 1872ల స్థానంలో ఈ మూడు చట్టాలు రానున్నాయని అన్నారు. గత ఫిబ్రవరిలో భారత ప్రభుత్వం నోటిఫై చేసి, జులై 1, 2024 నుండి అమలులోకి రానున్న కొత్త క్రిమినల్ చట్టాలు శిక్ష కంటే న్యాయం పై దృష్టి సారిస్తాయని, బాధితుల కేంద్రీకృత న్యాయాన్ని నిర్ధారిస్తాయని స్పష్టం చేశారు. విచారణను వేగవంతం చేయటం ద్వారా అసమంజసమైన వాయిదాలను అరికట్టటం ద్వారా సత్వర న్యాయం అందేలా చూడటానికి కాలపరిమితిని నిర్ణయించటమే కాకుండా మారుతున్న కాలానికి అనుగుణంగా ఈ చట్టాలు నవీకరించబడ్డాయని వివరించారు. మాజీ ఐజీ దామోదర్ మాట్లాడుతూ దేశంలో నేర న్యాయవ్యవస్థను పూర్తిగా మార్చేందుకు తీసుకుంటున్న చర్యల్లో భాగంగా ఈ మూడు కొత్త క్రిమినల్ చట్టాలు ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే దిశగా ఉంటాయని, వీటిపై అందరూ అవగాహన పెంచుకోవాలని సూచించారు. బ్రిటీష్ కాలంలో రూపొందించిన చట్టాలు అప్పటి పాలకులకు అనుగుణంగా రూపొందించుకున్నారని, ఇప్పుడు రాబోతున్న నూతన చట్టాలు నేరస్తులకు శిక్ష వేయటం కంటే బాధితులకు న్యాయం అందించటమే లక్ష్యంగా రూపొందించబడ్డాయని తెలిపారు. బాధితులు ఎక్కడ ఉన్నా తమకు జరిగిన అన్యాయం పై స్మార్ట్ ఫోన్ ద్వారా ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేయవచ్చునని, ఆ ఫిర్యాదు రికార్డ్ అవుతుందని, పరిధితో సంబంధం లేకుండా సంఘటనా స్థలం నుండే ఫిర్యాదుచేసి, ఈ ఎఫ్ఐఆర్ పొందవచ్చునని పేర్కొన్నారు. నేరస్తులను విచారించేం దుకు జ్యూడీషియల్ కస్టడీ కాలపరిమితి పెంచనున్నారని తెలిపారు. ఈ నూతన క్రిమినల్ చట్టాలతో బాధితులకు న్యాయవ్యవస్థపై మరింత నమ్మకం కలుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాజశేఖర్ ఐపీఎస్ మాట్లాడుతూ న్యాయవ్యవస్థలో మరింత సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన నూతన క్రిమినల్ చట్టాలతో బాధితులకు సత్వర న్యాయం అందుతుందని అన్నారు. ఈ కొత్త చట్టాలలో ముఖ్యంగా మహిళలు, పిల్లల హక్కులపై ఎక్కువ దృష్టి పెట్టారన్నారు. రాజద్రోహాన్ని దేశ ద్రోహంగా మార్చారని, అదే విధంగా ఆర్థిక నేరాలు, సైబర్ నేరాలను వ్యవస్థీకృత నేరాలుగా వర్గీకరించినట్లు తెలిపారు. అనంతరం పీఐబీ అదనపు డైరెక్టర్ జనరల్ శృతి పాటిల్ మాట్లాడుతూ ప్రభుత్వానికి సంబంధించిన సమాచారాన్ని మీడియా ద్వారా ప్రజలకు అందించటంలో పీఐబీ ప్రముఖ పాత్ర వహిస్తోందని వెల్లడించారు. బాధిత వ్యక్తుల హక్కులను పరిరక్షించటం, నేరాల విచారణను సమర్థవంతంగా నిర్వహించటానికి కొత్త క్రిమినల్ చట్టాలకు కేంద్ర ప్రభుత్వం మెరుగులు దిద్దినట్లు తెలిపారు.

# పంచవర్ష ప్రణాళికలతో వ్యవసాయ, పారిశ్రామిక ప్రగతికి నెహ్రూ బాటలు

## ఆధునిక దేవాలయాలుగా ప్రాజెక్టుల నిర్మాణం

## తొలి ప్రధాని జవహర్‌లాల్‌కు ఘనంగా నివాళులు అర్పించిన టిపిసిసి

**హైదరాబాద్, మే 27, ప్రభాతవార్త:** పంచవర్ష ప్రణాళికలతో వ్యవసాయ, పారిశ్రామిక ప్రగతికి భారత తొలి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ బాటలు వేశారని, సామ్యావాద సమాజనిర్మాణం కోసం ప్రభుత్వరంగ సంస్థలను ఏర్పాటు చేశారని పిసిసి మాజీ అధ్యక్షుడు, మాజీ ఎంపి వి. హనుమంతరావు అన్నారు. సోమవారం గాంధీ భవన్‌లో తొలి ప్రధానమంత్రి వర్ధంతి సందర్భంగా నెహ్రూ చిత్ర పటానికి పూలమాలవేసి నివా ళులు అర్పించారు. టిపిసిసి వర్కింగ్ నప్రెసిడెంట్ మహేశ్ కుమార్‌గౌడ్, మాజీ ఎంపి వి.హను మంతరావు, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మేధావులు శ్యామ్‌మోహన్, నిరంజన్, కుమార్‌రావు పాల్గొని దేశం కోసం చేసిన నెహ్రూ సేవలు గుర్తు చేసుకున్నారు. మాజీ ఎంపి హనుమంతరావు మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్యాన్ని తరిమికొట్టిన రోజున మన దేశంలో గుండుసూది కూడా తయారుకాని పరిస్థితి నుంచి నేడు అంచలం చెలుగా దేశం ప్రగతిపథం వైపు పరుగులు పెడుతుందంటే నెహ్రూ దార్శనికత వల్లే అని ఆయన అన్నారు. మోడీని రానున్న రోజుల్లో ప్రజలు గద్దె దించుతారని నెహ్రూ మనవడిని జూన్ 5న గద్దెనెక్కిస్తారని ఆయన అన్నారు. ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ తొలి ప్రధానికి హరితవిప్లవం పారిశ్రామిక విప్లవం విజయవంతం కావడానికి ఆయన ఆనాటి సోవియట్ యూనియన్‌తో కలిసి పనిచేశారని అన్నారు. వ్యవసాయరంగంలో ఆధునికతను తీసుకొచ్చారని పంచశీలతో ఆసియాలోనే ఆయన మంచి రాజనీతిజ్ఞతను ప్రదర్శించిన నాయకుడని కొనియాడారు. టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ ఆధునిక దేవాలయాలుగా భావించే ప్రాజెక్టులను నెహ్రూ నిర్మించారని ఆయన గుర్తుచేశారు. ఈ కార్యక్రమానికి ముందు అబిడ్స్‌లో ఉన్న నెహ్రూ విగ్రహానికి పూలమాల వేశారు.

# వ్యక్తిగత అజెండాలతో సాగుతున్న కేబినెట్

## బిజెపి మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్



సోమవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఎన్‌వి ఎస్ఎస్ ప్రభాకర్

**హైదరాబాద్, మే 27, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం కేబినెట్ అంటే కలెక్టివ్ రెస్పాన్సిబిలిటీగా వ్యవహరించాలని, కానీ పనర్సనల్ రెస్పాన్సిబిలిటీగా, పర్సనల్ ఎజెండాగా నడుస్తోందని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఎన్‌వి ఎస్ఎస్ ప్రభాకర్ అన్నారు. సోమవారం పార్టీ కార్యాయలంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి, రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా పదవీబాధ్యతలు స్వీకరించినప్పటికీ నుంచి మొన్నటి వరకు జరిగిన కేబినెట్ సమావేశం వరకు తీరుతెన్నులు పరిశీలిస్తే ఎవరికి వారే యమునా తీరే అనే మాదిరిగా ఉందని దూయబట్టారు.

ఒక్కొక్క మంత్రి వద్ద రెండు నుంచి నాలుగు వరకు కీలక శాఖలు ఉన్నాయన్నారు. ప్రతిరోజు శాఖకు సంబంధించి ఒక్కొక్క అంశంలో లోసుగులు వెలుగులోకి వస్తున్నాయంటూ విమర్శించారు. రాష్ట్ర మంత్రులు శాఖపరమైన సమీక్షలే నిర్వహించడం లేదంటూ ఆరోపించారు. పరిశ్రమలు, ఐటి శాఖకు సంబంధించిన విషయంలో చిన్న తరహా, సూక్ష్మపరిశ్రమలకు వేలకోట్ల రూపాయలు సబ్సిడీలను రాష్ట్ర ప్రభుత్వం చెల్లించకుండా దాటవేస్తోందని మండిపడ్డారు.

ఐటి శాఖకు సంబంధించిన కొత్త పరిశ్రమలు దేవుడెరుగు సబ్సిడీలను రాష్ట్రప్రభుత్వం చెల్లించకుండా దాటవేస్తోందని మండిపడ్డారు. నాలుగు రోజులుగా ఉత్తమ్‌కుమార్‌రెడ్డి బాధ్యతలు నిర్వహించే సివిల్ సప్లై మంత్రిత్వశాఖకు సంబంధించి, ధాన్యం కొనుగోళ్లలో అక్రమాలు, సరఫరాలు, నిల్వలు, చర్యల్లో కుంభకోణాలు బయటకు వచ్చాయని నిప్పలు చెరిగారు. మరోవైపు ఇరిగేషన్ శాఖలోనూ ఎదురయ్యాయన్నారు. విద్యుత్ శాఖకు సంబంధించిన అనేక విషయాలను లేవ నెత్తారు. వ్యవసాయం, పరిశ్రమలు, వినియోగ దారులలకు అసలు నిరంతర విద్యుత్ సరఫరాల చేయడంలేదని నిలదీశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యవహారశైలి గురించి బాగలేదని మండిపడ్డారు. రేవంత్‌రెడ్డి నామ్ కే వాస్తే ముఖ్య మంత్రిగా దరిదాపుల్లో కానరావడం లేదన్నారు. రాష్ట్రంలో ప్రజా సమస్యలపై ప్రభుత్వ శాఖల్లో కరప్షన్‌పై ముఖ్యమంత్రి నోరువిప్పడం లేదన్నారు. మరోవైపు సిఎం నిర్వహించే సమీక్షలకు సంబంధించిన శాఖల మంత్రులే హాజరు కాలేని పరిస్థితి ఎదురైందన్నారు. రాష్ట్ర మంత్రుల వ్యవహార శైలితో రాష్ట్రానికి,న ప్రజనీకానికి తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. మంత్రి వర్గం కూర్పులోనూ ముఖ్యమంత్రి రేవంత్‌పాత్ర లేదన్నారు.

# అభయాంజనేయ స్వామి నవరాత్రులకు దొరైస్వామి విరాళం





8లో

## గ్రామ పెద్దలకు రూ.50 వేల చెక్కును అందజేసిన బ్రాండిక్స్ భాగస్వామి

విశాఖపట్నం, మే 27, ప్రభాతవార్త

అచ్చుతాపురం మండలం తిమ్మరాజుపేటలో ఘనంగా నిర్వహిస్తున్న శ్రీ ఆంజనేయస్వామి వారి నవరాత్రి జన్మదిన వేడుకల్లో బ్రాండిక్స్ అధినేత దొరస్వామి ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ వేడుకల నిర్వహణకు గాను దొరస్వామి 50 వేల రూపాయలను విరాళంగా గ్రామపెద్దలకు అందజేశారు. అంతకుముందు మిగతా 8లో



## శ్రీశైలంలో సీఎం రమేష్ దంపతుల పూజలు

- తీర్థప్రసాదాలు అందజేసిన ఆలయ అర్చకులు

అనకాపల్లి, మే 27, ప్రభాతవార్త

నంద్యాల జిల్లా శ్రీశైలం భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారి దేవస్థానంలో అనకాపల్లి కూటమి ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ కుటుంబ సమేతంగా వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. దీనిలో భాగంగా ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఛత్రపతి మహారాజ్ స్ఫూర్తి కేంద్రాన్ని కుటుంబ సభ్యులతో సందర్శించారు. స్ఫూర్తి కేంద్రంలోని ధాన్యమందిరం, మ్యూజియంలను పరిశీలించి నిర్వహణ, సదుపాయాలు గురించి సోమయాజులు నాగేశ్వరరావుని అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్థానిక పాత్రికేయులతో మాట్లాడుతూ తెలుగు రాష్ట్ర ప్రజలందరిపై స్వామి వారి ఆశీస్సులు ఉండాలని, అనకాపల్లి జిల్లా ప్రజలకు సేవ చేసే అదృష్టాన్ని ప్రసాదించాలని స్వామివారిని కుటుంబ సమేతంగా వేడుకున్నట్టు తెలిపారు.

# మండే మెహార్బానీ ఎందుకు?

- నో వెహికల్ జోన్ సిస్టమ్ హంగామా ఇంకెంతకాలం?
- కమిషనర్ సైకిల్‌పై .. మేయర్ బస్సుల్లో వస్తారు
- మిగిలిన వారంతా గేటు వరకూ వాహనాల్లో వచ్చి సీట్లలోకి నడిచి వెళతారు
- అన్ని వెహికల్స్ జీవీఎంసీ గేటు చుట్టూనే పార్కింగ్
- గేటు నుంచి సీటు వరకే నడక
- సీట్లలోకే వెహికల్స్ వెళ్లవనే... లేదంటే వేరే లెక్క








విశాఖపట్నం, మే 27, ప్రభాతవార్త

గ్రేటర్ కమిషనర్ సోమవారం వస్తే సైకిల్ పైనే ఆఫీస్‌కి వస్తారు. సాక్షాత్తూ నగర మేయర్ హరి వెంకటకుమారి కూడా బస్సులోనే ప్రయాణం చేసి ఆఫీస్‌కి వెళతారు. మీడియాలో ఫోటోలు వీడియోలు తీసి పబ్లిసిటీ అదిరిపోయేలా జరిగిపోతుంటాయి కానీ జీవీఎంసీ గేట్ వరకు తమ తమ వాహనాలల్లో వచ్చి గేట్ వరకు వచ్చి అక్కడే పార్క్ చేసుకుని ఆఫీస్ లోని సీట్లోకి వెళతారు. ఇది ప్రతి సోమవారం జరిగే నిత్యకృత్యం రామాంజనేయులు కమిషనర్‌గా ఉన్నప్పుడు ప్రవేశపెట్టిన నో పార్కింగ్ జోన్ విధానంలో ఎవరూ జీవీఎంసీ కార్యాలయంకి వాహనాల్లో వెళ్లకూడదు వారంలో ఒక రోజు వాహనాలు వాడ కుండా పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ మాత్రమే ఉపయోగించి రావాలి. వెళ్ళాలి. కొత్తలో బాగానే అమలు జరిగింది. కమిషనర్లు మారుతున్నారు. కొత్తవారు వస్తున్నారు. నో పార్కింగ్ జోన్ విధానం – మిగతా 8లో

## పారదర్శకంగా ఓట్ల లెక్కింపు

- ఎన్నికల ప్రక్రియపై అధికారులకు శిక్షణ సదస్సు
- అవగాహన కల్పించిన కలెక్టర్ మల్లిఖార్జున్, జేసీ, డీఆర్వో



8లో

## ఈసీ ఆదేశాలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలే

రాజకీయ పార్టీ నేతల సదస్సులో అనకాపల్లి ఎస్పీ కేవీ మురళి



10లో

## రైల్వే ప్రాజెక్టు పనుల పురోగతి పరిశీలన

ఈస్ట్‌కోస్ట్ జీఎం (ఇంచార్జి) ఎంకె బెహారా, వాల్తేరు డీఆర్ఎంతో కలిసి ఆరా



8లో

### చింతూరు-మారేడుమిల్లి

## ఘాట్‌రోడ్డులో ఇరుక్కున్న భారీ ట్రాలీ

- నాలుగు రాష్ట్రాల మధ్య రాకపోకలు బంద్- ప్రయాణికులకు నరకయాతన - కిలోమీటర్ల కొద్ది వాహనాల జామ్





8లో



## మళ్లీ పెరగనున్న ఉష్ణోగ్రతలు

- జూన్ 3 వరకు ఉండే అవకాశం

విశాఖపట్నం,మే 27 ప్రభాతవార్త :

రాష్ట్రానికి నైరుతి రుతుపనాలు వచ్చే వరకు వేడి, ఉక్కపోత కొనసాగుతాయని వాతావరణ శాఖ నిపుణులు చెబుతున్నారు. మంగళవారం నుంచి జూన్ 3 వరకు ఉష్ణోగ్రతలు మరింత గరిష్టంగా పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఒకవేళ బంగాళాఖాతంలో తుఫాను ఏర్పడి.. వర్షాలు కురిస్తే వాతావరణం చల్లబడుతుందని ప్రజలు భావించారు. కానీ రెమాల్ తుఫాన్ బంగ్లాదేశ్ వైపు వెళ్లిపోవడంతో ఉష్ణోగ్రతలు మళ్లీ పెరిగాయి. అటు తెలంగాణాలోనూ జూన్ 1 వరకూ పొడి వాతావరణం కొనసాగుతుంది.

## త్రుటిలో తప్పిన పెను ప్రమాదం

డివైడర్‌పైకెక్కిన యాత్ర బస్సు




9లో

## 210 కిలోల గంజాయి పట్టివేత



9లో

## బాలికపై అత్యాచారం కేసులో ఒకరికి 20 ఏళ్లు జైలు




8లో

## కంబోడియా సైబర్ కేసులో..
## మరో మైలురాయిని అధిగమించిన పోలీసులు



8లో

- ప్రధాన ముఠా మొత్తాన్ని వెతికి కనిపెట్టడానికి లోతైన దర్యాప్తు
- స్పెషల్ పోలీస్ బృందాలు ఏర్పాటు

## స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ హాళ్లు పరిశీలన



8లో

- భారీ వాహనాలను అనుమతించొద్దు
- సిసి కెమెరాల నిఘా పెంచండి
- అధికారులను ఆదేశించిన అల్లూరి కలెక్టర్ విజయ సునీత

## మండే మెహర్బానీ ఎందుకు?

7వ పేజీ తరువాయి..

అమలు అయితే కొనసాగుతుంది కానీ .. దీని ప్రధాన ఇతివృత్తం మాత్రం దెబ్బతిని పక్కదారి పట్టేస్తుంది. జీవీఎంసీ గేట్ వరకు వచ్చే వాహనాల కారణంగా కాలుష్యం కార్యాలయంలోకి మాత్రం రాదని కమిషనర్ నమ్మడంలో అంతరంగం ఏంటనేది అయనకే తెలియాలి. కార్పొరేషన్‌కి వచ్చే వివిధ పనులపై వచ్చేవారు వల్ల కాలుష్యం పెరిగిపోతుంది. కానీ గేట్ బయట వరకూ వచ్చిన కాలుష్యం కార్యాలయంలోకి వెళ్లదా అని ప్రశ్నిస్తున్నారు. కేవలం ఫోటోలు పబ్లిసిటీకి మాత్రమే ఉపయోగింకుంటున్న నో పార్కింగ్ జోన్ నో పొల్యూషన్ కాన్సెప్ట్ ఎవరికి ఎంత వరకూ ప్రయోజనాన్ని ఇస్తుంది. ఏ ప్రయోజనాన్ని ఇస్తుంది అని ప్రశ్నించారు. నో పొల్యూషన్ నో వెహికల్ నో పార్కింగ్ జోన్ వ్యవస్థ వల్ల ప్రయోజనం శూన్యం అనేది కమిషనర్ ఎప్పుడు గుర్తిస్తారని అడుగుతున్నారు.

## అభయాంజనేయస్వామి నవరాత్రులకు రూ.50 వేల విరాళం

7వ పేజీ తరువాయి..

గ్రామస్థులు ఆయనకు ఘన స్వాగతం పలికి సన్మానించారు. గత ఏడాది ...ఈ ఏడాది కూడా రూ.50 వేలు వంతున విరాళం అందించి ప్రోత్సహిస్తున్న దొరస్వామి సేవలను కొనియాడారు. ఈసందర్భంగా దొరస్వామి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో అధ్యాత్మిక కార్యక్రమాల నిర్వాహణతో భారతీయ సంస్కృతి వికాసానికి మరింత దోహదం చేస్తుందని అన్నారు. ఈ వేడుకల్లో భాగంగా తెలంగాణ రాష్ట్రం వరంగల్ జిల్లా కాకతీయ కళాబృందం వారిచే నిర్వహించిన కోలాటం నవరాత్రి కార్యక్రమాలు అకట్టుకున్నాయి. శ్రీ అభయాంజనేయస్వామి సంఘం శ్రీ మణికంఠ సంఘం, బాల వినా యక సంఘం పంచాయితీ పాలకవర్గం, ఉత్సవ కమిటీ వార్ల ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. స్థానిక నాయకులు, గ్రామ సర్పంచ్ శరగడం భాగ్యలక్ష్మి, శివబాపునాయుడు, శరగడం నాగార్జున, ఆడారి నరి ్సంగరావు బవిరిశెట్టి రవికుమార్ ఉప సర్పంచ్ భీమిశెట్టి రాము, తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా ఓట్ల లెక్కింపు ప్రక్రియ

విశాఖపట్నం, మే 27, ప్రభాతవార్త

పొరపాట్లకు తావులేకుండా అత్యంత పారదర్శకంగా ఓట్ల లెక్కింపు ప్రక్రియ నిర్వహించాలని అధికారు లందరూ సమాయత్తంగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ డా ఎ. మల్లికార్జున పేర్కొన్నారు. లెక్కింపు ప్రక్రియలో పాల్గొనే అధికారులు సిబ్బంది ప్రతి అంశంపైనా క్షుణ్ణమైన అవగాహన కలిగి ఉండాలని సందేహాలుంటే శిక్షణ సమయంలోనే నివృత్తి చేసుకోవాలని సూచించారు. జూన్ 4వ తేదీన జరిగే సార్వత్రిక ఎన్నికలకు సంబంధించిన ఓట్ల లెక్కింపు ప్రక్రియపై స్థానిక చిల్డ్రన్ ఏరీనాలో సోమ వారం ఉదయం నిర్వహించిన ఒక్క రోజు శిక్షణ సదస్సులో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. పలు అంశాలుపై సూచనలు చేశారు. ఓట్ల లెకి ్కంపు విధానలపై మార్గనిర్దేశం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో పోలింగ్ ప్రక్రియను అందరూ చాలా సమర్ధవంతంగా నిర్వహించారని దాని ఫలితంగా శాతం నమోదయ్యిందని ప్రతి ఒక్కరికి ఈ వేదిక నుంచి అభినందనలు తెలిపారు. అదే చొరవను కౌంటింగ్ ప్రక్రియలో కూడా చూపించి విజయవంతంగా విధులు నిర్వర్తించా లని హితవు పలికారు. శిక్షణ దశలో అన్ని అంశాలపై పట్టు సాధించాలని సందేహాలుంటే నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఎలాంటి ఘర్షణ వాతావరణం చోటు చేసుకోకుండా ఆర్వోలు, అప్రమత్తంగా ఉండాలని సమయ స్ఫూర్తితో వ్యవహరించి పరిస్థితిని చక్కదిద్దాలని సూచిం చారు. కౌంటింగ్ ప్రక్రియ అంతా పూర్తి పారదర్శక విధానంలో పూర్తి స్థాయి పర్యవేక్షణలో జరుగుతుం దని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి అంశమూ వీడియో రికార్డింగ్ జరుగుతుందని అలాగే సీసీ కెమెరాలు కూడా ఉంటాయని స్పష్టం చేశారు. ఈవీఎంలో నిక్షిప్తమైన ఓట్ల లెక్కింపు సమయంలో బెల్ ఇంజనీర్లు అందుబాటులో ఉంటారని అనుకోని విధంగా సాంకేతిక సమస్యలు వస్తే కంగారు పడొద్దని వారి సహాయం తీసుకోవాలని సూచించారు. కౌంటింగ్ ప్రక్రియఅంతా పూర్తి పారదర్శక విధానంలో పూర్తి స్థాయిపర్యవేక్షణలో జరుగుతుందని తెలిపారు. పోస్టల్ లెక్కింపు సమయంలో సంయమనం పాటించా లని అత్యంత జాగ్రత్తగా ఉండాలని చిన్నపాటి తప్పిదాలు కూడా జరగకుండా అప్రమత్తంగా ఉంటూ ప్రక్రియను నిర్వహించాలన్నారు. జిల్లా రెవెన్యు అధికారి కె. మోహన్ కుమార్ పలు అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులకు అవగాహన కల్పించారు. కౌంటింగ్ హాల్ నమూనా అధికా రుల బాధ్యతలు తదితర అంశాలను విడమరిచి చెప్పారు. నివేదికలు తయారీలో ఫలితాల వెల్లడిలో అనుసరించాల్సిన పద్ధతులపై వివరించారు. వివిధ అసెంబ్లీ నియోజక వర్గాల ఆర్వోలు ఏఆర్వోలు, కౌంటింగ్ సూపర్ వైజర్లు, అసిస్టెంట్ సూపర్ వైజర్లు, ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## రైల్వే ప్రాజెక్టుల పనుల పురోగతి పరిశీలన

విశాఖపట్నం, మే 27, ప్రభాతవార్త


విశాఖ పోర్టు ఆథారిటీ , విశాఖ కంటైనర్ టెర్మినల్ ప్రైవేట్ లిమిటెడ్ పరిధిలో జరుగుతున్న వివిధ రైల్వే ప్రాజెక్టుల పురోగతిని పరిశీలించే నిమిత్తం వాల్తేరు డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ సౌరబ్‌ప్రసాద్ తో కలిసి ఈస్ట్ కోస్ట్ రైల్వే జనరల్ మేనేజర్ (ఇంచార్జి) ఎంకె ఎస్‌వో పోర్టును సందర్శించారు. ఈసందర్భంగా రైల్వే సంబంధిత అంశాలను పోర్టు డిప్యూటీ చైర్మన్ దుర్గేష్ కుమార్ దుబే వారికి వివరించారు. సరుకు రవాణాను మరింత పెంపొందించేందుకు రేక్‌లను కేటాయించాలని డిప్యూటీ చైర్పర్సన్ విజ్ఞప్తి చేశారు. పోర్టు పరిధిలో జరుగుతున్న రైల్వే విద్యుదీకరణ అంశాలను సైతం వివరిం చారు. పోర్టు పరిధిలో జరుగుతున్న రైల్వే సంబంధిత అభివృద్ధి పనులకు తమ పూర్తి సహకారాన్ని అందిస్తామని ఈస్ట్ కోస్ట్ రైల్వే జనరల్ మేనేజర్ (ఇంచార్జి) ఎంకె శ్రీవా ఈసందర్భంగా హామీ ఇచ్చారు. సమావేశంలో పోర్టు ఉన్నతాధికారులతో పాటు రైల్వే అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## చింతూరు-మారేడుమిల్లి ఘాట్‌రోడ్డులో ఇరుక్కున్న భారీ ట్రాలీ

చింతూరు, మే 27, ప్రభాతవార్త

చింతూరు-మారేడుమిల్లి ఘాట్ రోడ్డులో భారీ ట్రాలీ రోడ్డుపై అడ్డంగా ఇరుక్కుంది.దాంతో రెండు రోజులుగా నాలుగు రాష్ట్రాల మధ్య రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.వందలాది వాహనాలు ఘాట్ రోడ్డుపై ఇరువైపులా నిలిచిపోయాయి.అత్యవసర పరిస్థితులు ఉన్నా ఒక్క ద్విచక్రవాహనాలు తప్ప (అతికష్టం మీద) వేరే అవకాశం లేకుండా పోయింది.దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ఈ విధంగా ఉన్నాయి.గుజరాత్ నుండి రాజమండ్రి సమీపంలోని ఆయిల్ కార్పొరేషన్ కర్మాగారానికి క్రూడాయిల్ ఫిల్టర్ యంత్రాన్ని తరలిస్తున్నారు. దీని బరువు 30 టన్నులు.దీనిని యన్ఎల్ 01.ఎహెచ్ 4004 నెంబరుగల 18 చక్రాల ట్రాలీపై తరలిస్తున్నారు.రాజమండ్రి కర్మాగారం నుంచి రూట్ మ్యాప్‌లో లోకేషన్ షేర్ చేయటంతో గుగుల్ రూట్‌మ్యాప్‌లో షార్ట్ కట్ మార్గం వయా చింతూరు-మారేడుమిల్లి ఘాట్ రోడ్డు చూపించిందంట.దాంతో ఈ రహదారిపై అవగాహన లేని డ్రైవరు ఘాట్ రోడ్డుపైకి వెళ్ళిపోయారు.చింతూరుకు సరిగ్గా 27 కిలోమీటర్ల దూరంలో (నేలా వాలిపైన) ఘాట్ ఎక్కుతుండగా మారేడుమిల్లి నుండి ఒక క్రేటరాకారంలో కొందరు యువకులు చూసుకొని వచ్చారు.ట్రక్కుల్లో ప్రమాదాన్ని పసిగట్టిన ట్రాలీ డ్రైవర్ బ్రేకువేయటంతో ఘాట్ ఎక్కాల్సిన ట్రాలీ వెనక్కు జారిపోయి రోడ్డుకు అడ్డం తిరిగింది.ఈ ఘటన ఆదివారం సాయంత్రం 5 గంటల ప్రాంతంలో చోటుచేసుకుంది.ఘాట్ రోడ్డులో వాహనాలు జామ్ అవ్వటం షరామామూలే కావటంతో క్లియర్ అవుతాయన్న ఆలోచనతో ఇరువైపుల వాహనాలు బారులు తీరాయి. బస్సులు,లారీలు,వ్యాన్లు,కార్లు,మ్యాజిక్‌లు,ఆటోలు ఇలా వందలాది వాహనాలు నిలిచిపోయాయి.రాత్రి అంత అక్కడే చిక్కుకొని పోయిన ప్రయాణికులు తెల్లవారిన తరువాత నడకమొదలెట్టి గమ్యస్థానాలకు చేరుకుంటున్నారు. భారీ క్రేన్ వస్తే తప్ప ట్రాఫిక్ క్లియర్ అవ్వదు. రాజమండ్రి నుండి భారీ క్రేన్ వచ్చి రోడ్డుకు అడ్డంగా ఇరుక్కొని పోయిన ట్రాలీని తొలగిస్తే తప్ప రాకపోకలకు అవకాశం లేదు.లేదా జేసీబీ సహాయంతో ట్రాలీ ముందు భాగంలో మట్టిని తొలగించగలిగితే కార్లు,ఆటోలు,మ్యాజిక్ వంటి చిన్న వాహనాలు వెళ్ళే అవకాశం ఉంటుంది.ఆ విధంగా అధికారులు చర్యలు చేపడితే కాస్త వెసులుబాటు కలిగే అవకాశం ఉంటుంది.భారీ వాహనాల నియంత్రణ లేకనే అవస్థలు .. ఘాట్ రోడ్డు మలుపుల్లో భారీ ట్రాలీలు,లాంగ్‌ఛాసిస్ వాహనాలు వెళ్లటం కష్టం.దూరం భారం కాకుండ నాలుగు రాష్ట్రాలను కలిపే ఈ రోడ్డు చింతూరు-మారేడుమిల్లి రోడ్డు కావటంతో ఈ రోడ్డు ప్రాధాన్యత సంతరించుకుంది.అయితే మలుపుల్లో తిరగలేని వాహనాల రాకపోకలను చింతూరు మండలం తులసిపాక చెక్‌పోస్టు వద్ద,మారేడుమిల్లి పోలీసు స్టేషన్ వద్ద ఆపివేయగలిగితే ఇటువంటి సమస్యలు దాదాపు రాకుండా ఉంటాయి.మరి ఆ విధంగా చర్యలు కూడా ఉండాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## ఘనంగా జాబ్ ఎచీవర్స్ డే



జగదాంబ, మే 27,ప్రభాతవార్త

స్థానిక మిసెస్ ఎవిఎన్ పాలి టెక్నిక్ కళాశాలలో జాబ్ ఎచీవర్స్ డే కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఇసిఇ, ఇఇఇ, ఎంఇ సిహెచ్, సిఎంఇ, సిబిల్ విభాగానికి చెందిన మిసెస్ ఎవి ఎన్ కళాశాల పాలిటెక్నిక్ విద్యార్థిని, విద్యార్థులకు జాబ్ ఆఫర్ లెటర్స్ అందించారు. ముఖ్యఅతిథిగా మిసెస్ ఎవిఎన్ కళాశాల కరస్పాండెంట్ అదీప్ భోనోజీరావు గౌరవ తిథులుగా బిహెచ్ సంతోషికుమారి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జోన్4 జివిఎంఇసవిఎస్‌పి, ప్రొఫెసర్‌ఎస్. శ్రీనివాసరావు హెచ్‌ఒడి ఫిజిక్స్ డిపార్ట్‌మెంట్ ఎయు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ తమ్మినేని వెంకట మురళీ విద్యార్థులను అభినందిస్తు విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌కై తగిన సూచనలు ఇచ్చారు.ప్రొఫెసర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులను అభినందిస్తు టెక్నికల్‌జాబ్ అనుభవం, ఆవశ్యకత, ఉన్నత విద్య భవిష్యత్ ప్రణాళికలను విశదీకరించారు. మిసెస్ఎవిఎన్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.సింహాద్రి నాయుడు ప్రసంగిస్తు భవిష్యత్ ఉద్యోగ అవకశాలను విద్యార్థుల ప్రాక్టికల్ నాలెడ్జ్‌యొక్క ప్రాముఖ్యతను వివరించారు. వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

## ముమ్మర తనిఖీలు నిర్వహించిన పోలీసులు

### కార్డెన్ సెర్చ్ ఆపరేషన్‌లో 36 వాహనాలు సీజ్



ఎస్.రాయవరం, మే 27, ప్రభాతవార్త

మండలంలోని ముఖ్య వ్యాపార కేంద్రమైన అడ్డురోడ్డు తిమ్మాపురంలో పోలీసులు కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. జిల్లా ఎస్పీ కె.వి. మురళీకృష్ణ ఆదేశాల మేరకు నర్సీపట్నం డిఎస్పీ మోహన్ ఆధ్వర్యంలో నక్కపల్లి, పాయకరావుపేట సర్కిల్ ఇన్స్‌పెక్టర్లు జి.అప్పన్న, అప్పలరాజులు కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 150 ద్విచక్ర వాహనాల రికార్డులను తనిఖీ చేయగా సరైన పత్రాలు లేని 36వాహనాలను స్వాధీన పరుచుకున్నారు. ఈ సందర్భంగా సీఐ అప్పన్న మాట్లాడుతూ ఎన్నికల ఫలితాల విడుదల వరకు జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ అమలులో ఉన్నదని ఎటువంటి అవాంఛనియా సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.రాయవరం ఎస్ఐ విభూషణరావు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## నక్కపల్లి గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం

నక్కపల్లి, మే 27, ప్రభాతవార్త



నక్కపల్లి గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా విద్యార్థులకు న్యూస్ పేపర్, ఇతిహాసాల గురించి, సనాతన భారతీయ ధర్మం గురించి చరిత్ర అధ్యాపకులు గోవిందరావు విద్యార్థులకు బోధించారు. లైబ్రెరియన్ గోవిందరావు, విద్యార్థులు గ్రంథాలయాన్ని ఎక్కువగా ఉపయోగించుకోవాలని చెప్పారు.

## చినదొడ్డిగల్లు గ్రంథాలయంలో క్యారమ్స్ పోటీలు



నక్కపల్లి, మే 27, ప్రభాతవార్త

ఆటలతో చిన్నారుల్లో మానసికంగా ఎదుగుదల ఉంటుందని గ్రంథాలయాధికారి కె. జనార్ధన్ పేర్కొన్నారు. నక్కపల్లి మండలం చిన దొడ్డిగల్లు శాఖ గ్రంథాలయంలో సోమవారం గ్రంథాలయాధికారి జనార్ధన్ ఆధ్వర్యంలో వేసవి విజ్ఞాన శిబిరం కార్యక్రమం నిర్వహించారు. చిన్నారులు క్యారమ్స్ పోటీల్లో పాల్గొనగా వారిలో విజేతలను ఎంపిక చేశారు. ఎండల్లో బయట తిరిగి అనారోగ్యం పాలయ్యేకంటే ఇలాంటి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుంటే విజ్ఞానం, ఆనందరం రెండు కలిసి వస్తాయని జనార్ధన్ అన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది వి.రమణమ్మ విద్యార్థులు పాల్గొన్నారు.

## బాలికపై అత్యాచారం కేసులో ముద్దాయికి 20 ఏళ్ల జైలు శిక్ష

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

పన్నెండేళ్ల బాలికపై అత్యాచారం చేసిన కేసులో ముద్దాయి వి.శ్యామ్ సుందర్‌కు 20 ఏళ్ల జైలు శిక్ష విధిస్తూ విశాఖ స్పెషల్ ఫోక్సో కోర్టు జడ్జి ఆనంది సోమవారం తీర్పు వెలు వరించారు. వివరాలిలా ఉన్నాయి. మల్కాపురం జాలరివీధి కి చెందిన పనెండేళ్ల బాలికపై వి.శ్యామ్ సుందర్ (60) పలు మార్లు అత్యాచారం చేశాడు. బాధిత కుటుంబ సభ్యు ల ఫిర్యాదు మేరకు మల్కాపురం పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో నిందితుడిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అనంతరం స్పెషల్ ఫోక్సో కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. కోర్టు అన్ని కోణాల్లోనూ సమగ్ర విచారణ జరిపింది. శ్యామ్ సుందర్ నేరం చేసినట్టు నిరూపితం కావడంతో విశాఖ స్పెషల్ పోక్సో కోర్టు జడ్జి ఆనంది సోమవారం 20 ఏళ్ల జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించారు. రూ.5 లక్షల జరిమానా విధించినట్టు పేర్కొన్నారు. కన్విక్షన్ పడుటలో ప్రతిభ కనబరిచిన స్పెషల్ పోక్సో పీ.పీ కరణం కృష్ణ, కేసు ట్రయిల్ జరగడంలో పురోగతి చూపించిన కేసు ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ ఏసిపి కె.రంగరాజు సిబ్బందిని నగర పోలీసు కమిషనర్ డా.ఏ.రవిశంకర్ అభినందించారు.

## కాంబోడియా సైబర్ కేసులో మరో మైలురాయిని అధిగమించిన పోలీసులు

### -ప్రధాన ముఠా మొత్తాన్ని వెతికి కనిపెట్టడానికి లోతైన దర్యాప్తు -స్పెషల్ పోలీస్ బృందాలు ఏర్పాటు




(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

తక్కువ చదివినా పర్లేదు, విదేశాల్లో పెద్ద ఉద్యోగం, లక్షల్లో సంపాదన, ఏసీ రూముల్లో డేటా ఎంట్రీ ఆపరేటింగ్ అని చెప్పి నిరుద్యోగ యువకులను నమ్మిస్తూ వారిని సైబర్ నేరాలను చేయడానికి కంబోడియా, మయన్మార్, బ్యాంకాక్ వంటి దేశాలలో పనిచేస్తున్న చైనా కంపెనీలకి తరలిస్తున్న ఏజెంట్లను ఇదివరకే అరెస్ట్ చేసిన విశాఖపట్నం సైబర్ క్రైమ్ పోలీసులు ఇప్పుడు అదే కేసులో మరో మైలురాయిని అధిగమించారు. ఇటీవల ఆపరేషన్ కాంబోడియా పేరుతో డేటా ఎంట్రీ ఆపరేటర్ ఉద్యోగాల పేరిట కాంబోడియా సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకున్న యువతను పోలీస్ కమిషనర్ డా.ఏ.రవిశంకర్, చొరవతో సుమారు 25 మంది సైబర్ నెరగాళ్ల వలలో చిక్కుకుని కాంబోడియాకు వెళ్లి చైనా ఆధారిత కంపెనీలలో స్కామ్ జాబ్స్ తప్పనిసరి పరిస్థితుల్లో చేస్తున్న అమాయకపు యువకులను, క్షేమంగా వైజాగ్ తీసుకు వచ్చారు. విశాఖపట్నంకు చెందిన పి.సాయి ముఖేష్, మహేంద్ర, ఉద్దవోలు ఆశిక్, మనీ విజయభాస్కర్ సాయి గౌడ, తెరపల్లి రాజేష్, సెడగం శరత్ కుమార్, నాగేంద్ర, మధుర్ మహమ్మద్, ఆలీ మహమ్మద్ అష్రఫ్, హైదరాబాద్‌కు చెందిన షేక్ షబ్బీర్ అహ్మద్,రుద్ర బోయిన వెంకటేశ్వరరావు, పాండిచ్చేరికి చెందిన రాజేంద్రన్ ప్రకాష్, శ్రీనివాస్ గుణశీలన్, కోలకతాకు చెందిన రావత్ రాహుల్ కుమార్, హర్యానాకు చెందిన అమర్పాల్, చెన్నైకి చెందిన గోపాల్ కుమార్, ఉత్తరప్రదేశ్‌కు చెందిన అబ్దుల్ మజీద్, రావణ్ ఉత్తరాఖండ్ చెందిన రోహిత్ సింగ్ బెస్ట్, చెన్నైకి చెందిన శివ మురుగేషన్ ఎర్నాకులం కు చెందిన మహమ్మద్ రిజ్వాన్, తమిళనాడుకు చెందిన రాహుల్ ప్రకాష్, విజయ్, రాజేష్, శ్రీకాకుళంకు చెందిన రిషి, రాష్ట్రంలో వివిధ ప్రాంతాలకు చెందిన ఆలీ అహ్మద్ అశ్రాఫ్, మెజార్ మహమ్మద్‌లను పోలీస్ కమిషనర్ రవిశంకర్, జాయింట్ సీపీ ఫకీరప్ప ఇతర పోలీసు ఉన్నతాధికారులు కృషితో ఆపరేషన్ కాంబోడియా విజయవంతం చేసి వారిని క్షేమంగా ఇండియాకు తీసుకువచ్చారు. ఇంకా కాంబోడియాలో చిక్కుకొని ఉండిపోయిన బాధితుల తెసుకురావడం కోసం కాంబోడియాలో గల ఇండియా రాయబార కార్యాలయంతో ఎప్పటికప్పుడు పోలీస్ ఉన్నతాధికారులు సంప్రదింపులు జరు పుతూ కాంబోడియాలో చిక్కుకున్న అమాయకులను ఇండియా తెసుకురావడం కోసం ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తున్నారు. దీని వెనుక ఉన్న ప్రధాన ముఠా మొత్తాన్ని వెతికి కనిపెట్టడానికి లోతైన దర్యాప్తు చేపడుతున్నారు. దానికి స్పెషల్ పోలీస్ బృందాలని కూడా ఏర్పాటు చేశారు.ఎవరైనా ఇటువంటి ఏజెంట్ చేతిలో మోసపోయినట్లయితే వెంటనే సైబర్ క్రైమ్ ఇన్స్‌పెక్టర్ కె.భవాని ప్రసాదరావు ఫోన్ నెంబర్ 9490617917కి, కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ 0891-2565454, సీపీ వాట్సప్ నెంబర్ 9493336633కి కాల్ చేసి సంప్రదించాలని తెలిపారు. ఎవరైనా సరే సైబర్ నేరగాళ్ల చేతిలో మోస పోయి డబ్బులు పోగొట్టుకున్నట్లయితే వెంటనే 1930కి కాల్ చేసి రిపోర్ట్ చేయడం ద్వారా పోగొట్టుకున్న డబ్బులని తిరిగి తెచ్చుకోవచ్చని సూచించారు. ఇటువంటి సైబర్ క్రైమ్ ఫిర్యాదుకైనా 1930కి కాల్ చేయాలని పోలీసులు సూచించారు.

## చలన చిత్ర రంగం నుండి రాజకీయ రంగం వరకు శాసించిన ఘనుడు

### దేవుళ్ళ రూపాలకు అతడో ప్రతి రూపం -నేడు ఎన్.టి.ఆర్ 101వ జన్మదినం

విఆర్ పురం, మే 27, ప్రభాతవార్త



నందమూరి తారక రామారావు. ఈ పేరు మరో తరం మారిన మాసకబారదని చెప్పటంలో ఎలాంటి సందేహం లేదు.ఎన్.టి.ఆర్ చలన చిత్ర రంగం నుండి మొదలు రాజకీయ రంగం వరకు శాసించిన ఘనుడు. రామారావు కృష్ణా జిల్లా, నిమ్మకూరు గ్రామంలో 1923 మే 28.న లక్ష్మయ్య చౌదరి వెంకటరమణమ్మ దంపతులకు జన్మించారు. వ్యవసాయ కుటుంబంలో పుట్టి బిఎ చదివారు. పలు ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగాలు చేశారు.

### సినిరంగ ప్రవేశంతో మలుపు తిరిగిన జీవన ప్రస్థానం...

ఎన్.టి.ఆర్ సహజంగానే అందగాడు. సినిమాలపై మక్కువతో 1947లో సిని రంగప్రవేశం చేశారు. వారి తొలి చిత్రం మనదేశం. 1982 వరకు సుమారు 292 చిత్రాల్లో నటించారు. ఎన్.టి.ఆర్ నటించిన సినిమాల్లోని దేవుళ్ళ పాత్రలు, ఆయా దేవుళ్ళ ప్రతి రూపాలుగా శాశ్వతంగా నిలిచాయి. ఇప్పటికీ ఎన్.టి.ఆర్ బొమ్మతొ ముద్రించిన దేవుళ్ళ ఫోటోలు అసలైన దేవుళ్ళుగా పూజలందుకుంటున్నాయన్నది నమ్మలేకున్నా, నగ్నసత్యం. ఎన్.టి.ఆర్ నటనకు గాను 1954లో ఫిల్మ్ ఫేర్ అవార్డు, 1986 లో పద్మశ్రీ ఇలా ఎన్నో అవార్డులు దక్కాయి.

### పార్టీ స్థాపించిన 9.నెలల్లోనే ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించిన ఎన్.టి.ఆర్...

ఎన్.టి.ఆర్ సంచలనాలకు మారుపేరు. చలన చిత్రరంగంలో ఎలాంటి సంచలనాలు నమోదు చేశారో, రాజకీయ ఆరంగేట్రం చేసి అంతకు మించిన సంచలనాలను నమోదు చేశారు. తెలుగుదేశం పార్టీని స్థాపించి, పార్టీ స్థాపించిన తొమ్మిది నెలల్లోనే 1983 మార్చి 9.న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తొలి కాంగ్రెస్ ఏతర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. 1983, 1985, 1994 మూడు సార్లు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. నేషనల్ ఫ్రంట్ పేరుతో కేంద్ర రాజకీయాల్లో జోక్యం చేసుకొని, అక్కడ విజయం సాధించారు. ఒక దశలో దేశ రాజకీయాలను సైతం శాసించారు. ఎన్.టి.ఆర్ ముఖ్యమంత్రిగా పనిచేసి నా కాలంలో అనేక కొత్త సంస్కరణలు తీసుకొని వచ్చారు. వీరు తీసుకొని వచ్చి అమలు చేసిన సంస్కరణల్లో విద్యారంగంలో సామాజిక పరంగా రిజర్వేషన్లు, ఎంసెట్ రూపకల్పన, మహిళలకు ఆస్తిహక్కు, రూ.2కే కిలో బియ్యం, పాఠశాలల్లో మధ్యహాన్న భోజన పథకం, మద్యపాన నిషేదం లాంటి పథకాలు ప్రజల గుండెల్లో ఎన్.టి.ఆర్ గూడు కట్టుకోవటానికి దోహదపడ్డాయి. తెలుగు ప్రజలు ఎన్నటికి మరువలేని మహా నటుడు, మహా నేత ఎన్.టి.ఆర్ 1996 జనవరి 18న ఈ లోకాన్ని వీడి వెళ్లారు.

## డొంకరాయిలో గంజాయి రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులు అరెస్ట్



మోతుగూడెం, మే 27, ప్రభాతవార్త

ఉన్నతాధికారుల ఆదేశాలు మేరకు డొంకరాయి పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న చెక్ పోస్ట్ వద్ద ఎస్సై శివకుమార్ తన సిబ్బందితో వాహనాలు తనిఖీ చేస్తుండగా కృష్ణ జిల్లా పెడనకి చెందిన కొండా రాకేష్(25) షేక్ బాజీ(24) అను ఇద్దరు వ్యక్తులు బైక్‌పై ఒడిశా లోనూ పశువ్వుల్లంక ఏరియాలో రూ.20వేల విలువైన 4 కేజీల గంజాయి కొనుగోలు చేసి డొంకరాయి పోలీస్ చెక్ పోస్ట్ మీదుగా వెళ్తుండగా, పట్టుకున్నట్లు ఎస్సై తెలిపారు. వారిని అరెస్టు చేసి కేసు నమోదు చేసి రిమాండ్‌కి తరలించినట్లు తెలిపారు.

## విద్యుత్ సౌకర్యం కల్పించాలి : సిపిఎం

ఏటపాక, మే 27, ప్రభాతవార్త



మండల పరిధిలోని ఛత్తీస్ ఘడ్, ఒరిస్సా రాష్ట్రాల నుండి వలస వచ్చి అటవీ ప్రాంతాల్లో గత కొన్ని సంవత్సరాలుగా నివాసాలు ఏర్పాటు చేసుకొని ఉంటున్న 18 గ్రామాల వలస ఆదివాసీల గ్రామాలకు ఇప్పటికీ వరకు విద్యుత్ సౌకర్యం లేదని అవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ సౌకర్యం లేకపోవడంతో గ్రామస్తులు ప్రమాదాలకు గురవుతున్నారని అన్నారు. సిపిఎం పార్టీ పోరాటాల్లో భాగంగా ఐటిడిఏ ద్వారా ఏర్పాటు చేసిన, సోలార్ విద్యుత్తు పనిచేయటం లేదని, ఆ సోలార్ యూనిట్లు మూత పడ్డాయని అన్నారు. కరెంటు సౌకర్యం లేక ఆదివాసి ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని, ఈ గ్రామాలకు విద్యుత్ సౌకర్యం కల్పించుకోవడం కోసం అటవీ ప్రాంతంలో కరెంటు స్తంభాలు వేయుటకు, అనుమతి ఇవ్వాలని ఎటపాక ఫారెస్ట్ రేంజ్ అధికారి ఎం.వి.వి మూర్తికి వలస ఆదివాసీల తరఫున సిపిఎం పార్టీ ఎటపాక మండల కార్యదర్శి ఐ.వి. విజ్ఞప్తి చేస్తూ దరఖాస్తు సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు సవలం రాము, పార్టీ సభ్యులు వెంకటేష్, కనితి తిరుపతి, భీమయ్య, జోగయ్య, వలస ఆదివాసి ప్రజలు సాయన్న, భద్రయ్య, నరసింహారావు, రామయ్య, తదితరులు పాల్గొన్నారు.

## గెలుపొందిన పిల్లలకు బహుమతులు పౌష్టికాహారం కిట్లు స్కూల్ బ్యాగులు అందజేత

గాజువాక,మే 27,ప్రభాతవార్త





గాజువాక 72వ వార్డు అఫీషియల్ కోలనీ డిజైర్ సొసైటీ హెచ్.ఐ.వి బాదిత పిల్లల హాస్టల్‌లో సంస్థ యజమాని రవిబాబు ఆధ్వర్యంలో సోమ వారం సమ్మర్ క్యాంప్ 2024 ముగింపు సభ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేఎన్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కరణంరెడ్డి నర సింగరావు పాల్గొన్నారు. ఆటల పోటీల్లో గెలుపొందిన పిల్లలకు బహుమతులు పౌష్టికా హారం కిట్లు స్కూల్ బ్యాగులు అందజేసి అభినందించారు. పిల్లల్లో ఆత్మ స్థైర్యాన్ని పెంపొందించడానికి ఇటువంటి సమ్మర్ క్యాంపులు ఉపయోగపడతాయని అన్నారు. సంస్థ వ్యవస్థాపకులు రవిబాబు ఆధ్వర్యంలో హైదరాబాద్ బెంగుళూరు ముంబయి డిల్లీలో వందలాది హెచ్.ఐవి బాదిత పిల్లలను అక్కున చేర్చుకొని భోజన వసతి మందులతో పాటు ఉన్నత చదువులు చెప్పిస్తున్నారని అటువంటి గొప్ప సేవా బావం గల రవిబాబుని అభినందించారు. ఈ కార్యక్రమంలో పరసురామ్, నాయుడు, వీరయ్య, సంస్థ గాజువాక ఇంచార్జ్ లక్ష్మణ్, టీచర్ రజని తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గ్రామ దేవత పైడితల్లి అమ్మ వారికి సారె

గాజువాక,మే 27,ప్రభాతవార్త



గాజువాక పాతకర్నవానిపాలెం గ్రామ దేవత శ్రీశ్రీశ్రీ పైడితల్లి అమ్మవారి పండుగ సందర్భంగా గ్రామ మహిళలు పలు రకాల పండ్లు మిఠాయిలతో భారీ సారె గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఊరేగింపుగా వెళ్లి సమ ర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ నేత నరసింగరావు మాట్లాడుతూ మంగళవారం పైడితల్లి అమ్మవారి పండగ సందర్బంగ సోమవారం సారె పెట్టారని చెప్పారు. కమిటీ ఆధ్వర్యంలో మంగళ వారం సాయంత్రం పలు సాంస్కృతిక కార్యక్రమాలు బండ్ల వేషాలతో భారీ ఊరేగింపుగా భక్తులు వేలాదిగా ఆలయానికి వెళ్లి మొక్కులు తీర్చుకుంటామని అన్నారు. కమిటీ పెద్దలు కరణం కనకారావు, సిరసపల్లి అప్పారావు, మడగల కన్నయ్య, గొంతిన దేముడు, కరణంరెడ్డి రాము, సాలాపు నూకరాజు, కరణం సురేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## 86,87వ వార్డులకు మంచి నీటి సరఫరాలో అంతరాయం

గాజువాక,మే 27,ప్రభాతవార్త

జోన్-6 జీవీఎంసీ 86,87వ వార్డులలోని పలు ప్రాంతాల్లో మంగళవారం నీటి సరఫరాకు అంతరాయం కలుగుతుందని మంచినీటి సరఫరా మెయింటెనెన్స్ విభాగం అధికారులు తెలిపారు. జోన్ 6, గాజువాక, సిద్ధార్థ నగర్ 12 ఎంఎల్డీ పంప్ హౌస్లో అత్యవసర పనులు నిమిత్తం పంపులు మరమ్మత్తులు కారణంగా నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడునని తెలిపారు. త్రాగునీటికి కలుగు అసౌకర్యానికి మంచినీటి సరఫరా విభాగము జీ.వీ.ఎం.సీ వారికి నగర ప్రజలు సహకరించవలసినదిగా కోరారు.

## స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ హాల్స్‌లో పరిశీలించిన కలెక్టర్

### సిసి కెమెరాల నిఘా పెంచండి -భారీ వాహనాలు అనుమతించవద్దు

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ విజయ సునీత

పాడేరు, మే27,ప్రభాతవార్త



స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములను, కౌంటింగ్ హాల్స్‌ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం. విజయ సునీత సోమవారం పరిశీలించి తగు సూచనలు జారీ చేశారు. కౌంటింగ్ సిబ్బంది, ఏజంట్లకు వేర్వేరుగా ఎంట్రీలు ఉండాలని, వారు లోనికి ప్రవేశించే మార్గాలు కూడా వేరుగా ఉండాలని పూర్తి స్థాయిలో తనిఖీలు నిర్వహించిన తరువాత మాత్రమే వారికి లోనికి ప్రవేశం కల్పించడం జరుగుతుందని స్పష్టం చేశారు. సిసి కేమారాలు పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకు రావాలని, డిగ్రీ కళాశాల ప్రధాన రహదారి ఇరువైపులా కవర్ అయ్యేలా అదనపు సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. అదేవిధంగా ప్రతి ప్రదేశంలోను అవసరమైన లైటింగ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు అవకాశం లేకుండా భారీ వాహనాలను ఆ మార్గంలో నియంత్రించాలని ఆదేశించారు. డిఆర్ఓ బి.పద్మావతి, గిరిజన సంక్షేమ శాఖ డిఇఇ అనుదీప్, పలువురు ఎస్డిసి అంబేద్కర్, పాడేరు ఎఆర్ఓ కళ్యాణ చక్రవర్తి, పలువురు తహశీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

## కౌంటింగ్‌కు సహకరించండి

### రాజకీయ నాయకులతో సమావేశం నిర్వహించిన నార్త్ ఏసీపీ సునీల్

విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్‌కు సహకరించాలని అన్ని రాజకీయ పార్టీల నాయకులు కోరారు. రాజకీయ నాయకులు, అభ్యర్థుల ప్రతినిధులతో సోమావారం పిఎంపాలెం పోలీసులు వి కన్వెన్షన్ హాల్‌లో సమావేశం నిర్వహించారు. నార్త్ ఏసీపీ సునీల్ మాట్లాడుతూ కౌంటింగ్ ప్రక్రియ ముగిసేంత వరకూ ఎటువంటి ఊరేగింపులు, సభలు, సమావేశాలకు అనుమతులు లేవని స్పష్టం చేశారు. విద్వేషాలు రెచ్చగొట్టి, అల్లర్లు సృష్టించి, శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారైనా సరే చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఓట్ల లెక్కింపు పూర్తయ్యేంత వరకూ బాణసంచా విక్రయాలు, తయారీ, కాల్చడం వంటి వాటిని ఈసీ నిషేధించిందని చెప్పారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా సమస్యాత్మక ప్రాంతాలు, ముఖ్యమైన ప్రదేశాలలో, ప్రధాన కూడళ్లలో పోలీస్ బలగాలతో పికెట్ లను ఏర్పాటు చేస్తున్నాం అని ఏసీపీ తెలిపారు. ఎన్నికల కోడ్ ఉన్నందున బహిరంగ సభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహించరాద న్నారు. ముందస్తుగా కొందరు నాయకులకు తాము బైండోవర్, నోటీసులు అందజేశామని గుర్తు చేశారు. బయట వ్యక్తులు ఎవరైనా సంచరిస్తే వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని కోరారు. చిన్న చిన్న గొడవలను పెద్దగా చేయొద్దని కోరారు. ప్రజా ప్రతినిధులు, ప్రజలు ఎన్నికల కౌంటింగ్ సమయం లో భాద్యతగా వ్యవహరించాలని, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ వారికి సహకరించచాలని ఏసీపీ సునీల్ తెలిపారు. పిఎంపాలెం సిఐ రామకృష్ణ, ఎస్సైలు, పోలీసు సిబ్బంది, అన్ని రాజకీయ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## జూన్ 1న శ్రీ ఆంజనేయస్వామివారి జయంతి వేడుకలు

విశాఖపట్నం, మే 27, ప్రభాతవార్త



విశాఖపట్నం నగరం మెయిన్ రోడ్డు, పూర్ణామార్కెట్ దరి నందు గల శ్రీఆంజనేయస్వామివారి ఆలయంలో జూన్ 1వ తారీఖున హనుమత్ జయింతి వేడుకలు ఘనంగా నిర్వహించనున్నారు. జూన్ 1న శనివారం ఉదయం 5.30నిమిషాలకు శ్రీస్వామివారికి ప్రత్యేక పూజలుజరుపబడును అని, పూజలో పాల్గొన దలచిన భక్తులు రుసుము 216/-చెల్లించిన వారికి దేవస్థానం లడ్డు, పులిహోర, సింధూరం ఇవ్వబడునని తెలియజేశారు. కావున సదరు విషయమును భక్తులకు తెలియజేస్తున్నామని ఈ చక్కని అవకాశం నగర ప్రజలు వినియోగించుకొని శ్రీ ఆంజనేయసామ్వి వారి కృపకు పాత్రులు కావాలని దేవాలయ కార్యనిర్వహణాధికారి అల్లు జగన్నాధరావు ఒక ప్రకటనలో తెలిపారు.

## మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణకి గౌరవ డాక్టరేట్

విశాఖపట్నం, మే 27, ప్రభాతవార్త



విశాఖ నగరానికి చెందిన ప్రముఖ సంఘ సేవకులు మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణకు అమెరికాకి చెందిన ఇంటర్నేషనల్ గ్లోబల్ పీస్ యూనివర్సిటీ నుంచి గౌరవ డాక్టరేట్ లభించింది. ఈ మేరకు సంస్థ డాక్టరేట్ లభించింది ఈ మేరకు సంస్థ న్యూఢిల్లీలో నిర్వహించిన కార్యక్రమంలో సంస్థ ప్రతినిధుల చేతుల మీదుగా అందించారు. ఈసందర్భంగా సోమవారం ఆయన తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ గతంలో తాను ఐకాన్ సంస్థ ఆధ్వర్యంలో ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు చేతుల మీదుగా భీష్మ అవార్డును సైతం అందుకున్నటుల తెలిపారు. అమెరికన్ సంస్థ అయినటువంటి ఇంటరేనేషనల్ గ్లోబల్ పీస్ యూనివర్సిటీ వారు తాను నగరంలో ప్రజలకు కళాకారులకు అందిస్తున్న సేవలను గుర్తించి ఈ డాక్టరేట్ అందించారని అయితే ఈ డాక్టరేట్ రావడం నాకు చాలా ఆనందంగా ఉందన్నారు. ఇదేస్ఫూర్తితో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తానని ఆయన తెలిపారు. దాడి సత్యనారాయణ దక్కిన డాక్టరేట్ పట్ల ప్రముఖ నిర్మాత, టీడీపీ సీనియర్ నేత, ఉపకార్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ కంచర్ల అచ్యుతరావు ఆయన కుమార్డు హీరో ఉపేంద్రలు ప్రత్యేకంగా దాడి సత్యనారాయణని అభినందించారు. అదే విధంగా నగరానికి చెందిన పలువురు ప్రముఖులు అభిమానులు స్నేహితులతో పాటు ఏపీ మా బృందం అభినందనలు తెలిపారు.

## ఆధ్యాత్మికవేత్తకు శ్రీకమలానంద భారతిస్వామి ఆశీస్సులు

జగదాంబ, మే 27, ప్రభాతవార్త



హిందూ ధర్మప్రచారం నిమిత్తం ద్వారకానగర్‌లో గల శంకరమఠానికి సోమవారం విచ్చేసిన శ్రీభువనేశ్వరి పీఠం పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ కమలానంద భారతి స్వామి వారిని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవిరాజశేఖర్ కలిసి వారిని పూలమాలతో సత్కరించారు. రాజశేఖర్‌ను ఎస్.వీరభద్రరావు స్వామివారికి పరిచయంచేసి గత 35 సంవత్సరాలుగా ఆధ్యాత్మికవేత్త ఎంవిరాజశేఖర్ నిర్వహించిన ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలను వివరించారు. అనంతరం స్వామివారు ఆధ్యాత్మికవేత్త రాజశేఖర్‌కు మగళాశాసనాలు కృప చేసారు.

## 30 నుంచి హనుమజ్జయంతి ఉత్సవాలు

జగదాంబ, మే 27, ప్రభాతవార్త



జాతీయ రహదారి సూర్యనగర్2లో శ్రీశ్రీశ్రీ యోగసిద్ధాంజనేయస్వామి వారి ఆలయంలో ఈనెల 30వ తేదీ నుండి జూన్ 1వ తేదీ వరకు 3 రోజులపాటుహనుమజ్జయంతి ఉత్సవాలను ఆలయ అర్చకుల సారథ్యంలో శ్రీపాంచరాత్ర ఆగమ సాంప్రదా యంలో ఘనంగా నిర్వహిస్తున్నట్టు ఆలయ ఛైర్మన్ పెనుమత్స సుబ్బరాజు తెలిపారు. కార్యక్రమ వివరాలు 30వ తేదీ నుండి 1వ తేదీ వరకు ప్రతిరోజు ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 11 గంటల వరకు తిరిగి సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు స్వామవారి దర్శనం అర్చన ప్రత్యేక పూజలు భక్తులచే సంకీర్తనలు సామూహిక పారాయనాలు నిర్వహిస్తారని తెలిపారు. 30వ తేదీ తొలిరోజు ఉదయం 6 గంటల 30 నిమిషాలకు శ్రీయోగసిద్ధాంజనేయ స్వామి వారి దర్శనం, 7గంలకు అర్చన 9 గంటలకు విశ్వక్సేన ఆరాధన పుణ్యాహవాచనం, రుత్విక్వరణ, మృత్సంగ్రహణం, అంకురార్పణ, అగ్నిప్రతిష్ఠ, హోమాలు, సాయంత్రం 5 గంటల 30 నిమిషాల నుం డి ఆగ్నేష్ఠర శకటారాధన తీర్థగోష్టి ప్రసాదవితరణ నిర్వహిస్తారు. 31వ తేదీ ఉదయం 9 గంటలకు శ్రీయోగసిద్ధాంజనేయస్వామివారికి పంచామృతాభిషేకం శతకలశ స్నపనం, అర్చన, తీర్థగోష్టి, ప్రసాదవి తరణ అనంతరం సాయంత్రం 4 గంటల నుండి 6 గంటలవరకు భక్తులచే సామూహికసుందరకాండ పారాయణ తదుపరి సాయంత్రం6.30నిమిషాలకు తమలపాకులతో అర్చనరాత్రి 7 గంటలకు విశేష హోమంలో నిర్వహిస్తారు. జూన్ 1వ తేదీ శనివారం ఉదయం 5 గంటలకు మంగళధ్వనులతో అన్ని కార్యక్రమాలు, పూజలు నిర్వహిస్తారు ని.మధ్యాహ్నం12 గంటలకు అన్నసమారాధన నిర్వహిస్తారు. సాయంత్రం 6 గంటలకు శ్రీయోగసిద్ధాంజనేయ స్వామివారికి సహస్రనామార్చన, రాత్రి 8 గంటల 30 నిమిషాలకు భజనానందహారతి, రాత్రి 9గంటలకు వేద ఆశీర్వచనం స్వస్తితో హనుమజ్జయంతి ఉత్సవాలు ముగుస్తాయి.

## శ్రీకృష్ణార్జున సహిత విశ్వరూప విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

జగదాంబ, మే 27, ప్రభాతవార్త



వన్‌టౌన్ రాజప్పనాయుడు వీధిలో గల శ్రీగీతా భవనంలో శ్రీగీతాప్రచార సమితి ఆధ్వర్యంలో శ్రీకృష్ణార్జున సహిత విశ్వరూప భగవానుని పాలరాతి మూర్తులను ప్రతిష్ఠించి 25 సంవత్సరాలు పూర్తిచేసు కున్న సందర్భంగా 25వ విగ్రహ ప్రతిష్ఠ వార్షికోత్సవాన్ని మంగళ ధ్వని వేదమంత్రా లతో సాంప్రదాయరీతిలో ఘనంగా నిర్వహించారు. ఓంనమో భగవతే వాసుదేవాయ ద్వాదశాక్షర కోటి లిఖిత మహా యజ్ఞంతో కూడిన సప్తాహాన్ని సంఘసేవకులు కొప్పల రామకుమార్ ప్రారంభించారు. అనంతరం ఆయనప్రసంగిస్తూ ప్రతి ఒక్కరు భగవన్నామ స్మరణ చేస్తూ పరమాత్మునిచే ప్రసాదించబడిన ఈ జీవితాన్ని ధన్యం చేసుకోవాలని అన్నారు. ఈ మహామంత్ర సప్తాహం ఏర్పాటు చేసిన శ్రీగీతా ప్రచారసమితి సభ్యులను ప్రశంసించారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణార్జున సహిత విశ్వరూప భగవానునికి లక్ష మల్లెలతో అర్చన, 108 మామిడి ఫలాలతో అష్టోత్తర శతనామార్చన, కుంకుమార్చన భక్తులతో సామూహికంగా సంపూర్ణ గీతాపారాయణ నిర్వహించారు. అధిక సంఖ్యలో మహిళలు,భక్తులు పాల్గొని పూజాదికార్యక్రమాలు నిర్వహించారు. అర్చన అనంతరం మంగళహారతి మంత్రపుష్పం స్వామివారికి సమర్పించి విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలుఅందచేసి అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీగీతా ప్రచార సమితి గౌరవాధ్యక్షులు వై.కృష్ణారావు, అధ్యక్షులు సిహెచ్.విశ్వేశ్వ రరావు,ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవిరా జశేఖర్,ప్రచురణ కర్త ఎం.నాగేశ్వరరావు, సంస్థ కోశాధికారి జీవిఆర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. గోవిందనామ స్మరణతో ప్రాంగణం మారుమ్రోగింది.

## 'రోడ్డుప్రమాద'మృతదేహం స్వగ్రామానికి తరలింపు

కొయ్యూరు, మే27, ప్రభాతవార్త



రెండురోజుల క్రితం కాకినాడజిల్లా కత్తిపూడి హైవేలో జరిగిన రోడ్డుప్రమా దంలో మృతిచెందిన మండలంలోని బూదరాళ్లపంచాయతీ, బాలరేవుల గ్రామస్తుడు పిల్లల కామేష్ మృతదేహం ఎన్నో అవాంతరాల నడుమ ఎట్టకేలకు సోమవారం స్వగ్రామానికి చేరుకుంది. రోడ్డుప్రమాదం జరిగిన వెంటనే విషయాన్ని తెలుసుకున్న మంప ఎస్ఐ లోకేష్‌కుమార్ ఎప్పటికప్పుడు స్పందిస్తూ, సామాజిక కోవకుడు, సమాచారహక్కుచట్టం జిల్లా కోఆర్డినేటర్ అర్జున్‌రెడ్డి సహకారంతో కామేష్ మృతదేహం తునిఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించడానికి, పాడేరు డిఎంహెచ్ఓ జమాల్‌భాషా ఆదేశాలతో ఏర్పాటుచేసిన అంబులెన్స్‌పై మృతుని స్వగ్రామమైన బాలరేవుల తరలించారు. ఇదిలా ఉండగా తునిలను పత్రిలో వైద్యాధికారులు, అలాగే అన్నవరంపోలీసుల కాలయాపన కారణంగా పోస్టుమార్టం ప్రక్రియ కొనసాగడానికి కొంత ఆలస్యం జరిగిందని సామాజిక సేవకుడు అర్జున్‌రెడ్డి ఆరోపించారు.

## యులిప్ ఐసీఐసీఐ ప్లాటినం ప్రారంభం

విశాఖపట్నం,మే 27 ప్రభాతవార్త

వినియోగదారులకు ఫండ్ వేల్యూ ఆధారంగా చెల్లింపులు జరిపే విధానంలో ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ తమ తొలి యూనిట్ లింక్డ్‌ప్రొడక్ట్‌ను ఆవిష్కరించింది. ఈ విధానంలో డిడక్షన్లకు వారి కష్టమర్ల అసెట్స్‌ను బట్టి పారితోషకం ఇవ్వనున్నారు. పాలసీ వ్యవధి అనంతరం పెట్టుబడులను కొనసాగించే విధంగా వినియోగదారులను ప్రోత్సహించేలా ఈ ఉత్పత్తి ప్రోత్సాహకాలను అందిస్తుంది. దీర్ఘకాలంలో సంపదను పెంచుకునేందుకు వ్యయాలు పన్నుల పరంగా ఇది కష్టమర్లకు అనువైన మార్గంగా ఉంటుంది. ఎటువంటి వ్యయాలు వసూలు చేయబడకపోవడమే కాకుండా ఇది విధాన ఎంపిక సెలెక్షన్‌ను ఉచితంగా ఎన్నిసార్లయినా మారే సౌలభ్యాన్ని ఐసీఐసీఐ ప్రోత్సాహం అందిస్తోంది. ఈ ప్రోడక్ట్ కింద 21 ఫండ్స్ నుంచి దేన్నయినా ఎంచుకోవచ్చునని వీటిలో ఈక్విటీకి సంబంధించి 13 డెట్ బ్యాలెన్స్‌డ్ కేటగిరీలో వెరి నాలుగు ఫండ్స్ ఉన్నాయి. కొనుగోలు చేసిన నాటి నుంచి కల్పిత ప్రీమియంలు కూడా వంద శాతం సరాసరి చేసే విధానం కల్పిస్తుంది. కష్టమర్లు తమ అవసరాలు నిమిత్తం పాక్షికంగా విత్‌డ్రా చేసుకునేందుకు కూడా వీలు కల్పించే సాంప్రదాయ పాలసీని కూడా ఆఫర్ చేస్తున్నామని ఆ సంస్థ ప్రతినిధి చెప్పారు.

## గీతం ఆసుపత్రిలో నోటి కేన్సర్ అవగాహనా వారోత్సవం

విశాఖపట్నం, మే 27, ప్రభాతవార్త




ఈనెల 31వ తేదీన నోటోబాకోడే సందర్భంగా గీతం దంత కళాశాల, ఆసుపత్రి ప్రజా రోగ్య దంత వైద్య విభాగం, గీతం ఆసుపత్రి ఆధ్వర్యంలో వారం రోజుల పాటు నోటి కేన్సర్ పై అవగాహన స్క్రీనింగ్ కార్యక్రమాన్ని సోమవారం గీతం జిమ్సర్ ప్రోవైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ బి గీతాంజలి ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. పోగాకు సంబంధింత ఉత్పత్తుల వాడకం నోటి ఆరోగ్యంపై ఎలాంటి ప్రభావం చూపుతుందో తెలిపే గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గీతం దంత కళాశాల, ఆసుపత్రి ప్రజారోగ్య దంత వైద్య విభాగం అధిపతి డాక్టర్ మనీష్‌కుమార్ మాట్లాడుతూ దేశంలో ఏటా లక్ష మందికి పైగా ప్రజలు నోటి కేన్సర్ బారిన పడుతున్నారని తెలిపారు. పొగాకు సంబందిత ఉత్పత్తులను వాడే వారు నోటి కేన్సర్ పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. గీతం దంత కళాశాల ఆసుపత్రి, గీతం వైద్య కళాశాలలో స్క్రీనింగ్ పరీక్షలు ఈనెల 27వ తేదీ నుంచి వారం రోజులపాటు నిర్వహిస్తామన్నారు. పోగాకు వాడుతున్న వారు ముందు జాగ్రత్తగా ఈ స్క్రీనింగ్ పరీక్షల ద్వారా రాబోయే ప్రమాదాన్ని తెలుసుకుని తగిన చికిత్సలో జాగ్రత్త పడవచ్చునని తెలిపారు. డాక్టర్ ఎమ్ సతీష్, డాక్టర్ పి సురేష్ డాక్టర్ దివ్య ఉప్పాల పాల్గొన్నారు.

## పెదవలస పిహెచ్‌సి డిఎంహెచ్ఓ ఆకస్మికతనిఖీ

గూడెంకొత్తవీధి, మే27, ప్రభాతవార్త



మండలంలోని పెదవలస ప్రాధమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖా ధికారి జమాల్‌భాషా ఆకస్మికంగా తనిఖీచేసా రు. ఈ సంధర్భంగా అడల్ట్ బిసిజి వాక్సినేషన్ కార్యక్రమంతో పాటు, ఆసుపత్రిలో జరుగుతు న్న ప్రసవాలతీరుగూర్చి సిబ్బందిని ఆరాతీసారు. అటుపై కుక్కకాటు, పాముకాటు వ్యాక్సిన్‌ల నిల్వలను తనిఖీచేసారు. అలాగే ఫీడర్అం బులెన్సు సేవలగూర్చి అడిగితెలుసుకున్నారు. పిహెచ్‌సి పరిధిలో జరిగిన ఐఆర్ఎస్ స్ప్రేయింగ్‌గూర్చి ఆరాతీసిన డిఎంహెచ్ఓ జమాల్‌బాషా అటుపై వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన ముందస్తుచర్యలు గూర్చి సిబ్బందికి తగుసూచనలు, సలహాలు అందించడం జరిగింది. పిహెచ్‌సి వైద్యాధికారి, సిబ్బంది పాల్గొన్నారు.

## పట్టుబడిన అడవిదున్నమాంసం దహనం

### చింతపల్లి డిఎఫ్ఓ చిట్టపులి సూర్యనారాయణ

గూడెంకొత్తవీధి, మే27, ప్రభాతవార్త



ఒడిస్సాకు రవాణాచేస్తూ పట్టుబడిన అడవిదున్న మాంసానికి పంచనామా నిర్వహించి దహనం చేసినట్టు చింతపల్లి డిఎఫ్ఓ చిట్టపులి సూర్యనారాయణ తెలిపారు. రెండురోజుల క్రితంపట్టుబడిన అడవిదున్న మాంసానికి సోమవారం మండలకేంద్రంలో ప్రజాప్రతినిధులు, అధికారుల సమక్షంలో పంచనామా నిర్వహించారు. ఈ సంధర్భంగా డిఎఫ్ఓ సూర్య నారాయణ మాట్లాడుతూ-ఒడిస్సాకు చెందిన 13మంది గిరిజనులు కొయ్యూరు, జికెవీధి సరిహద్దు ప్రాంతాల్లో అడవిదున్నలను వేటాడి మాంసాన్ని ఎండబెట్టి గోనెసంచుల్లో సంచుల్లో ఒడిస్సా తరలిస్తుండగా జికెవీధిలో తనిఖీలు నిర్వహి స్తున్న పోలీసులకు పట్టుబడిన విషయం తెలిసిందేనన్నారు. ఈ ఘటనపై అటవీశాఖ కేఉసనమోదుచేసి నిందితులను అరెస్టుచేసి కోర్టుకు తరలించడం జరిగిందన్నారు. పట్టుబడిన మాంసానికి వైద్యపరీక్షలు నిర్వహించి అడవిదున్నమాంసంగా నిర్ధారించడం జరిగిందన్నారు. ఈమేరకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమక్షంలో పంచనామా నిర్వహించి దహనం చేసామన్నారు. కార్యక్రమంలో ఎంపిపి బోయినకుమారి, తహశీల్దార్ రవిరత్నం, ఎఫ్ఎస్ఓ చిరంజీవి, సర్పంచ్ సుభద్ర పాల్గొన్నారు.

## నేడు పట్టాలమ్మతల్లి పండుగ

### పూజలు అన్నదాన కార్యక్రమాలు

రాజవొమ్మంగి, మే 27, ప్రభాతవార్త




మండలంలో తంటికొండ పంచాయతీ వట్టిగడ్డ గ్రామంలో 516 జాతీయ రహదారి ప్రక్కనే ఉన్న పట్టాలమ్మతల్లి పండుగలో ఆఖరురోజు మంగళవారంతో ముగుస్తుంది. ప్రతీ ఏడాది గ్రామస్థులు ఘనంగా తొమ్మిది రోజులు పాటు ఉత్సవాలను నిర్వహించడం జరిగేది. ఎన్నికల కోడ్ అమలుల్లో ఉన్న కారణంగా పండుగ సామాన్యంగా జరిగింది. సోమవారం గ్రామంలో ఊరేగింపు సాగి మంగళవారం అమ్మవారికి పసుపు, కుంకుమ, గాజులు, నైవేద్యంతో పూజలను చేసి మొక్కలు అనంతరం అన్నదాన కార్యక్రమం జరుగనున్నట్లు స్థానికులు తెలిపారు. జూన్ 14 తేదీ 2020 సం.లో 200 మంది దాతలు, గ్రామస్థులు సహాకారంతో ఆలయాన్ని నిర్మించారు. అదే ఆలయాన్నిపండుగ సందర్భంగా రంగులుతో ఆకర్షనీయంగా తయారుచేసారు. పట్టాలమ్మతల్లిని దర్శించుకోని భక్తులు ఉండరు. అమ్మవారిని దర్శించుకుంటే సకల సమస్యలు తొలుగుతాయని భక్తులు ప్రగాడ విశ్వాసం, పండుగ రోజున వట్టిగడ్డ గ్రామానికి చెందిన వారు ఎక్కడ ఉన్నా వచ్చి అమ్మవారికి పూజలు చేసి తిరిగి వెళ్తారు. పట్టాలమ్మతల్లి పండుగ ప్రతీ ఇంటా బందువులుతో ఓపండుగలా సాగుతుంది.

## కొండలింగంపర్తిలో మండలస్థాయి క్రికెట్ టోర్నమెంటు

రాజవొమ్మంగి, మే 27, ప్రభాతవార్త



చికిలింత పంచాయతీ కొండలింగంపర్తి గ్రామ ంలో సోమవారం మండలస్థాయి క్రికెట్ టోర్న మెంటు ప్రారంభమైంది. మొదటిరోజు కొండలిం గంపర్తి.. కొమరాపురం, జెడ్డంగి.. చెరుకుంపాలెం, కరుదేవపాలెం..మాలయ పాకల జట్లు మద్య పోటీ జరిగింది. కొమరాపురం, చెరుకుంపాలెం, కరుదేవపాలెం జట్లు గెలుపొందాయి. మండలంలో 30 టీమ్‌లు ఈపోటీల్లో పాల్గొంటున్నట్లు నిర్వాహకులు కొర్రాబు చింటు, రవి, రాజకుమార్‌లు తెలి పారు. 10 ఓవర్లు మాత్రమే పోటీ ఉంటుందన్నారు. ఉద్యోగులు, ఉపాద్యాయులు, యువకులు ఐక్యంగా ఈపోటీలకు ఏర్పాట్లు చేసారు. ప్రతీ రోజూ నాలుగు పోటీలు జరుగుతాయన్నారు. దూరిపల్లి రత్నరాజు, దబ్బా రాజ్‌మోహన్, కూంట్రు అర్జున్, నిర్వహకులు చింటు, రాజ్‌కుమార్, రవి, యువకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఒకటో తేదీ నుండి బడికిపోదాం కార్యక్రమం : యంఇఓ ఎల్.రాంబాబు

రాజవొమ్మంగి, మే 27, ప్రభాతవార్త



జూన్ ఒకటో తేదీ నుండి పదకొండో తేదీ వరకూ "బడికి పోదాం" అనే కార్యక్రమాన్ని నిర్వహిం చనున్న ట్లు రాజవొమ్మంగి మండల విద్యాధి కారి.1లోతా రాంబాబు తెలిపారు. బడిబయట విద్యార్ధులు ఉండకూ దదనే లక్ష్యమే ఈకార్యక్రమ ముఖ్య ఉద్ధేశ్యమని అన్నారు. విద్యాసంవత్సరంలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై సిఆర్పీలతో చర్చించారు. 28 తేదీన మండల విద్యాశాఖ కార్యాలయం వద్ధ అన్ని పాఠశాలల ప్రధానోపాద్యాయులు, మద్యాహ్న బోజన ఆయాలతో సమావేశాన్ని నిర్వహిస్తు న్నట్లు యంఇ ఓ .2 టి.సూరయ్యరెడ్డి తెలిపారు. యంఇఓలు ఎల్.రాంబాబు, టి.సూరయ్యరెడ్డి, సిఆర్పీలు డి.శ్రీనివాస్, విష్ణువర్ధన్, మంగరాజు, సతీష్, ఆదినారాయణరెడ్డి, సిబ్బంది సుజాత, ఉష, అటెండర్ ఏసుబాబు పాల్గొన్నారు.

## శాంసంగ్ గెలక్సీ ఎఫ్55జీ విడుదల

విశాఖపట్నం,మే 27 ప్రభాతవార్త

భారతదేశంలోని అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్‌బ్రాండ్ శాంసంగ్ నేడు తమ అత్యున్నత ప్రీమియం గెలాక్సీ ఎఫ్ సీరీస్ స్మార్ట్‌ఫోన్ గెలార్సీ ఎఫ్55 జీ ని విడుదల చేస్తున్నాట్లు ప్రకటించింది. దీని సొగసైన ఆకర్షణీయమైన సౌందర్యంతోపాటుగా ప్రీమియం వేగన్ లెదర్ ఫినిష్‌బ్యాక్ ప్యానెల్ దీనిని చూడగానే ఆకట్టుకునేలా మలికారు. ఈ సందర్భంగా శాంసగ్ ఇండియా సీనియర్ వైస్ ప్రెసిడెంట్,ఎంఎక్స్ డివిజన్ రాజు పుల్లన్ చెప్పారు. గెలాక్సీ ఎఫ్55 5జీ సూర్ అమెలెడ్ ప్లస్ డిస్‌ప్లే శక్తివంతమైన స్నాప్‌డ్రాగన్7 జెన్1 ప్రొసెసర్, 45వాట్ సూపర్ ఫాస్ట్ ఛార్జీంగ్ నాలుగుతరాల ఆండ్రాయిడ్ ఆప్‌గ్రేడ్‌లు ఐదేళ్ల సెక్యూరిటీ ఆప్‌డేట్‌ల వంటి ఈ విభాగపు అత్యుత్తమ ఫీచర్‌లతో ప్రత్యేకంగా నిలుస్తుందన్నారు. శాడిల్ స్టిచ్‌నమైనాతో కూడిన క్లాసీ వేగన్ లెదర్‌బ్యాక్‌ప్యానల్ బంగారు రంగులో ఉన్న కెమెరా డెకో ప్రీమియంసాందర్యాన్ని వెదజట్టుతుందన్నారు. గెలక్సీ ఎఫ్55 జీ రెండు ఆకర్షణీయమైన రంగులలో వస్తుందని ఆఫ్రికాట్ క్రష్ అండ్ రైసిన్ బ్లాక్ అదనంగా సూపర్ అమోలెడ్ ప్లస్ 120 హెర్జ డిస్‌ప్లే శక్తివంతమైన స్నాప్ డ్రాగ్న్ ప్రోసెసనర్ నాలుగు తరాల ఓఎస్ ఆప్‌గ్రేడ్ ఐదేళ్ల సెక్యూరిటీ ఆప్‌డేట్‌లు నాక్స్ భద్రతతో కూడిన సాటిలేని వాగ్దానంతో కలిపి దాని వినియోగదారులకు అత్యుమమైన అనుభవాలను అందిచడంతో శాంసంగ్ శ్రేష్ఠతకు ఉదా నిలుస్తుందని చెప్పారు.

## అపోలోలో విజయవంతంగా 25 రోబోటిక్ మోకాలి మార్పిడి శస్త్రచికిత్సలు

ఆరిలోవ, మే 27, ప్రభాతవార్త



అపోలో హాస్పటల్ వారు అత్యంత త్వరితంగా వెలీస్ రోబోటిక్ ఆర్మ్ ఉపయోగిం చుట ద్వారా 25 మోకాలు మార్పిడి శస్త్ర చికిత్సలను విజయవంతంగా పూర్తిచుశారు. ఈ మైలు రాయిని సాధించిన బృందంలో అపోలో ఒకటిగా నిలిచిందని డాక్టర్ రవిచంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోబోటిక్ శస్త్ర చికిత్స సాంప్రదాయ పద్ధతిలో పోలిస్తే అత్యంత మెరుగైన ఖచ్చితమైన ఫలితాలు అందిస్తాయని, శస్త్ర చికిత్స సమయం సగటు సుమారు 75 నిముషాలు పడుతుందని, రోగి త్వరితంగా కోలుకుంటారని తెలిపారు. అపోలో హాస్పటల్ నందు రోబోటిక్ శస్త్ర చికిత్సకు సంబంధించిన అన్ని ఆధునిక సాంకేతిక సదుపాయాలతో పాటు అనుభవజ్ఞులైన వైద్య బృందం అందుబాటులో ఉందన్నారు. రోబోటిక్ శస్త్ర చికిత్స ఆర్థోపెడిక్ సర్జన్లు పాలిట గొప్పవరమని తెలిపారు. అత్యంత వేగవంతంగా 25 రోబోటిక్ శస్త్ర చికిత్సలను విజయవంతంగా పూర్తిచేసిన బృందంలో తాము నిలిచినందుకు ఆనందంగాను, గర్వంగాను ఉందన్నారు.

## సెంచురీ క్లబ్ నూతన కార్యవర్గం

ఆరిలోవ, మే 27, ప్రభాతవార్త

ఐబీపీ సెంచురీ క్లబ్, విశాఖపట్నం నిర్వహణ కోసం 2024-25 సంవత్సరమునకు ఎన్నికల కమిటీ వారిచే యాజమన్య కార్యవర్గం ఎన్నికలు నిర్వహించారు. యాజమాన్య కార్యవర్గం ఎన్నికలలో అధ్యక్షులుగా విష్ణుమూర్తి రాజు, ఉపాధ్యక్షులుగా ఎం.వి. శర్మ, కార్యదర్శిగా వాసిరెడ్డి శ్రీమంత్, కోశాధికారిగా వై.బి రమేష్ కార్యవర్గ సభ్యులుగా విజయకుమార్, అర్జునరావు, కృష్ణమూర్తి, మురళీకృష్ణ శ్రీనివాస్, సిహెచ్.వి.వివిఎస్., రవికాంత్, చిట్టిరాజు నియమితులైనారని టెన్నిస్ కార్యదర్శిగా పి.ఎస్.ఎన్ శర్మ నూతనంగా ఎన్నికైన కార్యవర్గంనకు సెంచురీ క్లబ్ సభ్యులు అందరు అభినందనలు తెలియజేశారు.

## డివైడర్ పై దూసుకువచ్చిన యాత్ర బస్సు

### తృటిలో తప్పిన ఘోరప్రమాధం

మాకవరపాలెం మే 27 ప్రభాతవార్త




మాకవరపాలెం మెయిన్‌రోడులో అర్.టి.సి బసుస్టాండ్ సమీపంలో ఘోరప్రమాధం తప్పి యాత్రకులు స్వల్పగాయాలతో బయటపడ్డారు. ఈమేరకు అదివారం అర్ధరాత్రి జరిగిన సంఘటనలో యాత్రకులను తీర్ధయాత్రలకు తీసుకువెల్లిన బుస్సు తిరిగి ప్రయాణంలో మాకవరపాలెం చేరుకునే సమయంలో ఈసంఘటన జరిగింది. తీర్ధయాత్రలు తిరిగివస్తూ మాకవరపాలెం మండలంలోని వజ్రగడ చంద్రయ్యపాలెం గ్రామాలకు చెందిన కొంతమంది యాత్రకులను వారి గ్రామాలకు చేర్చే క్రమంలో ఈసంఘన జరిగినట్లు స్థానికులు తెలిపారు. అదివారం అర్ధరాత్రి 2గంటల సమయంలో జరిగిన సంఘనలో మాకవ రపాలెం మెయిన్‌రోడ్డులో ఏర్పాటుచేసిన డివైడర్‌ను గమనించని బస్సు డ్రైవర్ అదుపు తప్పి డివైడర్‌ను డీకొట్టంతో దూసుకుపోవడంతో ప్రమాధం సంభవించినట్లు తెలుస్తుంది. ఈసంఘటనలో ప్రయాణికులు స్వల్పగాయాలు కాగా ఘోరప్రమాధం తప్పిందని ఊపిరి పీల్చుకున్నారు. ప్రమాధం అర్ధరాత్రి సంభవించడంతో ప్రయాణికులు అప్పటికే గాఢనిద్రలో ఉన్న సమయంలో ఒక్కసారిగా పెద్ద శబ్దం రావడంతో ప్రయాణికులు ఒక్కసారి భయబ్రాంతుల గురై అరుపులు కేకలు వేసారని చుట్టుప్రక్కలువారు చెబుతున్నారు. మాకవరపాలెం నుంచి తామరం గ్రామం నర్సీపట్నం-తాళ్లపాలెం రోడ్డు మద్యలో డివైడర్ ఏర్పాటుచేసినప్పటికి దానిపై రాత్రి సమయంలో వాహదారులు గుర్తించేందుకు ఎటువంటి రంగులు వేయకపోవడంతో తరుచూ ప్రమాదాలు సంభవించడం జరుగుతుందని స్థానికలతోపాటు తరచూ రద్దీగా తిరిగే వాహనదారులు అసహనం వ్యక్తపరుస్తున్నారు. ఇప్పటికైనా డివైడర్‌పై వాహనాలు నడిపేవారు గుర్తించే విధంగా రంగులువేసే కార్యక్రమం చేపట్టాలని వారు కోరుతున్నారు.

## అవంతి పాలిటెక్నిక్‌లో ఉద్యోగమేళా వివిద కంపెనీల్లో కొలువులు

మాకవరపాలెం మే 27 ప్రభాతవార్త




విద్యార్ధతలకు లక్ష్యాలను సాధించాలన్న కోరికతోపాటు లక్ష్యసాధనకు అవసరమైన సాధన ఎంతో అవసరమని అవంతి పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ డాక్టర్ అర్.ప్రసాద్‌రావు అన్నారు. ఈమేరకు సోమవారం స్థానిక అవంతి పాలిటెక్నిక్ కళాశాలలో జాబ్ అచీవర్స్‌డే కార్యక్రమం నిర్వహించారు. సూర్యవర్ధన్ ఇంటిగ్రేషన్ లిమిటెడ్ ఎండి పెట్ల శేషుకుమార్ ఫైనీర్ అల్యూమినియం ఇండస్ట్రీ మేనేజర్ అర్.ఎ.నాయుడు హాజరయిన జాబ్‌మేళ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విధ్యార్ధుల నుద్దేశించి మాట్లాడారు. కార్యక్రమంలో ఫైనీర్ కంపెనీ మేనేజర్ సూర్యవర్ధన్ మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లల విజయాన్ని కోరుకుంటారని ప్రతీ విధ్యార్ధి తల్లిదండ్రుల నమ్మకాన్ని నిలబెట్టే దిశగా కృషితో ముందుకుసాగన్నారు. అవరమైన విజ్ఞానంతో అచరనాత్మక ఉన్నప్పడే సత్;ఫలితాలు సాదించగలమన్నారు. కార్యక్రమంలో భాగంగా అత్యుత్తమ కంపెనీల్లో ఉద్యోగాలు పొందిన విద్యార్ధులకు ముఖ్యఅతిధిలు చేతులమీదగా ఉద్యోగనియామక పత్రాలను అందజేసారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు టిపిఓ దుర్గారావు పరిపాలనాధికారి డానియేల్‌రాజు సుమారు 250మంది విద్యార్ధులు పాల్గొన్నారు.

## వెహికిల్‌చెకింగ్'లో పట్టుబడ్డ గంజాయిస్మగ్లర్లు!

### రూ.10,55,000ల విలువగల 210కిలోల గంజాయిపట్టివేత

కొయ్యూరు, మే27, ప్రభాతవార్త



వెహికిల్ చెకింగ్ చేస్తున్న కొయ్యూరు పోలీసులకు గంజాయి తరలిస్తున్న స్మగ్లర్లు పట్టుబడ్డ సంఘటన వివరాలిలా ఉన్నాయి. కొయ్యూరు ఎస్ఐ రామకృష్ణ తెలియచేసిన వివరాల ప్రకారం-సోమవారం మండలంలోని చీడిపాలెంజంక్షన్‌లో కొయ్యూరుపోలీసులు వెహికిల్ చెకింగ్ చేస్తుండగా, బూదరాళ్ల వైపు నుండి కాకరపాడు వైపు వస్తున్న రెండుబైక్‌లు, ఒక ఆటోలోని వ్యక్తులు వెహికిల్‌చెకింగ్ చేస్తున్న పోలీసులను చూసి వెనక్కివెళ్లిపోవడానికి ప్రయత్నించడంతో అనుమానమొచ్చిన పోలీసులు వెంటనే వారిని అటకాయించి తనిఖీచేయగా, వారివద్ద 210కిలోల గంజాయిఉన్నట్టు గుర్తించారు. ఈ గంజాయి విలువ సుమారు రూ.10,55,000లు ఉంటుందని అంచనా. వెంటనే గంజాయితోపాటు నిందితులను, రెండుబైక్‌లను, ఆటోను అదుపులోనికి తీసుకున్న పోలీసులు వారిపై కేసునమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా ముద్దాయిలు బోండాప్రభాకర్, జర్సింగిగంతన్న, గల్లెలిరామరావు, జర్సింగిసంతోష్ పెదబయలు మండలం, బోయరాజులు గ్రామస్థులుకాగా, లైచన్‌తంగుల్, బాసుదేబ్‌తంగుల్ అనేఇద్దరు నిందితులు ఒరిస్సాలోని ముక్కులగూడ గ్రామస్థులుగా గుర్తించారు.


ప్రభాత వార్త

**న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలెను**

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు విశాఖపట్నం జిల్లాలో విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది. ఆసక్తివున్న యువకులకు న్యూస్ కంట్రిబ్యూటర్లయ్యే సదవకాశం కల్పిస్తోంది.

**అభ్యర్థులకు కావలసిన అర్హతలు**

- 35 ఏళ్ళ లోపు వయస్సు
- స్థానికంగా నివాసం
- ఇంటర్ లేదా డిగ్రీ
- ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

**న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలసిన కేంద్రాలు**

పెందుర్తి, చోడవరం, మాడుగుల, స్టీల్‌ప్లాంట్, ఎన్ఎడి, అడవివరం, విశాఖపట్నం

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 03-06-2024 సోమవారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయం, విశాఖపట్నంలో జరిగే రాత పరీక్ష, ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

**'వార్త' కార్యాలయము**

డోర్ నెం.50-1-16/10/బి
దుర్గాగణపతి గుడి వెనుక, గవర్నమెంట్ మున్సిపల్ స్కూల్ ఎదురుగా
సీతంపేట, విశాఖపట్నం -530016

# గీతం హాస్పిటాలిటీ సర్వీసెస్‌కు పారిశ్రామిక సందర్శన

విశాఖపట్నం, మే 27, ప్రభాతవార్త



విశాఖపట్నంలోని ఫుడ్ క్రాఫ్ట్ ఇనిస్టిట్యూట్ నుండి డిప్లొమా ఇన్ అసిస్టెంట్ క్యాటరింగ్ మేనేజర్ ప్రోగ్రామ్ విద్యార్థులు ఇటీవల విశాఖపట్నంలోని గీతం యూనివర్శిటీలోని గీతం హాస్పిటాలిటీ సర్వీసెస్‌కు పారిశ్రామిక సందర్శనను చేపట్టారు. ఈ విద్యా సంద ర్శన అధ్యాపక సభ్యురాలు మేడమ్ కుముదిని నేతృత్వంలో జరిగింది. గీతం విశ్వవిద్యాలయంలోని హాస్పి టాలిటీ సర్వీసెస్ డైరెక్టర్ హేమంత్ బగ్గా, గీతం హాస్పిటాలిటీ సర్వీసెస్ కార్పొరేట్ ఎగ్జిక్యూటివ్ చెఫ్ రూపేష్ చల్లా వారి మద్దతు, మార్గదర్శకత్వం ద్వారా గణనీయంగా మెరుగుపరచబడింది. ఈ సందర్శన విద్యార్థులకు పెద్ద ఎత్తున క్యాటరింగ్ సేవల సంక్లిష్టతలు, కార్యకలాపాలపై అమూల్యమైన అంతర్దృష్టులను అందించింది. ప్రయోగాత్మక అనుభవం, పరిశ్రమ నిపుణులతో సంభాషించే అవకాశం విద్యార్థుల అవగాహనను, ఈ రంగంపై ఆచరణాత్మక జ్ఞానాన్ని బాగా మెరుగుపరిచింది. అసిస్టెంట్ క్యాటరింగ్ మేనేజర్‌లో ఈ డిప్లొమా కోర్సును ఇండియన్ ఆర్మ్‌డ్ ఫోర్సెస్ ప్రీ-రిలీజ్ కోర్సులలో భాగంగా డైరెక్టరేట్ జనరల్ రీసెటిల్‌మెంట్ గర్వంగా స్పాన్సర్ చేస్తుంది. హాస్పిటాలిటీ పరిశ్రమలో విజయవంతమైన కెరీర్ మార్పు కోసం అవసరమైన నైపుణ్యాలను కలిగి ఉన్న సేవకులను సన్నద్ధం చేయడానికి ప్రోగ్రామ్ రూపొందించబడింది. ఫుడ్ క్రాఫ్ట్ ఇనిస్టిట్యూట్, విశాఖపట్నం ప్రిన్సిపాల్ డా.కె.వెంకటరమణ, ఈ సందర్శనను సులభతరం చేసినందుకు గీతం హాస్పిటాలిటీ సర్వీసెస్‌కు కృతజ్ఞతలు తెలిపారు. తరగతి గదిలో పొందిన సైద్ధాంతిక పరిజ్ఞానాన్ని పూర్తి చేయడంలో ఇటువంటి ఆచరణాత్మక అనుభవాల ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు.

# సీతం కళాశాలలో గర్ల్స్ బట్టలియన్ అన్నియల్ ట్రైనింగ్ క్యాంప్

మాధవధార, మే 27, ప్రభాతవార్త




స్థానిక గాజులరేగ పరిధిలో సీతం ఇంజనీరింగ్ కళాశాలలో నేటినుండి జరగనున్న అన్నియల్ ట్రైనింగ్ క్యాంప్ కమాండర్ కలనెల్ గోపెంద్ర ఆధ్వర్యంలో జరుగుతుంది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ ఈ శిబిరం క్యాడెట్ల మొత్తం నైపుణ్యాలు, క్రమ శిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకుందని దేశభక్తి భావం, దేశానికి సేవా స్ఫూర్తిని నింపడం వార్షిక శిక్షణ శిబిరం అనేది ఎన్‌సిసి క్యాడెట్‌ల కోసం పది రోజుల శిక్షణా శిబిరం వార్షిక శిక్షణ శిబిరం అనేది" డ్రిల్, ఆయుధ శిక్షణ, మ్యాప్ పఠనం, ప్రథమ చికిత్స, సాహసం, ఆత్మరక్షణ, సైనిక చరిత్ర, శారీరక దృఢత్వం, ఫీల్డ్ క్రాఫ్ట్, యుద్ధ క్రాఫ్ట్ వంటి వివిధ అంశాలను నేర్చుకునే ఆసక్తిని పొందే వేదిక అంటు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులైన మజ్జి శశిభూషణ మాట్లాడుతూ ఈ శిబిరంలో జరగబోయే కార్య క్రమాలను తెలుపుతూ వాటి వల్ల ఉపయగలను పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి కావలసిన వసది సౌక ర్యాలను అందిస్తూ తదుపరి ఏ సౌకర్యాలు కావాలి అన్న మేము కల్పిస్తామని పేర్కొన్నారు. డ్రిల్ అనేది ఎన్‌సిసి క్యాడెట్‌లకు అంతర్భాగమైన, ముఖ్యమైన భాగం. శిక్షణ శిబిరంలో క్యాడెట్లు డ్రిల్ బోధకుని నుండి డ్రిల్ నేర్చుకుంటారు. శిక్షణ పొందిన బోధకుల నుండి అన్ని సబ్జెక్టులు శిక్షణను నేర్చుకుంటారు. మొత్తం అనుభవం అనేది క్యాడెట్‌లో నాయకత్వ జీవన లక్షణాలను పెంపొందించడానికి, జీవితకాల నైపుణ్యాలను అందించడానికి, క్యాడెట్‌ల దృక్పథం, విధానంలో అభివృద్ధి మార్పులను అందించడానికి ఎటిసి క్యాంపులలో క్యాడెట్‌లు వివిధ ఇంటరాక్టివ్ సెషన్‌లు, కార్యకలాపాల ద్వారా దేశంలోని ఎన్‌సిసి సాయుధ సైనికులు, ఇతర పారామిలిటరీ దాడుల గురించి తెలుసుకుంటారు. క్యాడెట్‌లు ఆయుధాలు, వివిధ భద్రతా కసరత్తులు, విధానాల గురించి తెలుసుకునే వాటిని కూడా పొందుతారు. క్యాడెట్ పరిజ్ఞానాన్ని పెంపొందించడానికి, వారికి పోటీతత్వాన్ని కలిగించడానికి అనేక పోటీలు, క్విజ్‌లు కూడా నిర్వహించబడతాయి, తద్వారా వారు ప్రతి రంగంలో తమ ప్రదర్శనను అందించగలరు. ఈ శిబిరంలో క్రమ శిక్షణ, ధైర్యాన్ని, శక్తిని నింపడం, మాతృభూమికి ఏదైనా చేయడం, యువతకు గౌరవినన్ను ప్రేరేపించడం, యువతను మంచి మార్గంలో నడిపిస్తుంది. డిప్యూటీ క్యాంప్ కమెనేడెంట్ కెప్టెన్ మీసాల సత్యవెని, సబ్‌దేర్ మేజర్ బొద్దే, పరమేశ్వర్ సింగ్, అసోసియేట్ ఎన్.సి.సి ఆఫీసర్స్, మూడు జిల్లాల నుంచి విచ్చేసిన అనగా (విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం) 600మంది ఎన్.సి.సి కాడెట్స్ పాల్గొన్నారు.

# సోమలింగపాలెం తదితర ప్రాంతాల్లో నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

యలమంచిలి, మే 27, ప్రభాతవార్త

నేడు 33/11కె.వి యలమంచిలి సబ్ స్టేషన్ పరిధిలో గల 11కెవి రాంబిల్లి రూరల్ ఫీడర్ సంబంధించిన లైన్లు మెయింటినెన్స్ పనులు, చెట్టు కొమ్మలు తొలగించు పనులు నిమిత్తం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు తిరిగి మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు క్రింది గ్రామాలకు కరెంటు సప్లై నిలిపివేయబడునని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.రాజశేఖర్ తెలిపారు. సోమలింగపాలెం, కట్టుపాలెం, రామారాయుడుపాలెం, యలమంచిలి వ్యవసాయ కనెక్షన్లు, ఎర్రవరం వ్యవసాయ కనెక్షన్లు, కొత్తపాలెం వ్యవసాయ కనెక్షన్లకు విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు. అవకాశం ఉన్నచోట ఉదయం 5గంటల నుండి 8గంటల వరకు తిరిగి మధ్యాహ్నం 2గంటల నుండి సాయంత్రం ఆరు గంటల వరకు వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు విద్యుత్ సరఫరా చేయబడునని కావున వినియోగదారులు సహకరించవలసిందిగా కోరారు.

# రెడ్డిపల్లి హైస్కూల్లో మిడ్ డే మీల్స్ వర్కర్లకు శిక్షణ కార్యక్రమం



భీమునిపట్నం, మే 27, ప్రభాతవార్త

పద్మనాభం మండలం పాఠశాలలో మిడ్ డే మీల్స్ వర్కర్లుగా పనిచేస్తున్న వారికి రెడ్డిపల్లి హైస్కూల్లో సోమవారం శిక్షణ కార్యక్రమం జరిగినది ఈ శిక్షణ కార్యక్రమం డీఈఓ ఆఫీస్ అధికారిని ఏపి జ్యోతి ఆధ్వర్యంలో జరిగినది ఈమె వీడియోల ద్వారా మిడ్ డే మీల్స్ వర్కర్లకు వంటకాలపై శిక్షణ ఇచ్చారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మధ్యాహ్న భోజన పథకాన్ని మన ఇంటిలో మాదిరిగా మీ పిల్లల మాదిరిగానే రుచికరమైన ఆహారాన్ని తయారు చేసి పెట్టాలని ప్రభుత్వం ఇచ్చిన మెటీరియల్సు సక్రమంగా వినియోగించాలని వడ్డించేటప్పుడు పిల్లల పట్ల సహనము ఓర్పు ఉండాలని అప్పుడే ఈ కార్యక్రమానికి మనం న్యాయం చేసిన వాళ్లమవుతావని మిడ్ డే మీల్స్ వర్కర్లను ఉద్దేశించి తెలియపరిచారు ఈ శిక్షణ కార్యక్రమానికి పద్మనాభంలో ఉన్న అన్ని పాఠశాలలో పనిచేస్తున్న మిడ్ డే మీల్స్ వర్కర్లు, రెడ్డిపల్లి జడ్పీహెచ్‌ఎస్ ప్రధానోపాధ్యాయులు ముద్రగడ సన్యాసిరావు పాల్గొన్నారు.

# సంగివలసలో ఐ.పీ.ఎల్ తరహాలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవం


భీమునిపట్నం, మే 27, ప్రభాతవార్త



సంగివలస మూడు అమ్మ వార్ల గుడి ఎదురుగా ఉన్న గ్రౌండ్‌లో పోలమాంబ యూత్ సంగివలస ఆధ్వర్యంలో ఐపిఎల్ తరహాలో మొట్టమొదటిసారిగా మన ఏరియాలో భీమిలి ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌ను అక్కరమాని వెంకటరావు, మణికంఠ స్వీట్ అధినేత ఆదిమూలం నాగరాజు, వెంపాడ వెల్ఫేర్ అధినేత వెంపాడ శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. ఐపిఎల్ తరహాలో ప్లేయర్స్‌ని కొనుగోలు చేసి ఈ క్రికెట్ టోర్నమెంట్ సాగుతుంది. ఈ టోర్నమెంట్ లో 7 ఫ్రాంచైజ్ టీమ్ పాల్గొంటున్నాయి. పోలమాంబ ఫైటర్స్, టీమ్ అవెంజర్స్, బిఆర్ వారియర్స్, హిందుస్తాన్ ఎలెవన్స్, మార్నింగ్ స్టార్స్, కింగ్స్ ఎలెవన్స్, స్మాషర్స్ టీమ్‌లు పాల్గొన్నాయి. ఈ టోర్నమెంటు 14 రోజులు జరుగుతుందని మొదటి బహుమతి రూ.40వేలు, రెండవ బహుమతి రూ.20వేలు ఏర్పాటు చేసినట్టుగా ఆర్గనైజర్స్ లోవరాజు, వెంకట్, రఘు తెలిపారు.

# ఎస్టీ కొండ దొరలను వెబ్‌సైట్‌లో చేర్చాలని సీపీఎం పార్టీ ప్రజాప్రతినిధులు కలెక్టర్‌కు వినతి

హుకుంపేట, మే 27, ప్రభాతవార్త



వైసీపీ ప్రభుత్వం ఎస్టీ కొండదొర తెగను ప్రభుత్వ వెబ్ సైట్ నుండి తొలిగించిన నేపథ్యంలో సమస్య పరిష్కారం చేయాలని కోరుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ విజయ సునీత ను సీపీఎం పార్టీ ప్రజా ప్రతినిధులు అనంతగిరి జడ్పీటీసీ దీసరి గంగరాజు, హుకుంపేట వైస్ ఎంపీపీ సూడిపల్లి కొండల రావులు కలిసి వినతిపత్రం అందజేశారు. జడ్పీటీసీ గంగరాజు మాట్లాడుతూ ఎస్టీ కొండ దొర తెగను వెబ్ సైట్ నుండి తొలిగించి 100 రోజులు అవుతుండడం దారుణం అన్నారు. గతంలో ఎస్టీ భగత, వాల్మీకిలను తొలిగించారని, ఇప్పుడు 'కొండ దొర' తెగను తొలిగించడం అదీ కూడ అకడమిక్ విద్యా సంవత్సరం ప్రారంభం స్కూల్స్, కాలేజీల్లో అడ్మిషన్స్ జరుతున్న సమయంలో ఆ తెగలో చదువు తున్న విద్యార్థులు కేస్ట్ సర్టిఫికేట్‌లు పొందలేక పోతున్నారని, కారణంగా రెసిడెన్షియల్ స్కూల్స్, కాలేజీలు, స్కూల్స్ ఆఫ్ ఎక్సి లెన్స్ (ఎస్.ఓ.ఈ), కాలేజి ఆఫ్ ఎక్సి లెన్స్ (సి.ఓ.ఈ) వంటి ప్రతిష్టాత్మక ప్రభుత్వ సంస్థల్లో చేరే అవకాశాన్ని కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఈ సమస్య పరిష్కారం చేయాలని కలెక్టర్‌ను కోరారు. హుకుంపేట వైస్ ఎంపీపీ సూడిపల్లి కొండలరావు మాట్లా డుతూ వైసీపీ ప్రభుత్వం గిరిజన ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతుందని, గిరిజనులకు కేటాయించే ఎస్టీ, ఎస్సి సబ్ ప్లాన్ నిధులు, పీవీటీజీ గ్రామాల అభివృద్ధికి ఇచ్చే సీసీ డీపీ నిధులు వారి అభివృద్ధికి ఖర్చు చేయకుండా, పథకాలకు దారి మళ్లించి తీవ్ర అన్యాయం చేయడమే కాకుండా, బోయ, వాల్మీకి లను ఎస్టీల్లో చేర్చే కుట్రలో భాగంగానే వైసీపీ ప్రభుత్వం, గిరిజన తెగలను వెబ్ సైట్ నుండి తొలిస్తున్నట్లు అనుమానం వ్యక్తం చేశారు. వైసీపీకి ఓటేసిన పాపానికి గిరిజనులు కష్టాలు పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.



# నేలకొరిగిన పనస

డుంబ్రిగుడ రూరల్, మే 27, ప్రభాతవార్త

మండలంలోని గేదల బంధం మారుమూల ప్రాంతంలో ఓ గిరిజన గిరిజనుడు పెరట్లో పనస చెట్టుకు భూమిని తాకి పనస కాయలను తాకి ఉండడంతో అందరిని ఆశ్చర్యపరుస్తుంది. సాధారణంగా ఐదు అడుగుల ఎత్తులో పనసకాయలను కాపు వస్తుంది. కానీ ఈ రైతు చెట్టులో నెలకు తాకి పనసకాయ విరవించడంతో అందరిని ఆశ్చర్యపరిచింది.

# ప్రసవ వేదనతో మహిళా పోలీసు మృతి

హుకుంపేట, మే 27, ప్రభాతవార్త



పెదబయలు మండలం అరడకోట గ్రామ వాస్తవ్యులు గంపరాయి వెంకయ్య ఏకైక కుమార్తె అయిన రమ్య (మహిళా పోలీసు) పాడేరు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవ వేదనలో అకాల మరణం పొందారని తెలియజేయడానికి బాధపడుతూ వారి పవిత్ర ఆత్మ ఏ లోకంలో ఉన్నా శాంతించాలని వారి కుటుంబ సభ్యులు ఈ శోక సముద్రం నుండి త్వరగా బయటపడే ఆత్మస్థైర్యాన్ని ఆ భగవంతుడు ప్రసాదించాలని ప్రార్ధిస్తూ వారి అంత్యక్రియలు వారి స్వగ్రామమైన అడ్డుమండ గ్రామంలో రేపు జరుగుతుందని కుటుంబ సభ్యుల సభ్యుల సమాచారం ఆధారంగా తెలిపారు.

# నర్సీపట్నం ఏబిఎం డిగ్రీ కళాశాలలో ఉద్యోగ మేళా



నర్సీపట్నం, మే 27, ప్రభాతవార్త

నర్సీపట్నం ఏబిఎం డిగ్రీ కళాశాల ప్రాంగణంలో సోమవారం హెటిరో ల్యాబ్స్ లిమిటెడ్, నక్కపల్లి యూనిట్ వారి నిర్వహణలో హెచ్ఆర్లు ఐ.నరేష్, ఎం.తేజల ఆధ్వర్యంలో ఉద్యోగ మేళా నిర్వహించారు. ఇందులో బీఎస్సీలో కెమిస్ట్రీ సబ్జెక్టు గల 40 మంది ఉద్యోగార్థులు హాజరు కాగా 15 మంది ఎంపికయ్యారు. కళాశాల కరస్పాం డెంట్, ప్రిన్సిపాల్ ఎ.గిరిబాబు సహకారంతో పి.సత్యనారాయణ, ఎన్.రామకృష్ణ, ఎ.కుమార్, కె.దుర్గసతీష్ తదితర అధ్యాపకుల పర్యవేక్షణలో నిర్వహించారు.

# 29న నర్సీపట్నంలో జిల్లా స్థాయి ఉష సెలక్షన్స్

నర్సీపట్నం, మే 27, ప్రభాతవార్త



ఈ నెల 29 నర్సీపట్నం ఎన్టీఆర్ స్టేడియంలో జిల్లా స్థాయి ఉషూ సెలక్షన్స్ జరగనున్నాయని ఉషూ ఎన్ఐఎస్ కోచ్‌లు వేపాడ ప్రియాంక, అరుణ సోమవారం తెలిపారు. ఉదయం 7గం.ల నుంచి 10గం.ల వరకు ఈ సెలక్షన్స్ జరుగుతాయన్నారు. 27 కేజీల నుండి 75 కేజీల విభాగంలో సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ కేటగిరిలో బాలికలకు మాత్రమే జరుగుతాయని తెలిపారు. ఇందులో సెలెక్ట్ అయిన వారు ఖేలో ఇండియా నేషనల్‌కు అర్హత సాధిస్తారని తెలిపారు. మరెన్ని వివరాలకు నింజాస్ అకాడమీ ట్రైనింగ్ సెంటర్ సీనియర్ కోచ్ శేఖర్ 7382329353కు సంప్రదించాలన్నారు.

# కరాటేలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు



నర్సీపట్నం, మే 27, ప్రభాతవార్త

విశాఖ నగరంలో ఈనెల 26న భత్స కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన గ్రాండ్ మాస్టర్ కరాటే సెమినార్ నర్సీపట్నంకు చెందిన 9మంది క్రీడాకారులు పాల్గొని జపాన్కు చెందిన గ్రాండ్ మాస్టర్ టకేసి మసాయమా ఆధ్వర్యంలో కరాటేలో అడ్వాన్స్ టెక్నిక్‌లు నేర్చుకోవడంతో పాటుగా, సెమినార్‌లో విశేష ప్రతిభ కనబరిచి, ప్రశంసా పత్రాలను సినీ హీరో సుమన్ చేతుల మీదుగా అందుకున్నారు. నర్సీపట్నంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆర్పి మార్షల్ ఆర్ట్స్ అకాడమీ చైర్మన్ వెలగా నారాయణరావు, డైరెక్టర్ కలగర్ల నాగజ్యోతి, ప్రముఖ స్విమ్మర్ కలగర్ల సాహితి, క్రీడాకారులతో పాటుగా కోచ్ ఆర్ ప్రసాద్ (చిన్నా)ను ప్రత్యేకంగా అభినందించారు.

# పాలీసెట్ వెరిఫికేషన్ ప్రారంభం



నర్సీపట్నం, మే 27, ప్రభాతవార్త

నర్సీపట్నం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో సోమవారం పాలీసెట్- 2024 సర్టిఫికేట్ల వెరిఫికేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీతిని బాల ధరణి (ర్యాంకు 1830) అనే విద్యార్థినికి మొదటిగా వెరిఫికేషన్ చేసి కళాశాల ప్రిన్సిపాల్ జీవీ రామచంద్ర రావు, చీఫ్ వెరిఫికేషన్ ఆఫీసర్ వి.శ్రీనివాసరావు రసీదు, సర్టిఫికేట్స్‌ను అందజేశారు. సోమవారం 1 నుండి 12వేల ర్యాంకులు సాధించిన విద్యార్థులు 58 మంది సర్టిఫికేట్లు వెరిఫికేషన్ చేశారు.

# ఎన్నికల కమిషన్ ఆదేశాలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలే

## శాంతి భద్రతల పరిరక్షణ అవగాహన సదస్సులో రాజకీయ పార్టీ నేతలతో జిల్లా ఎస్పీ


అనకాపల్లి, మే 27, ప్రభాతవార్త



ఎన్నికల కమిషన్ ఆదేశాలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ కెవీ మురళీకృష్ణ అన్నారు. స్థానిక పెంటకోట కన్వెన్షన్ హాలులో సోమవారం అనకాపల్లి నియోజకవర్గంలోని వివిధ రాజకీయ పార్టీల నాయకులతో నిర్వహించిన శాంతి భద్రతల పరిరక్షణ సదస్సులో ఆయన మాట్లాడారు. జూన్ 1న ఎగ్జిట్ పోల్స్, 4వ తేదీన 6 అసెంబ్లీ, అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు అనకాపల్లి మండలం, శంకరం గ్రామం, కలెక్టరేట్ వద్ద గల ఫ్యూచర్ వరల్డ్ స్కూల్ లో ఓట్ల లెక్కింపు, ఫలితాలు విడుదల సందర్భంగా వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు సంయమనంతో వ్యవహరిం చాలని కోరారు. అన్ని రాజకీయ పార్టీలు సంయమనంతో వ్యవహరించి, జిల్లాలో ఎన్నికల సరళిని ప్రశాంతంగా జరిపేందుకు సహకారం అందించినందుకు గాను అభినందించారు. అదే విధమైన సంయమనం, సహకారం ఎగ్జిట్ పోల్స్, ఎన్నికల ఫలితాల రోజులలో కూడా పాటించాలని కోరారు. కౌంటింగ్‌కు ముందుగానీ, కౌంటింగ్ రోజు గాని, కౌంటింగ్ తర్వాత గాని ఏటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట భద్రత చర్యలు తీసుకుంటున్నామని, కౌంటింగ్ రోజు 144 సెక్షన్, 30 పోలీస్ ఆక్ట్ అమలులో ఉంటుందని తెలిపారు. కౌంటింగ్ కేంద్రంలోకి ఎటువంటి మొబైల్ ఫోన్స్ కానీ, ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్ కానీ, పెన్ పేపర్ మొదలగు వాటిని అనుమతించరని తెలిపారు. కౌంటింగ్ ముగిసిన తర్వాత ఎటువంటి ఊరేగింపులు, ర్యాలీలు చేయకూడదని, మందుగుండు సామాగ్రిని కాల్చకూడదని, ఎవరు కూడా గుంపులుగా ఉండకూడదని, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించబోమని, ప్రజలందరూ సంయమనంతో వ్యవహరిస్తూ, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖకు సహకరించాలని జిల్లా ఎస్పీ సూచించారు. ఎవరైనా ఎలక్షన్ కమిషన్ ఆదేశాలను మీరి వ్యవహరిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున ఎవరైనా విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేసిన, ఘర్షణలకు పాల్పడిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇతర సమయాలలో నమోదు చేసే కేసులు కన్నా, ఎన్నికల సమయంలో నమోదు చేసే కేసుల తీవ్రత ఎక్కువగా ఉంటుందన్నారు. ఈ సమావేశంలో అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ ఎస్.అప్పలరాజు, అనకాపల్లి టౌన్ ఇన్స్‌పెక్టర్ శంకర రావు, అనకాపల్లి రూరల్ ఇన్స్‌పెక్టర్ ధనుంజయరావు, కసింకోట ఇన్స్‌పెక్టర్ వినోద్ బాబు, ఎస్సైలు సత్యనారాయణ, అలీ షరీఫ్, అనకాపల్లి సబ్ డివిజన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు కౌంటింగ్ కేంద్రంలో శాంతియుతంగా వ్యవహరించాలి

## టీడీపీ అభ్యర్థి వంగలపూడి అనిత



నక్కపల్లి, మే 27, ప్రభాతవార్త

ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ప్రతి ఒక్కరు వాటిని గౌరవిస్తూ కౌంటింగ్ విషయంలో ఎటువంటి విభేదాలకు పోకుండా ప్రత్యేక నిఘాతో కౌంటింగ్‌కి వెళ్లే ప్రతి ఒక్కరు వ్యవహరించాలని టిడిపి అభ్యర్థి, రాష్ట్ర టిడిపి మహిళా అధ్యక్షురాలు, పొలిట్ బ్యూరో సభ్యురాలు, మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత కౌంటింగ్ కెళ్లే ఏజెంట్లకు దిశ నిర్దేశం చేశారు. సోమవారం క్రిస్ట్ లేఔట్ వద్దన్న పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకులతోని కౌంటింగ్ కెళ్లే ఏజెంట్లు సమన్వయ కమిటీ సభ్యులతో ఆమె సుదీర్ఘంగా కౌంటింగ్‌లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు చర్యలు పైన చర్చించారు. ఏ ఒక్కరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రాష్ట్రంలో ఉమ్మడి కూటమి అధికారులకు వస్తుందని పాయకరావుపేట నియోజకవర్గంలో మంచి మెజార్టీతో మీ అందరి ఆశీస్సులతో మనం గెలవబోతున్నామని ఆమె చెప్పారు. ఎలక్షన్‌లో ఏ విధంగా శాంతియుతంగా ఉన్నారో ఆ విధంగా కౌంటింగ్ అనంతరం కూడా గ్రామాల్లో శాంతియుతమైన వాతావరణ నెలకొల్పే విషయంలో అందరూ కృషి చేయాలని ఆమె చెప్పారు. పాయ కరావుపేట నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా మనందరం కలిసికట్టుగా పని చేయాలని ఆమె పిలుపునిచ్చారు. మండల, జిల్లా పార్టీ నాయకులు లాలం కాశీ నాయుడు, కొప్పిశెట్టి వెంకటేష్, కురం దాసు నూకరాజు, గింజాల లక్ష్మణరావు, అమలకంటి అబద్ధం, వైబోయిన వెంకట రమణ, కొప్పిశెట్టి కొండబాబు, పెద్దిరెడ్డి చిట్టిబాబు, శ్రీను, దేవర సత్యనారాయణ, గొర్ల రాజబాబు, గుర్రం రామకృష్ణ, చింతెలపు పద్దు, గోసల శ్రీకాంత్, కందులు వెంకటేశ్వరరావు, దండు గణపతి రాజు, జానకి శ్రీను, రమా కుమారి, కోన అప్పలరాజు, అల్లు నరసింహమూర్తి, అయినంపూడి అప్పలరాజుతో పాటు పలువురు పార్టీ నాయకులు ఉన్నారు.

# యువతిని టీజ్ చేస్తుంటే వారించిన వ్యక్తి పై బ్లేడ్‌తో దాడి



రాంబిల్లి (అనకాపల్లి), మే 27, ప్రభాతవార్త

యువతిని వేధిస్తుంటే వారించిన వ్యక్తి పై మరో యువకుడు బ్లేడ్ తో దాడి చేసిన ఘటన సోమవారం చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించి రాంబిల్లి సీఐ లక్ష్మణరావు అందించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. జంగాలపాలెం ఎస్ఈజెడ్ కాలనీలో ఒక యువతి ని పట్ల లాలం శ్రీను అనే యువకుడు అసభ్యంగా ప్రవర్తించడంతో రెడ్డి రాంబాబు అనే వ్యక్తి వారించాడు. నీకు సంబంధం లేని విషయంలో జోక్యం చేసుకోవద్దని శ్రీను హెచ్చరించాడు. ఈ విషయమై ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. శ్రీను బ్లేడ్‌తో ముఖంపై దాడి చేయడంతో తీవ్ర రక్తస్రావంతో పడి ఉన్న రాంబాబును హుటాహుటిన అచ్యుతాపురం ఆసుపత్రికి తరలించారు. నిందితున్ని ఎస్ఐ ముకుందరావు అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు.

# 122 వాహనాలు సీజ్



అనకాపల్లి, మే 27, ప్రభాతవార్త

కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్‌లో భాగంగా సోమవారం అనకాపల్లి జిల్లా పోలీసులు 122 వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ ఆదేశాల మేరకు నర్సీపట్నం సబ్ డివిజన్ డీఎస్పీ జి.ఆర్.ఆర్ మోహన్ ఆధ్వర్యంలో నర్సీపట్నం రూరల్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ హరి, ఎస్సై రామారావు, నర్సీపట్నం సబ్ డివిజన్ పోలీస్ సిబ్బంది సంయుక్తంగా నాతవరం, బీసీ, ఎస్సీ కాలనీలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్‌లో సరైన ధృవీకరణ పత్రాలు లేని 60 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. అలాగే నక్కపల్లి సర్కిల్ ఇన్స్‌పెక్టర్ అప్పన్నబాబు ఆధ్వర్యంలో నక్కపల్లి ఇన్స్‌పెక్టర్ విజయ్ కుమార్, పాయకరావుపేట ఇన్స్‌పెక్టర్ అప్పలరాజు, ఎస్సై విభీషణరావు, సత్యనారాయణ, కోటవురట్ల ఎస్సై రమణయ్య, పాయకరావుపేట ఎస్సైలు జోగారావు, రామారావు, నక్కపల్లి ఎస్సై గఫూర్, నక్కపల్లి సర్కిల్ సిబ్బంది సంయుక్తంగా ఎస్.రాయవరం మండలం, తిమ్మాపురం గ్రామం, రామాలయం వీధిలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించి సరైన ధృవీకరణ పత్రాలు లేని 36 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. అలాగే సబ్బవరం ఇన్స్‌పెక్టర్ రమణ ఆధ్వర్యంలో ఎస్సై ధనుంజయ, పరవాడ సబ్ డివిజన్ సిబ్బంది సంయుక్తంగా సబ్బవరం, సాయి నగర్‌లో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించి సరైన ధ్రువీకరణ పత్రాలు లేని 25 ద్విచక్ర వాహనాలు, 1 కారును స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా అధికారులు సంబంధిత గ్రామాల ప్రజలతో మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల ఫలితాలు వెలువడనున్న సందర్భంగా గ్రామాల్లో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా, ప్రశాంత వాతావరణంలో కౌంటింగ్ జరిగే విధంగా పటిష్ట భద్రత చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అసాంఘిక కార్యకలాపాల నియంత్రణకు, అనుమానస్పద వ్యక్తుల కదలికలు గుర్తించేందుకు, వాహన తనిఖీలు నిర్వహిస్తున్నామని, రికార్డులు సక్రమంగా లేని వాహనాల పరిశీలించి, పత్రాలు సక్రమంగా ఉన్న వాహనాలను రిలీజ్ చేస్తామని, రికార్డులు సక్రమంగా లేని వాహనాలను సీజ్ చేసి, చట్టపరమైన చర్యలు చేపడతామని అధికారులు తెలిపారు. అనుమానస్పద వ్యక్తులపై నిఘా ఏర్పాటు చేసేందుకు ఎస్పీ ఆదేశాలతో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ చేపట్టామన్నారు. ప్రజలు ఎటువంటి అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యక్రమాల్లో పాల్గొన రాదని ఈ సందర్భంగా అధికారులు హెచ్చరించారు.

# అంతర్జాతీయ విజ్ఞాన పరిశోధనల్లో అగ్రగామిగా సబ్బవరం ప్రతిభ విద్యాలయం విద్యార్థులు

## అటల్ టింకరింగ్ ల్యాబ్ పరిజ్ఞానంతో అగ్రికల్చర్ రోబోటిక్ విధానంపై అంతర్జాతీయ స్థాయి హే క్తాన్ బహుమతులు గెలుపు



అనకాపల్లి, మే 27, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా సబ్బవరం మండల కేంద్రంలో గల ప్రతిభ విద్యాలయం విద్యార్థులు అంతర్జాతీయ విజ్ఞానం వైపు పరుగులు తీస్తున్నారు. వయసుతో నిమిత్తం లేకుండా ఇంజనీరింగ్‌లో పట్టా పొందిన వారిని సైతం కంగుతినిపిస్తూ అంతర్జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న అనేక వైద్య విజ్ఞానిక పరిశోధన పోటీల్లో అగ్రగామిగా నిలుస్తున్నారు అంటే అతిశయోక్తి కాదు. దీనికి తాజా అవగాహనగా విశాఖపట్నం ఆంధ్ర యూనివర్సిటీలో అటల్ టింకరింగ్ ల్యాబ్ పరిజ్ఞానంతో ఈనెల 26న అంతర్జాతీయ స్థాయిలో ఏయు ఇంక్యూ బేషన్ సెంటర్లో 'రోబోట్ టెక్నాలజీలో వ్యవసాయం' అనే అంశంపై ప్రతిభ విద్యార్థులు అంతర్జాతీయ పరిశోధనలు ప్రోత్సాహక సంస్థ హేకప్ హేక్‌థాన్ నిర్వహించిన పోటీల్లో తృతీయ స్థానాన్ని సాధించి సర్టిఫికెట్లు మేమెంటోలు సాధించారు. అయితే ఇక్కడ ప్రతిభ విద్యాలయానికి 2021 లో కేంద్ర ప్రభుత్వం విద్యార్థులు అదునాతన సాంకేతిక రంగాల వైపు తర్ఫీదు పొందేందుకు ఏర్పాటు చేసిన' అటల్ టింకరింగ్ ల్యాబ్స్' 75 దేశవ్యాప్తంగా ఏర్పాటు చేశారు. అందులో విశాఖ జిల్లా సబ్బవరం ప్రతిభ విద్యాలయానికి అటల్ టింకరింగ్ ల్యాబ్ మంజూరు అయింది. భారత ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఈ అటల్ టింకరింగ్ ల్యాబ్ పరిజ్ఞానంతో సబ్బవరం ప్రతిభ విద్యాలయం నుంచి నిష్ణాతులైన 72 మంది విద్యార్థులను ఆంధ్ర యూనివర్సిటీ దత్తత తీసుకుంది. దీంతో ఈ పరిజ్ఞానంలో ఎంతో నైపుణ్యం సాధిస్తున్న సబ్బవరం ప్రతిభ విద్యాలయం విద్యార్థులు 9,10 తరగతులకు చెందిన వారు విశాఖ ఏయూ ఇంక్యుబేషన్ సెంటర్లో ఆదివారం ఏర్పాటు చేసిన హేక్థాన్ పోటీల్లో విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. సోమవారం మీడియా సమావేశంలో ప్రతిభ విద్యాలయం కరస్పాండెంట్ ఆదిరెడ్డి రమణ మాట్లాడుతూ తమ విద్యార్థులు స్పేస్ టెక్నాలజీని అవపాసన చేసుకుని నాసాకు సెలెక్ట్ అవ్వాలని తన ఆకాంక్ష అన్నారు. ఈ సందర్భంగా హేక్ థాన్ పోటీల్లో ప్రతిభ కనపరిచి బహుమతులు గెలుచుకున్న విద్యార్థులు మీడియాతో మాట్లాడుతూ తాము అటల్ టింకరింగ్ ల్యాబ్ పరిజ్ఞానంతో కనుగొన్న రోబో టిక్ అగ్రికల్చర్‌లో నూతన ఆవిష్కరణలకు తెరలేపేమన్నారు. ఈ విధానంలో రైతులు ఏ భూమిలో ఏ పంట వేసుకోవడానికి అనుకూలం, ఆ పంట ఎంత దిగుబడి సాధిస్తుంది? ఏఏ ఎరువులు క్రిమిసంహారక మందులు వాడాలని విషయాన్ని ముందు గానే తాము కనిపెట్టిన రోబో రైతులకు వివరిస్తుందన్నారు. ఈ విధానం అమల్లోకి వస్తే గ్రామీణ స్థాయి లో నిరక్షరాశ్యులైన రైతులకు సైతం తమ మాతృభాషలో సంకేతాలు ఇస్తూ రోబోలు పంట నాట్లు, ఎరు వులు క్రిమిసంహారక మందులు, పంట కోత దిగుబడులు అన్ని రైతులకు సహాయకారిగా అందిస్తా యన్నారు. ఈ ప్రాజెక్టు తయారీలో తమకు సహాయ సహకారాలు అందించిన కరస్పాండెంట్ ఆదిరెడ్డి రమణను, టీచర్ భోగం తులసి ప్రియాంకకు విద్యార్థుల కృతజ్ఞతలు తెలిపారు. అంతర్జాతీయ స్థాయి హెక్టాన్ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు, కాపలా అభిషేక్ (టెన్త్), లగుడు మోహన వంశీ (9వ), గౌరీ పట్నం జ్ఞాన సాత్విక్ 7వ, బొడ్డేటి కావ్య ప్రియ (8వ)లు పాల్గొన్నారు. ప్రాజెక్టు ప్రయోజనాలను మీడియాకు వివరించారు.

# వేర్వేరు ప్రమాదాల్లో ఇరువురు మృతి



నక్కపల్లి, మే 27, ప్రభాతవార్త


ప్రమాదవశాత్తు చెరువులో దిగి మృతి చెందిన సంఘటన..! మండలంలోని నక్కపల్లి- ఉపమాక పెద్ద చెరువులో చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. నక్కపల్లి పట్టణంలోని ఎస్సీ కాలనీకి చెందిన బద్ద చిన్న అప్పారావు (36) ఈనెల 25న ఇంటి దగ్గర నుంచి కూలి పని కోసం బయటికి వెళ్ళాడు. తిరిగి ఎప్పటికీ రాకపోవడంతో కుటుంబ సభ్యులు వెతకడానికి ప్రయత్నించారు. ఆదివారం రాత్రి రాపోయేసరికి సోమవారం ఉదయం గ్రామానికి దగ్గరలో ఉన్న ఉపమాక పెద్ద చెరువులో మృతదేహం కనిపించడంతో వెళ్లి చూడగా అప్పారావుగా గుర్తించారు. కుటుంబ సభ్యులు స్థానిక పోలీసులకు సమాచారం అంద జేయగా



ఎస్.రాయవరం సీఐ అప్పన్న, నక్కపల్లి సిఐ అంబటి విజయకుమార్ సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని బయటకు తీసే ప్రయ త్నం చేశారు. పూర్తిస్థాయిలో మృతదేహాన్ని పరిశీ లించగా ప్రమాదవశాత్తు చెరువులో దిగిజారి ఉం టుందని కుటుంబ సభ్యులు భావించడంతో వారి ఫిర్యాదు మేరకు విజయకుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మండలంలోని న్యాయం పూడి జాతీయ రహదారిపై గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టిన ప్రమాదంలో సోమవారం ఒక సైక్లిస్ట్ మృతి చెందాడు. న్యాయంపూడికి చెందిన రెడ్డి అప్పా రావు(59), ఉపాధి పనులు చేసి వెదుళ్ళపాలెం నుంచి తన గ్రామమైన న్యాయంపూడి వెళుతుండగా గుర్తు తెలియని వాహనం వెనుక నుంచి ఢీకొట్టడంతో రోడ్డుపై పడిపోయాడు. ఢీకొట్టిన వాహనం తలపై వెళ్లిపోవడంతో నుజ్జునుజ్జయింది. భార్య ఫిర్యాదు మేరకు ఎస్పీ వెంకట్రావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఋతుక్రమం- ఆరోగ్యంపై గోడ పత్రిక విడుదల

పీఎం పాలెం, మే 27, ప్రభాతవార్త



వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వారి ఆదేశాల మేరకు డా.పి.జగదీశ్వర రావు వారు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, విశాఖపట్నం వారి ఆధ్వర్యంలో ప్రోగ్రాం అధికారులతో ఋతుక్రమం- ఆరోగ్యం, పరిశుభ్రత దినోత్సవంనకు సంబంధించిన గోడ పత్రికను విడుదల చేశారు. దీనికి సంబంధించి డా.పి.జగదీశ్వరరావు వారు, డా.సమత, జిల్లా ఆర్బీకె, ఆర్బీకెఎస్‌కె ప్రోగ్రాం అధికారి అధ్వర్యంలో 28న పట్టణ ఆరోగ్య కేంద్రం రైల్వే కోలోనీ నుండి అవగాహన సదస్సును ప్రారంభిస్తారని ఈ సంవత్సరం నినాదం టుగెదర్ ఫర్ ఎ పీరియడ్ ఫ్రెండ్లీ వరల్డ్ (నెలసరి సమయంలో స్నేహపూర్వకంగా ఉండటం) దీనికి సంబంధించి డా.పి.జగదీశ్వరరావు వారు మాట్లాడుతూ నెలసరి అనేది సాధారణ శరీర ప్రక్రియ, ఆడవారికి సాధా రణంగా 10 నుండి 14 సం.లోపు మొదలై 45-49 సం.ల మధ్యలో ఆగిపోతుంది. మన ఇంట్లో అమ్మ, అక్క, చెల్లి నెలసరి సమయంలో శారీరకంగాను, మానసికంగాను ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటారు. కానీ ఈ సమయంలో వారు నచ్చిన పని చేయవచ్చు. వారిని దగ్గరకు తీసుకుని మానసిక దృఢత్వాన్ని పెంపొందించాలి. స్కూల్, కాలేజీకి వెళ్ళేలా, అక్కడ అందుబాటులో ఉండే శానిటరీ నాప్కిన్స్, ఐరన్ ఫోలిక్ మాత్రలు తీసుకునేలా ప్రోత్సహించండని తెలిపారు. బి.నాగేశ్వరరావు, డెమో, డా.బి.ఉమా వతి, జిల్లా నోడల్ అధికారి, మురళికృష్ణ, ఐ.మనోరమ, డా.హీనా దిక్షిత్, శాంతిప్రియ, నాగభూషణం పాల్గొన్నారు.

## తాగునీరుకు ఆటంకం చేస్తున్న వ్యక్తిపై ఫిర్యాదు



బొబ్బిలి, మే 27, ప్రభాతవార్త

మండలంలో గొంగాడవలస పంచాయితీ పరిదిలో రెడ్డీవలస గ్రామంలో తాగునీరు రానివ్వకుండా ఆటకంపరుస్తున్నాడని ఎంపి డిఓకు, పోలీసులుకు గ్రామస్తులు ఫిర్యాదు చేసారు. రెడ్డీవలస గ్రామంలో తాగునీరు విడిచిపెట్టదానిక నేతల శ్రీనివాసు, నేతల ఉమ తదితరులు బోర్డుతాళాలు పగలగొట్టి ఆటంక పరుస్తున్నాడని సర్పంచ్ వైస్ సర్పంచ్ గొర్లె తిరుపతిరావు, ఉపేంద్ర, గ్రామస్తులు ఎంపిడిఓ రవికుమార్‌కు, బొబ్బిలి పోలీసులకు ఫిర్యాదు చేసారు.

## ఖరీఫ్ సీజన్‌కు విత్తనాలు రెడీ : ఏడి

బొబ్బిలి, మే 27, ప్రభాతవార్త



వచ్చే ఖరీఫ్‌కు విత్తనాలు రడీగా ఉన్నాయిని డివిజనల్ వ్యవసాయాధికారి ఎం.శ్యామ్ సుందర్ తెలియజేసారు. బొబ్బిలి వరి విత్తనాలు 1883 క్యింటాల్, బాడంగి 1310 క్యింటాల్, తెర్లాం 1944క్యింటాల్, రామభద్రపురం 848క్యింటాల్, మంజారి అయ్యాయని అన్నారు.బిపిటి 5204- 25కేజీలు 795రూపాయులు,ఎంటీఎం 1224-25కేజీలు 795రూ, ఆర్‌జిఎల్:2537 30కేజిలు. రూ954, బిపిటి3291-30కేజిలు, రూ834. ఎంటియూ1064-30కేజీలు,894,ఎంటియూ7029-30కేజీలు894.ఎంటియూ1121-30కేజీలు,రూ894.ఎంటియూ1318-30కేజీలు రూ894.ఆర్ఎన్ఆర్ 15048-25కేజీలు రూ795 కు వస్తాయని అన్నారు. రైతులు కొత్తవంగడాలను వేసి అధికదిగుబడిని పొందాలని అన్నారు.

## ఆటో బోల్తా... బాలుడు మృతి...

### 17 మందికి తీవ్ర గాయాలు

సీతంపేట, మే 27, ప్రభాతవార్త



మండలంలోని కొత్తగూడ పంచాయతీ పరిధిలోని వంబరెల్లి ఘాటు రోడ్డులో జరిగిన ఆటోబోల్తా ప్రమాదంలో 17మంది గిరిజనులు తీవ్ర గాయాలపాలయ్యారు.సోమవారం ఉదయం సీతంపేట వారపుసంతకు చేరుకున్న వంబరెల్లి నాయుడుగూడ గ్రామ గిరిజనులు సంత ముగించుకోని తిరుగు ప్రయాణంలో ఈ ప్రమాదం సంభవించింది.దీని పై స్థానిక పోలీసులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి.సీతంపేట వారపు సంతకు వంబరెల్లి గ్రామానికి చెందిన గిరిజనులు ఆటోలో వచ్చారు.సంత చూసుకోని తిరిగి అదే ఆటోలో ఇంటికి వెళ్తుండగా గ్రామ సమీపంలో ఉన్న ఘాటు వద్దకు ఆటో చేరుకొనే సరికి ఘాటు రోడ్డు ఎక్కేందుకు పికప్ అందక ప్రక్కనే ఉన్న లోయలో ఆటో బోల్తా కొట్టింది.అప్పటికే ఆటోలో ప్రయాణిస్తున్న 17మంది ఆటోతో పాటు లోయలోకి జారిపడడంతో గిరిజనులకు తీవ్రగాయాలయ్యాయి.వీరిని హుటాహుటీన సీతంపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు.క్షతగాత్రుల్లో 13మందికి తీవ్రగాయాలవ్వడంతో మెరుగైన వైద్యసేవల కోసం శ్రీకాకుళం రిమ్స్,రాగోలు జెమ్స్ ఆసుపత్రికి తరలించారు.మార్గమద్యంలో సవర కారి _క్(10)అనే బాలుడు మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు.మెరుగైన చికత్స కోసం రిమ్స్‌కు తరలించిన వారిలో సవర అనిత,కవిత,లక్ష్మి, డొంబయ్,అడ్డయ్య, సుక్కమ్మ, తిక్కమ్మ, సవర ఉష,బెన్నయ్య,అడ్డాయి,తుంపమ్మ ,మధు,లతో పాటు మరికొందరిని రిమ్స్‌కు తరలించారు. దీని పై స్థానిక ఎస్సై ఎం జగదీష్‌నాయుడు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



### ఎమ్మెల్యే అభ్యర్థి జయక్రిష్ణ పరామర్శ...



వంబరెల్లి ఆటోబోల్తా ప్రమాదానికి గురైన క్షతగా త్రులను పాలకొండ నియోజకవర్గ జనసేన అభ ్యర్థి నిమ్మక జయక్రిష్ణ పరామర్శించారు. సోమవారం ఆటో ప్రమాద సంఘటన తెలుసుకున్న జయక్రిష్ణ హుటాహుటీన సీతంపేట ఏరియా ఆసుపత్రికి చేరుకొని క్షతగాత్రులతో మాట్లాడారు. తీవ్రగాయాలపాలైన గిరిజనులకు మెరుగైన వైద్య సేవలందించాలని ఆసుపత్రి సూపరెండెంట్ శ్రీనివాసరావును కోరారు. అలాగే మెరుగైన వైద్యసేవల కోసం శ్రీకాకుళం రిఫర్ చేసిన క్షతగాత్రులకు కూడ మెరుగైన చికిత్స అందించాలని శ్రీకాకుళం రిమ్స్ ఆసుపత్రి సిబ్బందిని కోరారు.ఆయనతో పాటు మండల తెదేపా నాయకులు సవరతోట మొఖలింగం, బి చంద్రరావు ,బి దమయంతినాయుడు తదితరులు ఉన్నారు.

## బొడ్డవర పోలీసు చెక్‌పోస్టుకు విరామం



శృంగవరపుకోట, మే 27, ప్రభాతవార్త

మండలంలోని బొడ్డవరలో ఏర్పాటు చేసిన పోలీస్ చెక్‌పోస్టుకు కొద్ది రోజులు విరామం ప్రకటించినట్లు తెలుస్తోంది. జరిగిన సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి పోస్టల్ బ్యాలెట్ బాక్సులు, ఈవీఎంల భద్రత కోసం జిల్లా కేంద్ర పరిధిలో ఉన్న జెన్టీయు, లెండి ఇంజనీరింగ్ కళాశాలను ఎంపిక చేసిన సంగతి తెలిసిందే. ఈ మేరకు కళాశాలల వద్ద మూడెంచల భద్రత నిమిత్తం బొడ్డవర చెక్‌పోస్టు వద్ద ఉన్న పోలీస్ సిబ్బందిని కూడా అక్కడకు తరలించినట్లు సమాచారం. వచ్చే జూన్ నెల 4వ తేదీన ఓట్ల లెక్కింపు అనంతరం మళ్లీ బొడ్డవర చెక్‌పోస్టు వద్ద యధావిధిగా పోలీసు సిబ్బంది విధులు నిర్వహిస్తారని పోలీసు అధికారుల నుంచి సమాచారం మొత్తం మీద బొడ్డవర పోలీస్ చెక్‌పోస్టుకు కొద్ది రోజుల పాటు విరామం ప్రకటించారు.

## రైతులకు శుభవార్త



రామభద్రపురం, మే 27, ప్రభాతవార్త

మండలంలో వివిధ రైతుభరోసా కేంద్రాలలో ముందుస్తుగా యూరియా 150 టన్నులు, డిఎపి 50 టన్నుల ఎరువుల ఉంచడం జరిగింది. అలాగే రైతులకి అవసరమయ్యే వరివిత్తనాలు మండలానికి 835 క్వింటాళ్ళ టార్గెట్ ఇవ్వటం జరిగింది. అలాగే పచ్చిరొట్ట విత్తనాలు కూడా 70 క్వింటాళ్ళ రైతుభరోసా కేంద్రాల ద్వారా సరఫరా చేయటానికి ప్రణాళికలు సిద్దం చేయడం జరిగింది. కట్టె జనుము జీలుగా పది కేజీల ప్యాకెట్‌కి రైతు చెల్లించాల్సిన ధర 440 రూపాయలు పిల్లి పెసర 8 కేజిల ప్యాకెట్ ధర 532 రూపాయలు చెల్లించాలన్నారు.

## త్యాగమూర్తి రమాబాయికి ఘన నివాళి : గొల్లపల్లి



సాలూరు, మే 27, ప్రభాతవార్త

సాలూరు పట్టణ నాలుగో వార్డు పెదహరిజనపేటలో ఉన్న అంబేడ్కర్ విగ్రహం వద్ద సోమవారం త్యాగమూర్తి రమాబాయి 89వ వర్ధంతి మాజీ కౌన్సిలర్ గొల్లపల్లి వసంత అన్నపూర్ణ, ప్రస్తుత కౌన్సిలర్ గొల్లపల్లి వరప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న పేద మహిళలకు వారి చేతుల మీదుగా చీరలు పంపిణీ చేశారు. అనంతరం వరప్రసాద్ మాట్లాడుతూ ఒక మగవాడి విజయం వెనుక స్త్రీ మూర్తి ఉంటుందని జగమెరిగిన సత్యమని అలాగే మహనీయుడు డాక్టర్ అంబేడ్కర్ మొదటి భార్య అయిన రమాబాయి త్యాగం ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు. అంబేడ్కర్ చదువు కోసం ఆమె ఎనో ్నకష్టాలు పడి డబ్బును సంపాదించి అవసరాల తీర్చడం ఆమె త్యాగం కధలు కధలుగా అందరికీ తెలుసుని అలాంటి త్యాగం మూర్తి వర్ధంతి చేయడం మన బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు తాలాడ రాజు, డ్రిల్ మాస్టర్ గొడ్డు చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

## డీఈవో సందర్శన



మక్కువ, మే 27, ప్రభాతవార్త

మండలంలోని సోమవారం జిల్లా విద్యాశాఖాధికారి పగడాలమ్మ మండల కేంద్రంలోని జిపిఎస్ పాఠశాలలో ఉన్న విద్యా కానుక స్టాక్ పాయింట్‌ను పరిశీలించడం జరిగింది. అనంతరం ఎర్ర సామంతవలస జిపిఎస్ పాఠశాల నాడు నేడు పనులను ఆమె పరిశీలించారు. ఆమెతో పాటు ఎంఈఓ 2 శ్యామ్‌సుందరరావు, ఏపీసి శంకరరావు, సూర్జ సిఆర్ఎంటి మక్కువ మండల ఎంఆర్‌సి సిబ్బంది పాల్గొన్నారు.

## భర్తే కాల యముడు!.. భార్యను కడతేర్చిన భర్త



శృంగవరపుకోట, మే 27, ప్రభాతవార్త

మండలంలోని బొడ్డవర పంచాయతీ కొత్త మరుపల్లి గ్రామంలో భార్యను కడతేర్చిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. స్థానికులు అందించిన సమాచారం ప్రకారం గ్రామానికి చెందిన చీమల కనకారావు అదే గ్రామానికి చెందిన దారప్పను (22) గత నాలుగేళ్ళ క్రితం వివాహం చేసుకున్నాడు. అయితే గత వారం రోజులుగా కనకారావు తన భార్య అయిన దారప్పల మధ్య గొడవలు చోటు చేసుకున్నాయి. ఇద్దరు మధ్య చోటు చేసుకున్న గొడవలు తారస్థాయికి చేరాయి. ఈ మేరకు భార్య దారప్పకు వేరే వ్యక్తితో అక్రమ సంబంధం ఉన్నట్లు భర్త కనకారావు నిర్ధారించుకున్నాడు. ఈ అనుమానంతో ఆదివారం రాత్రి భార్య దారప్పను భర్త కనకరావు హత్య చేసి గ్రామ సమీపంలో ఒక బ్రిడ్డి కింద పడివేశాడు. ఇక ఉదయం నుంచి దారప్ప కనబడకపోవడంతో దారప్ప కుటుంబ సభ్యులు అనుమానంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు భర్త కనకరావును ముందుగా పోలీసులు అదుపులోకి తీసుకుని ప్రశ్నించారు. దీంతో అసలు విషయం బటయకు రావటంతో పోలీసులు బ్రిడ్డి కిందకు వెళ్ళి దారప్ప శవాన్ని కనుగొన్నారు. మృతి చెందిన దారప్పకు మూడేళ్ల కుమారుడు ఉన్నారు. ఈ మేరకు పోలీసు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## 5వ తరగతి, ఇంటర్ మిగులు సీట్ల భర్తీకి కౌన్సిలింగ్

నెల్లిమర్ల, మే 27, ప్రభాతవార్త

నెల్లిమర్లలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో 5వ తరగతి లో మిగులు సీట్లు, ఇంటర్మీడియేట్ ఇంగ్లీషు మీడియం సిఇసి గ్రూపులో మిగులు సీట్ల భర్తీ ఈ నెల 29.31 తేదీల్లో తమ పాఠశాలలోనే నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఉషారాణి ఒక ప్రకటనలో తెలిపారు. 5వ తరగతి సీట్ల భర్తీ ఈ నెల 29న బుధవారం, ఇంటర్మీడియేట్ ఇంగ్లీషు మీడియం సిఇసి మిగులు సీట్ల భర్తి 31న నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సాంఘిక సంక్షేమ గురుకులాల జిల్లా సమన్వయ అధికారి టి.పద ్మజ ఆధ్వర్యంలో ఈ కౌన్సిలింగ్ జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ కౌన్సిలింగ్‌కు కేవలం బాలికలే హాజరు కావాలని ఆమె సూచించారు. ఆసక్తి గల విద్యార్థినులు ఆధార్, కుల, ఆదాయ, టిసి ధృవపత్రాలతో ఆయా రోజుల్లో ఉదయం 9 గంటలకు హాజరు కావాలని ఉషారాణి సూచించారు.గతంలో ప్రవేశ పరీక్ష రాసిన వారికి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలిపారు.

## ఖరీఫ్‌కు అవసరమైన విత్తనాలు, ఎరువులను సిద్ధం చేసుకోవాలి

### జిల్లా వ్యవసాయాధికారి వి.టి.రామారావు




గజపతినగరం, మే 27, ప్రభాతవార్త

రానున్న ఖరీఫ్‌లో రైతులకు కావాల్సిన అన్ని రకాల విత్తనాలు, ఎరువులును ప్రైవేటు డీలర్లు సకాలంలో తెప్పించి నియమ నిబంధనల మేరకు అమ్మకాలు జరపాలని జిల్లా వ్యవసాయాధికారి వి.టి.రామారావు సూచించారు. ఖరీఫ్ 2024 సన్నద్దత శిక్షణ కార్యక్రమంలో భాగంగా స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటి ఆవరణలో సోమవారం గజపతినగరం వ్యవసాయ సబ్ డివిజన్ పరిధిలోని గజపతినగరం, బొండపల్లి, దత్తిరాజేరు, మెంటాడ మండలాల పరిధిలోని ఎరువులు, విత్తనాల డీలర్లు, రైతు భరోసా కేంద్రం సిబ్బంది శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.ఈ సమావేశానికి జిల్లా వ్యవసాయాధికారి వి.టి.రామారావు ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ అనుమతులు లేని బయో ఉత్పత్తులు అమ్మినా, అధిక ధరలకు ఎరువులను విక్రయించినా, రికార్డులు సక్రమంగా నిర్వహించకున్నా, తగిన చట్ట పరమైన క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. ఆర్‌బికెల పరిధిలో అవసరమైన రాయితీ విత్తనాలను, ఎరువులను ముందస్తుగానే నిల్వ ఉంచుకోవాలని, పంపిణీ చేసే ముందు మొలక శాతాన్ని పరీక్షించి మాత్రమే రైతులకు అందజేయాలని, కౌలు రైతులను గుర్తించి సిసిఆర్‌సి కార్డులు మంజూరు చేయాలని అన్నారు. సాగయ్యే ప్రతిపంటను ఈ పంట ద్వారా నమోదు చేసి, అన్ని రికార్డులు కూడా నిర్వహించాలని ఆయన ఆర్‌బికె సిబ్బందిని ఆదేశించారు. అనంతరం లాంఛనంగా రాయితీ పచ్చిరొట్ట విత్తనాలు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో గజపతినగరం సహాయ వ్యవసాయ సంచాలకుడు కె.మహారాజన్,మండల వ్యవసాయాధికారులు గోకుల్ కృష్ణ, అనూరాధ, మల్లికార్జున్ లోకేష్,నాలుగు మండలాల డీలర్లు, ఆర్‌బికెల సిబ్బంది పాల్గొన్నారు.

## శతశాతం రీపేమెంట్ సాధించాలి : ఏపీఎం

ఆముదాలవలస, మే 27, ప్రభాతవార్త



మహిళా స్వయంశక్తి సంఘాలకు వారి సభ్యుల జీవనోపాదులను మెరుగుపర్చుకుని కుటుంబ ఆదాయాన్ని పెంపొందించే లక్ష్యంతో గ్రామ సంఘం ద్వారా ఇచ్చిన అన్ని రకాల అప్పులపై శతశాతం రీపేమెంట్ సాధించాలని, వైఎస్సార్ క్రాంతి అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పైడి కూర్మారావు సూచించారు. సోమవారం మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో ఏర్పాటు చేసిన సిబ్బంది శిక్షణ మరియు సమీక్ష సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రతిసంఘంలో సభ్యురాలు బకాయి లేకుండా సకాలంలో చెల్లించిన వారందరికీ వారి అవసరం మేరకు మళ్లీ శ్రీనిధి బ్యాంకు నుంచి వెంటనే రుణాన్ని మంజూరు చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య ప్రతినిధులు, శ్రీనిధి మేనేజర్ ఉదయ్‌తో పాటు క్లస్టర్ కోఆర్డినేటర్లు, గ్రామ సంఘం విఓఏలు, అకౌంటెంట్ కళ్యాణి, డేటా ఎంట్రీ ఆపరేటర్ జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యం కోసం పరిశుభ్రత పాటించాలి



శ్రీకాకుళం, మే 27, ప్రభాతవార్త

కిశోరి బాలికలు మరియు మహిళలు ఆరోగ్యం కోసం పరిశుభ్రత పాటించాలని ఐసిడిఎస్ పర్యవేక్షకురాలు పి.సీతామహాలక్ష్మి సూచించారు. ప్రపంచ మశిక మాసోత్సవాలు పురస్కరించుకుని శ్రీకాకుళం కృష్ణాపార్క్ సెక్టార్ పరిధిలోని పుణ్యపువీధి మెర్జెడీ అంగన్వాడీ కేంద్రంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన కిశోరి బాలికలు, మహిళలకు పరిశుభ్రతపై అవగాహన కలిగించారు. అనంతరం పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఎంఎస్‌కె రత్నకుమారి, కార్యకర్తలు సంధ్యారాణి, పైడి రాజు, రాణి పాల్గొన్నారు.

## 35 ద్విచక్ర వాహనాలు సీజ్

రాజాం మే 27, ప్రభాతవార్త



విజయనగరం జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ దీపికా పటేల్ ఆదేశాల మేరకు రాజాం పట్టణంలోని స్థానిక గొల్లవీధిలో ట్రైనీ డిఎస్పీ మహేంద్ర ఆధ్వర్యంలో తమ పోలీస్ సిబ్బందితో కార్డెన్ సెర్చ్ నిర్వహించడం జరిగిందని స్థానిక సీఐ దాడి మోహనరావు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ స్థానిక వీధుల్లో తన సిబ్బందితో గస్తీ చేస్తూ అపరిచిత వ్యక్తులు ఎవరైనా సంచారం చేసిన వారిని గుర్తించడం మరియు వాహనాలకు సంబంధించిన అసలు పత్రాలు లేని వాటిని గుర్తించి సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ విధం గా పలు వీధిలో పట్టుపడ్డ 35 ద్విచక్ర వాహనాలకు సంబంధించిన సరైన పత్రాలు లేకపోవడంతో వాటిని సీజ్ చేసి స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. వాహన యజమాని తమ వాహనం అసలు ధృవపత్రాలు చూపించి తమ వాహనాన్ని తీసుకెళ్లవచ్చునని తెలిపారు. ఈ చర్యల్లో భాగంగా ట్రైనీ డిఎస్పీ మహేంద్ర, టౌన్ సీఐ మోహనరావుతో పాటు మిగతా సిబ్బంది పాల్గొన్నారు.



## వీరఘట్టంలో పోలీసులు కార్డెన్ సెర్చ్

వీరఘట్టం, మే 27, ప్రభాతవార్త



ఎన్నికల నియమావళిలో భాగంగా పాలకొండ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎం.చంద్రమౌళి ఆధ్వర్యంలో సోమవారం తెల్లవారుజామున వీరఘట్టం కొండవీధిలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. జూన్ 4వ తేదీ ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలుగా పోలీసుల అప్రమత్తమయ్యారు. ప్రస్తుతం అన్ని గ్రామాల్లో 144 సెక్షన్ అమలులో ఉన్నందున ప్రజలు ఎటు వంటి కవ్వింపు చర్యలకు పాల్పడకుండా ఉండేందుకు ముందస్తుగా ముమ్మర తనిఖీలను నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మండల కేంద్రం వీరఘట్టంలోని కొండవీధిలో ముమ్మర తనిఖీలను నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనాలను తనిఖీ చేశారు. వాహనాలకు సంబంధించి ఎటువంటి పత్రాలు లేకపోవడంతో 20 ద్విచక్ర వాహనాలను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఎన్నికల నియమ, నిబంధనలు ఖచ్చితంగా పాటించి తీరాలని, ఇందుకు ఎవరైనా విరుద్దంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవని సీఐ చంద్రమౌళి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వీరఘట్టం, దోనుబాయి ఎస్సైలు ఎస్సైలు ఫక్రుద్దీన్, అనిల్‌కుమార్‌తో పాటు సుమారు 40 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీకాకుళం వార్త



## నేడు వీరఘట్టం మండల సమావేశం

వీరఘట్టం, మే 27, ప్రభాతవార్త

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఈ నెల 28వ తేదీ ఉదయం 10.30 గంటలకు మండల సర్వసభ్య సమావేశాన్ని ఎంపీపీ వెంకటరమణ నాయుడు అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ ఎం.వి.బాలసుబ్రమణ్యం సోమవారం విలేకర్లకు తెలిపారు. ఈ సమావేశానికి జెడ్పీటీసీ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. అలాగే ఈ సమావేశానికి హాజరయ్యే అధికారులు పూర్తి సమాచారంతో హాజరు కావాలని ఆయన కోరారు.

## సీడబ్ల్యుఎస్ఎన్ డోర్ టు డోర్ సర్వే



కంచిలి, మే 27, ప్రభాతవార్త

కంచిలి మండలంలో విద్యాశాఖ సిబ్బంది సిడబ్ల్యుఎస్ఎన్ డోర్ టు డోర్ సర్వే నిర్వహించారు. ఇందు లో భాగంగా మఠం కంచిలిలో నివాసం ఉంటున్న కాంచన గణపతి, జ్యోతిల కుమారుడు కాంచన యువరాజు (5) పూర్తిగా నడవలేని స్థితి మరియు మాట్లాడడం రాని స్థితిలో ఉండడం వారి గృహం వద్ద ఎంఈఓ 1 ఎస్.శివరాంప్రసాద్, ఎంఈఓ 2 సిహెచ్.చిట్టిబాబు, సిఆర్‌పి శ్రీలక్ష్మి, భవిత సిబ్బంది టి.చంద్రశేఖర్, పి.నిర్మల గుర్తించడం జరిగింది. ఈ అబ్బాయికి స్పీచ్ థెరపి, ఫిజియోథెరపి అవసరమని త్వరగా అవసరమైన సేవలు మరియు ఉపకరణాలు అందజేయాలని భవిత సిబ్బందకి ఎంఈఓలు సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది. అదే విధంగా ఇప్పటి వరకు గుర్తించబడిన 20 మంది సిడబ్ల్యుఎస్ఎన్ పిల్లలకు కూడా సేవలందించే విధంగా సూచనలు తెలియజేశారు.

## గోరుముద్ద నాణ్యత పాటించాలి

ఇచ్చాపురం, మే 27, ప్రభాతవార్త



పాఠశాల మధ్యాహ్న భోజన కార్యక్రమంలో గోరుముద్దలో భాగంగా నాణ్యత ప్రమాణాలు పాటించాలని డీఈఓ కె.వెంకటేశ్వరరావు కోరారు. 69 పాఠశాలల మధ్యాహ్న భోజన కార్మికులతో శిక్షణ ఇచ్చారు. జిల్లా ప్రత్యేక శిక్షకురాలు యు.రాము మెనూ తయారీ విధానంపై వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కె.అప్పారావు, ఎంఆర్‌సి సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం విద్యాకానుకలో భాగంగా మండలస్టాక్ పాయింట్ నుంచి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు 67228 నోటు పుస్తకాలు చేరాయి. వీటిని ఎంఈఓ పరిశీలించి భద్రపరిచారు.

## ఓంద్రుజోల రైతు భరోసా కేంద్రంలో సబ్సిడీపై పచ్చిరొట్ట విత్తనాలు పంపిణీ

కొత్తూరు, మే 27, ప్రభాతవార్త



కొత్తూరు మండలం ఓంద్రుజోల సచివాలయం పరిధిలోని రైతులకు 50 శాతం రాయితీపై పచ్చిరొట్ట విత్తనాలను సోమవారం పంపిణీ చేసినట్లు మండల వ్యవసాయాధికారి ఎన్.శ్రీనివాసరావు స్థానిక విలేకర్లకు ప్రకటనలో తెలిపారు. విత్తనాల పంపిణీ కార్యక్రమంలో కొత్తూరు వ్యవసాయ సంచాలకులు బొడ్డేపల్లి రాజగోపాల్ పాల్గొన్నారు. మండలంలో 22 క్వింటాళ్లు జీలుగ, 15 క్వింటాళ్లు కట్టెజనుము 1 క్వింటా, పిల్లి పెసర విత్తనాలు ఇండెంట్ పెట్టి తెప్పించడం జరిగిందన్నారు. ఈ విత్తనాలను మండలానికి చెందిన కడుము, ఓంద్రుజోల, లబ్బ, సిరుసు వాడ, గొట్టిపల్లి రైతు భరోసా కేంద్రాల పరిధిలో ఉన్న రైతులకు అందజేశామని పేర్కొన్నారు. కార్యక్ర మంలో కొత్తూరు వ్యవసాయ సహాయ సంచాలకులు బి.రాజగోపాల్, మండల వ్యవసాయాధికారి ఎన్.శ్రీనివాసరావు, ఓంద్రుజోల గ్రామ వ్యవసాయ సహాయకురాలు బి.సౌజన్య, రైతులు పాల్గొన్నారు.

## సకాలంలో నివారణ టీకాలు వేస్తే పశువుల ప్రాణాలు కాపాడవచ్చు

### పశువైద్యాధికారి డా.కిరణ్‌కుమార్

కోటబొమ్మాళి, మే 27, ప్రభాతవార్త



పశువులకు సకాలంలో సీజనల్‌గా వ్యాప్తి చెందే రోగాలకు ముందుగానే వాటికి సంబంధించిన నివారణ టీకాలు వేస్తే వాటి ప్రాణాలు కాపాడవచ్చునని స్థానిక పశు వైద్యాధికారి డాక్టర్ లఖినేని కిరణ్‌కుమార్ అన్నారు. మండలంలో గల కొత్తపల్లి, చిన్నసాన, రామేశ్వరం పంచాయతీల పరిధిలో గల ఆయా గ్రామాల్లో 482 పశువులకు సోమవారం ఉచిత జబ్బవాపు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో ఈ టీకాలు షెడ్యూల్ ప్రకారం వేయడం జరుగుతుంది. కావున రైతులందరూ పశువైద్య సిబ్బందికి సహకరించి తమ యొక్క పశువులకు టీకాలు వేసుకునే బాధ్యతను తీసుకుని సరైన కాలంలో సక్రమంగా వేయించుకోవాలని వ్యాధులు రాకుండా నివారించుకుంటారని ఆయన కోరారు. ఈ వ్యాధి బారిన పడిన పశువులు ఎక్కువగా మరణిస్తుంటాయి. ఎక్కువగా మూడు మాసాల నుంచి ఏడు మాసాలు దూడలు ఈ వ్యాధి బారిన పడి 90శాతం దూడలు మృతి చెందుతాయి. ఈ వ్యాధి సోకిన పశువులు మేత ఆపడం, లేవలేకపోవడం ఎక్కువగా వెనుక కాళ్ల కండరాలలో గాలి చేరి, కణజాలము కుళ్లుతుంది. దీని వలన అధికంగా 104-105 డిగ్రీల జ్వరం వచ్చి చనిపోతుంటాయి. కావున పాడి రైతులు తమ పశువులను ఈ ఉచిత టీకాలు వేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ టీకాల కార్యక్రమాన్ని మండల సహాయ సంచాలకులు మంద లోకనాధం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జెవిఓ వెంకటరత్నం, గోపాలమిత్ర ధర్మారావు, తదితరులు పాల్గొన్నారు.

## కుక్కల దాడిలో వ్యక్తి మృతి

వీరఘట్టం, మే 27, ప్రభాతవార్త

జియ్యమ్మవలస మండలం బిత్రపాడు గ్రామంలో వీధి కుక్కలు దాడి చేసిన ఘటనలో ఒక వ్యక్తి మృతి చెందాడు. బిత్రపాడులో ఇద్దరు వ్యక్తులపై కుక్కలు దాడి చేశాయి. ఈ దాడిలో తీవ్ర గాయాలతో నీరస శంకరరావు అనే వ్యక్తి మృతి చెందాడు. తీవ్రంగా గాయపడిన మరో వ్యక్తి సిరి శంకరరావు పరిస్థితి విషమంగా ఉండడంతో చినమేరంగి సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. ప్రస్తుతం ఆయన చికిత్స పొందుతున్నాడు. మండలంలో ఇటీవల కుక్కల దాడుల్లో ఇద్దరు మృతి చెందారు. అయినా అధికారులు స్పందించకపోవడం పట్ల ప్రజల్లో ఆగ్రహం వ్యక్తం అవుతుంది.

## మలేరియా నివారణకు దోమల మందు ఎంతో దోహదం

పాచిపెంట, మే 27, ప్రభాతవార్త



మలేరియా వ్యాధి నివారణకు దోమల మందు ప్రతి ఒక్కరూ తమ తమ ఇళ్లలో పిచికారి చేయించుకోవాలని వైద్యాధికారి -2 ఎం.రవిచంద్ర కోరారు. మండలంలో కోటికి పెంట పంచాయతీ సచివాలయం పరిధిలోగల కొత్తవలస గ్రామంలో మలేరియా మందును మలేరియా మందు స్ప్రేయింగ్‌ను వైద్యాధికారి రవిచంద్ర పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మలేరియా మహమ్మారి బారి పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలు సూచించారు. తమ తమ ఇళ్లల్లో పాటు పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని మహిళలకు సూచించారు. అదేవిధంగా ఇంటి ముందు వీధి కాలువలలో చెత్తను పార వేయకుండా మురికి నీరు నిల్వ లేకుండా ప్రతి ఒక్కరూ చూసుకోవాల్సిన బాధ్యత ఉందని ఆయన అన్నారు. అదేవిధంగా నిద్రపోయే ముందు దోమ తెరలు ఉపయోగించుకోవాలని ఆయన కోరారు.

28-5pg10fTV.qxd:28-5pg10fTV.qxd 1/1/02 5:50 AM Page 1



# ఐపిఎల్‌లో హిస్టారికల్ ఫైనల్స్






## చివరి బంతి వరకూ విజేత సస్పెన్స్

## ఉత్కంఠకు కేరాఫ్ అడ్రస్ ఈ మ్యాచ్‌లు

**న్యూ ఢిల్లీ:** ఐపిఎల్‌లో మొదట్లో ఒక జట్టు గెలుస్తున్నట్లు అనిపించినా చివరి క్షణంలో పరిస్థితి ఒక్కసారిగా మారి మరో జట్టు మ్యాచ్ గెలవడంతో కొన్ని ఫైనల్ మ్యాచ్‌ల్లో విజేత ఎవరనేది సస్పెన్స్. ఐపిఎల్ చరిత్రలో ఫైనల్స్‌లో అత్యంత ఉత్కంఠత కలిగించిన మ్యాచ్‌ల గుర్చి తెలుసుకుంటే వీటిలో రెండు మ్యాచ్‌లు చివరిబంతి వరకూ సాగి, ఆ తర్వాత ఆ సీజన్‌లో విజేతను నిర్ణయించారు. ఐపిఎల్ 2014లో జరిగిన ఈ ఫైనల్ మ్యాచ్ నరాలు తెగే ఉత్కంఠను కలిగింది. ఇందులో రెండు జట్ల మధ్యే కాదు, ఇద్దరు బాలీవుడ్ స్టార్ల మధ్య కూడా పోరు జరిగింది. ఒక వైపు షారుక్ ఖాన్ జట్టు కోల్‌కతా నైట్ రైడర్స్, మరోవైపు ప్రీతి జింటా పంజాబ్ కింగ్స్‌కు నిలిచారు. తొలుత పంజాబ్ తరపున వృద్ధిమాన్ సాహా 55 బంతుల్లో అజేయంగా 115, మనన్ వోహ్రా 67 పరుగులతో 4 వికెట్లకు 199 పరుగుల భారీ స్కోరు చేసింది. ఇందులో కోల్‌కతా ప్రారంభంలోనే ఎదురు దెబ్బలను చవి చూసింది. అయితే మిడిలార్డర్‌లో మనీష్ పాండే 50 బంతుల్లో 94 పరుగులతో అద్భుత ఇన్నింగ్స్ ఆడగా, యూసఫ్ పఠాన్ 22బంతుల్లో 36 పరుగులు చేశాడు. ఇది కాకుండా పీయూష్ చావ్లా 5 బంతుల్లో 13 పరుగులతో 20వ ఓవర్ మూడో బంతికి ఫోర్ కొట్టి కోల్‌కతాను ఛాంపియన్‌గా నిలిపాడు. ఇక 2017 ఐపీఎల్ ఫైనల్స్‌లో రోహితనశర్మ కెప్టెన్‌గా ముంబై ఇండియన్స్ కేవలం 1 పరుగు తేడాతో స్టివ్‌స్మిత్ కెప్టెన్సీలోని రైజింగ్ పూణె సూపర్‌జెయింట్‌ను ఓడించింది. ఫస్ట్ ముంబై నిర్ణీత 20 ఓవర్లలో 128 పరుగులు చేయగలిగింది. దీంతో పూణె ఏపక్షంగా గెలుస్తుందని దాదాపు తేలిపోయింది. కానీ ఇక్కడ నుంచే అసలు ట్విట్ స్టార్ట్ అయింది. 44 పరుగులు చేసిన స్టివ్ స్మిత్ 123 స్కోరు వద్ద ఔట్ కావడంతో మ్యాచ్ మలుపు తిరిగింది. పూణె విజయానికి మిగిలిన ఒకే ఒక్క లాస్ట్ బంతికి 3 పరుగులు చేయాల్సి ఉంది. పూణె బ్యాట్స్‌మెన్ డేనియ్ క్రిస్టియన్ చివరి బంతికి లెగ్ సైడ్ డౌన్ షాట్ కొట్టి రెండు పరుగుల కోసం పరిగెత్తాడు. అయితే జగదీషన్ సుచిత్ వెంటనే బంతిని వికెట్ కీపర్ పార్థివ్ పటేల్‌కి విసిరాడు. బాల్ పార్థివ్‌కు కొద్ది దూరంలో ఉన్నప్పటికీ అతను అప్రమత్తమై స్టంప్‌ను బలంగా తాకి బ్యాట్స్‌మన్‌ను ఔట్ చేశాడు. దీంతో ముంబై మ్యాచ్ కేవలం 1 పరుగుతో గెలిచింది. అలాగే 2019 ఐపీఎల్ ఫైనల్స్‌లో రెండు హేమా హేమీ జట్ల మధ్య జరిగిన ఈ మ్యాచ్ చివరి బంతి వరకూ కొనసాగింది. ఫస్ట్ ముంబై ఇండియన్స్ 8 వికెట్లకు 149 పరుగులు చేసింది. దీంతో లక్ష్యాన్ని ఛేదించేందుకు చెన్నై సూపర్ కింగ్స్ చివరి ఓవర్‌లో విజయానికి 9 పరుగులు చేయాల్సి ఉంది. షేన్ వాట్సన్ 80 పరుగులు చేసి ఔట్ అయిన తర్వాత మ్యాచ్ పూర్తిగా మారిపోయింది. చివరి బంతికి చెన్నై విజయానికి 2 పరుగులు అవసరం. అయితే లసిత్ మలింగ శార్దూల్ ఠాకూర్‌ను ఎల్‌బీడబ్ల్యూ ఔట్ చేయడం ద్వారా ముంబైను ఛాంపియన్‌గా మార్చాడు. ఐపిఎల్ 2023లో జరిగిన ఫైనల్ మ్యాచ్ చాలా ఉత్కంఠ భరితంగా సాగింది. వర్షం కారణంగా ఈ మ్యాచ్ రెండు రోజుల పాటు కొనసాగింది. తొలుత గుజరాత్ టైటాన్స్ 4 వికెట్లకు 214 పరుగుల భారీ స్కోరు చేసినప్పటికీ వర్షం కారణంగా చెన్నై సూపర్ కింగ్స్ 15 ఓవర్లలో 171 పరుగుల లక్ష్యాన్ని ఛేదించింది. లాస్ట్ ఓవర్ చివరి బంతికి టార్గెట్‌కు చేరుకుంది.

# ఏషియన్ జిమ్నాస్టిక్స్‌లో స్వర్ణంతో దీప కొత్త చరిత్ర



**న్యూ ఢిల్లీ:** ఏషియన్ సీనియర్ జిమ్నాస్టిక్స్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ స్టార్ జిమ్నాస్ట్ దీపా కర్మాకర్ పసిడి పతకంతో మెరిసింది. తాషెంట్‌లో జరి గిన ఈ ఛాంపియన్‌షిప్‌లో దీప కొత్త చరిత్ర లిఖిం చింది. జిమ్నాస్టిక్స్ ఛాంపియ్‌షిప్ టోర్నీలో స్వర్ణం గెలిచిన తొలి భారత జిమ్నాస్ట్‌గా దీప అరుదైన రికార్డును సొంతం చేసు కుంది. మహిళల వాల్ట్ ఫైనల్లో ఈ సీనియర్ జిమ్నాస్ట్ 13.566 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచింది.

కిమసాన్ హ్యాంగ్ 13.466 పాయింట్లు, జో క్యాంగ్ భోల్ 12.966 పాయింట్లతో వరుసగా రజత, కాంస్య పతకాలను కైవసం చేసుకున్నారు. కాగా డోపింగ్ ఆరోపణలతో 21 నెలల పాటు సస్పెన్షన్ ఎదుర్కొన్న దీపా కర్మాకర్ ఏషియన్ సీనియర్ జిమ్నాస్టిక్స్ ఛాంపియన్‌షిప్‌లో అద్భుత ప్రదర్శనతో తన సత్తా ఏంటో ప్రపంచానికి చూపించింది.

# స్విమ్మింగ్‌లో భారత్ స్టార్ శ్రీహరికి సిల్వర్



**న్యూ ఢిల్లీ:** ఇండియా స్టార్ స్విమ్మర్ శ్రీహరి నటరాజ్ మేర్ నోస్ట్రమ్ స్విమ్మింగ్ టూర్‌లో సిల్వర్ మెడల్‌తో మెరిశాడు. ఫ్రాన్స్‌లోని కానెట్ ఎన్ రౌసిలోన్‌లో జరిగిన నాన్ ఒలింపిక్ ఈవెంట్ 50 మీటర్ల బ్యాక్ స్ట్రోక్‌లో శ్రీహరి 25.50 సెకన్ల టైమింగ్‌లో రెండో స్థానంతో వెండి పతకం భారత్ ఖాతాలో చేర్చాడు. హంగేరికి చెందిన ఆడమ్ జస్జో 25.46 సెకన్లతో స్వర్ణం నెగ్గగా, గ్రేట్ బ్రిటన్‌కు చెందిన స్కట్ జిబ్బన్ 25.64 సెకండ్లతో మూడో ప్లేస్‌తో బ్రాంజ్ గెలిచాడు. కాగా టోక్యో ఒలిపింక్స్‌లో పాల్గొన్న శ్రీహరి ఈ ఈవెంట్‌లో పర్సనల్ బెస్ట్ టైమింగ్ 25.11 సెకన్లుగా ఉంది. ఇక ఇండియా నుండి ఇప్పటి వరకూ ఒక్క స్విమ్మర్ కూడా పారిస్ ఒలింపిక్స్‌కు క్వాలిఫై కాలేదు.

# వాణిజ్యం

## ఎన్‌టిపిసి నుంచి గ్రీన్ ఐపిఒ..




**ముంబై, మే 28:** ప్రభుత్వ-ఆధారిత విద్యుత్ ఉత్పత్తి సంస్థ ఎన్‌టిపిసి దాని పునరుత్పాదక ఇంధన వ్యాపా రంలో ఉన్న అవకాశాన్ని సద్వి నియోగం చేసుకునేందుకు చర్యలు చేపట్టింది. అక్టోబర్ -నవంబర్ నాటికి ఎన్‌టిపిసి గ్రీన్‌ని ఐపిఒగా తీసుకొచ్చే అవకాశం ఉంది. జాబితా చేసే అవకాశం ఉందని విశ్లేషకులు తెలియచేశారు. ప్రతిపాదిత ఐపిఒ కోసం రూ.10వేల కోట్లు సమీకరించడానికి, ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకర్లు ఏప్రిల్‌లో షార్ట్‌లిస్ట్ చేసినట్లు మనీకంట్రోల్ గత నెలలో నివేదించింది. మేము మర్చంట్ బ్యాంకర్లను నియమించే ప్రక్రియలో ఉన్నాము. మేము చూస్తున్నట్లుగా మేము ఈ రోజు ఉన్న చోట నుంచి దాదాపు ఎనిమిది నుంచి తొమ్మిది నెలల సమయం ఉంటుంది. మేము ఈ యేడాది చివరకు మార్కెట్లోకి ప్రవేశించేలా చూస్తున్నాం ఎన్‌టిపిసి గ్రీన్ సిఇఒ మోహిత్ భార్గవ అన్నారు. సోలార్, గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియాతో విద్యుత్ తయారు చేసే భవిష్యత్తు ప్రాజెక్టులకు నిధులు సమకూర్చడానికి ఐపిఒ డబ్బు లను ఉపయోగిస్తామని కంపెనీ తెలిపింది. రూ.10వేల కోట్ల ఇష్యూ పరిమాణంలో అంచనా వేశారు. మే 2022లో లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ రూ.21వేల కోట్ల ఐపిఒ తర్వాత ప్రభుత్వ రంగ సంస్థ చేసిన అతిపెద్ద ప్రారంభ వాటా విక్రయం ఎన్‌టిపిసి గ్రీన్ ఐపిఒ అవు తుంది. రాబోయేసంవత్సరాల్లో 15.2 గిగావాట్ల విలువైన కొత్త థర్మల్ ఆర్డర్‌లను లక్ష్యంగా చేసుకున్నట్లు ఎన్‌టిపిసి తెలిపింది. థర్మల్ సామర్థ్య కోసం ఆర్డరింగ్ పైప్‌లైన్‌ను కూడా పెంచింది. 2025లో థర్మల్‌పవర్ ప్రాజె క్టుల కోసం 10.4 గిగావాట్ల విలువైన ఆర్డర్‌లను అందచేయాలని భావిస్తు న్నట్లు ఎన్‌టిపిసి తెలిపింది. కమిషనింగ్ పరంగా కూడా 2025లో 2.8 గిగా వాట్ల, 2026లో 1.5 గిగావాట్ల విలువైన థర్మల్ పవర్ ప్రాజెక్టులను ప్రారం భించాలని ఆశిస్తున్నట్లు తెలిపింది.

## ఎన్‌ఎస్‌ఇలో టిక్ సైజ్ పైసాకు కుదింపు..




**ముంబై, మే 28:** 'జాతీయ స్టాక్ ఎక్ఛేంజ్' తమ ట్రేడింగ్ నిబంధనల్లో కీలక మార్పు లు చేసింది. రూ.250 కంటే తక్కువ ధర పలికే స్టాక్స్ టిక్ సైజ్‌ను ఒకపైసాకు కుదించింది. గతంలో ఇది ఐదు పైసలుగా ఉండేది. కొత్తమార్పు జూన్ 10 నుంచి అమల్లోకి రానుంది. టిక్ సైజ్ అనేది సెక్యూరిటీ లేదా ఫైనాన్షియల్ ఇన్‌స్ట్రుమెంట్ ధరలో వచ్చే కనిష్ఠ మార్పు. స్టాక్ ధర మారగల అతి చిన్న పెంపును ఇది సూచిస్తుంది. దీన్ని స్టాక్ ఎక్ఛేంజ్ నిర్ణయిస్తుంది. ధరలో కచ్చితత్వం కోసం దీన్ని సవరిం చారు. టిక్ సైజ్ ఎంత తక్కువగా ఉంటే ధరలో అంత కచ్చితత్వం ఉంటుంది. తద్వారా ట్రేడర్లు మరింత తక్కువ ధరకు బిడ్లు దాఖలు చేయడం లేదా విక్రయించడానికి అవకాశం ఏర్పడుతుంది. దీనివల్ల ట్రేడింగ్ వ్యయాలు కూడా తగ్గుతాయి. కొత్త మార్పు ఈక్యూ, బీఈ, బీజెడ్, డీఓ, ఆర్‌ఎల్, ఏఎఫ్ సిరీస్ కింద నమోదైన ఈటీఎఫ్‌లు మినహామిగిలిన అన్ని సెక్యూరిటీలకు వర్తిస్తుంది. కేపిటల్ మార్కెట్ విభాగంలోని స్టాక్ ధరకు అనుగుణంగా ఫ్యూచర్స్ సెగ్మెంట్‌లోనూ టిక్ సైజ్‌లో మార్పులు చేస్తారు. అయితే నెలలో చివరి ట్రేడింగ్‌రోజు నాటి ధర ఆధారంగా తర్వాత నెల టిక్ సైజ్‌ను నిర్ధారిస్తారు. ఆప్షన్స్ విభాగంలో మాత్రం ఎలాంటి మార్పు ఉండ దు.

## భారత్ నుంచి 40 దేశాలకు మేడ్ ఇన్ ఇండియా కార్లు

**న్యూఢిల్లీ, మే 28:** స్కోడా ఆటో ఫోక్స్‌వ్యాగన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ పుణెలోని చకన్‌లోని తన తయారీ కేంద్రంలో 15 లక్షల మేడ్-ఇన్-ఇండియా వాహనాలను తయారు చేసి, ఉత్పత్తిలో ఓ సరికొత్త మైలురాయిని దాటేసింది. స్కోడా ఆటో ఫోక్స్‌వ్యాగన్ భారతదేశంలో స్థానికంగా తన కార్యకలాపాలను 2007లో ప్రారంభించి, తమ మొదటి ఉత్పత్తిగా 'స్కోడా ఫాబియా' లాంచ్ చేశారు. ఆ తర్వాత స్కోడా రాపిడ్, ఫోక్స్‌వ్యాగన్ పోలో, వెంటో, అమియో వంటి కార్లను లాంచ్ చేశాయి. ప్రస్తుతం ఈ కార్ల ఉత్పత్తి పూర్తిగా నిలిచిపోయింది. ప్రస్తుతం సంస్థ కుషాక్, టైగన్, స్లావియా, వర్టస్ కార్లను మాత్రమే చకాన్ ఫెసిలిటీలో ఇండియా 2.0 ఉత్పత్తులుగా ఉత్పత్తి చేస్తుంది. కంపెనీ స్థానికంగా ఉత్పత్తి చేసిన కార్లను విదేశాలకు కూడా ఎగుమతి చేస్తోంది. ఉత్పత్తిలో సుమారు 30 శాతానికిపైగా ప్రపంచవ్యాప్తంగా 40 దేశాలకు ఎగుమతి చేస్తున్నట్లు బ్రాండ్ ప్రకటించింది.

చివరి తేదీ యిదే

SFT దాఖలుకు

(నిర్దేశిత ఆర్థిక వ్యవహారాల యొక్క వివరణ)

31వ మే 2024



మీరు అయినట్లయితే!

| | |
|---|---|
| సబ్ రిజిస్ట్రార్ | మ్యూచుయల్ ఫండ్ యొక్క వ్యవహారాలు నిర్వహించే లేదా మ్యూచుయల్ ఫండ్ యొక్క ట్రస్టీ |
| సహకార బ్యాంక్ | విదేశీ మారకం డీలర్ |
| పోస్ట్‌మాస్టర్ జనరల్ | డివిడెండ్ చెల్లించే కంపెనీ |
| బాండ్స్, డిబెంచెర్‌లు లేదా షేర్‌లు జారీ చేసేవారు | దాని వాటాలు వెనక్కి కొనే కంపెనీ |
| బ్యాంకింగ్ కంపెనీ | వస్తువులు లేదా సేవల యొక్క సరఫరాదారుడు (1961 IT చట్టం, యొక్క 44AB సెక్షన్ క్రింద ఆడిటెడ్ కావాల్సిన ఎకౌంట్స్ వున్న వారు) |
| NBFC | |
| నిధి | |

అయితే మీరు చేయాలి!

నిర్దేశిత ఆర్థిక వ్యవహారాలు (SFT) యొక్క స్టేట్‌మెంట్‌ను 1962, ఆదాయపు పన్ను నిబంధనల యొక్క నిబంధన 114E ప్రకారం 2023-24 ఆర్థిక సంవత్సరానికి థర్డ్ పార్టీలతో చేరే వ్యవహారాల నిమిత్తం ఫారం నం.61A లో మీరు దాఖలు చేయవలసివుంది

రిజిస్ట్రేషన్ మరియు దాఖలు నిమిత్తం!

దర్శించండి https://report.insight.gov.in

తపాలా కార్యాలయాలు మరియు సబ్-రిజిస్ట్రార్‌లు వారి స్టేట్‌మెంట్స్‌ను TIN ఫెసిలిటేషన్ కేంద్రాలకు దాఖలు చేయవచ్చును

www.tin-nsdl.com వద్ద వివరాలు అందుబాటులో ఉన్నాయి

CBC 15401/13/0001/2425

దయచేసి గమనించండి!

* SFT ఆలస్యంగా దాఖలు చేస్తే,తప్పు యొక్క ఒక్కొక్క రోజుకు మీరు రూ.1000/- వరకు జరిమానా చెల్లించవలసివుంటుంది.
* స్టేట్‌మెంట్ దాఖలు చేయకపోయినా లేదా తప్పుగా దాఖలు చేసినా కూడా జరిమానా విధింపు ఉంటుంది

ఏదైనా సహాయానికి మీ రాష్ట్రం/ప్రాంతం యొక్క DIT (I&CI)ను దయచేసి సంప్రదించండి. https://incometaxindia.gov.in/Documents/departmental-directory.pdf వద్ద వివరాలకు సంప్రదించండి

ఇ-బ్రోచర్ కొరకు QR కోడ్ స్కాన్ చేయండి

INCOME TAX DEPARTMENT

ఆదాయపు పన్ను శాఖ

సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ ట్యాక్సెస్

మరింత ఎక్కువ సమాచారానికి దయచేసి దర్శించండి: https://report.insight.gov.in

@IncomeTaxIndia @IncomeTaxIndiaOfficial @IncomeTaxIndiaOfficial @Income Tax India @ Income Tax India Official

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.